PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 70 | విజయవాడ, మంగళవారం 10 అక్టోబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 10 October 2023 | Rs

దోపిడీ సాధనంగా పట్టణ సంస్కరణలు

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- బహుముఖ పోరాటాలతో భారాలకు, మతోన్మాదానికి అడ్డుకట్ట

2



న్యూజిలాండ్ సునాయాసంగా..

- నెదర్లాండ్స్‌పై 99పరుగులు తేడాతో గెలుపు
- ఐసిసి వన్డే ప్రపంచకప్

8

నవంబర్ 30న తెలంగాణ ఎన్నికలు

- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెల్లడి
- డిసెంబరు 3న ఫలితాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు నవంబరు 30న జరగనున్నాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. సోమవారం నాడిక్కడ ఆకాశవాణి భవన్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ వివరాలను సిఇసి చీఫ్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకే దశలోనూ, చత్తీస్‌గఢ్‌లో రెండు దశల్లోనూ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. 'ఎన్నికల కోసం ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నాం. వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించాం. ఐదు రాష్ట్రాల అధికారులు, పార్టీల నేతలతో చర్చలు జరిపాం. ఐదు రాష్ట్రాల్లో మొత్తం 679 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తాం. 60 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు పొందారు. మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. 1.77 లక్షల పోలిం గ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. 16.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అందులో 8.2 కోట్ల పురుషు లు, 7.8 కోట్ల మహిళలు ఉన్నారు. 20,59,539 ఓట్లు తొలగించాం. 57,89,227 కొత్త ఓటర్లు జత చేశాం. 18.37 లక్షల మంది 18–19 ఏళ్ల వయసు గల ఓటర్లను జత చేశాం. ఈ ఎన్నికల్లో వృద్ధులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పించాం. ఐదు రాష్ట్రాల్లో తక్షణమే సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది' అని రాజీవ్ కుమార్ వెల్లడించారు.

పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం

ఎలాంటి ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛగా సక్రమంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాజీవ్ కుమార్ ప్రకటించారు. రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఉచితాలకు ప్రజాకర్షణ చాలా వుంటుందని, ఎన్నికల్లో గెలిచిన వారు వాటిని అమలు చేయడం, లేదా ఈ పద్ధతిని ఆపడం చాలా కష్టమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు వివిధ పార్టీలు, ప్రభుత్వాలు ప్రకటించే ఉచితాలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఆయన పై వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవకతవక లు, ఫిర్యాదులైనా సి విజిల్ యాప్‌లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఇసి ఓటర్లను కోరింది. ప్రతి ఒక్క ఫిర్యాదుకు వంద నిముషాల్లోనే స్పందన వస్తుందని తెలిపింది.

రాష్ట్రం	నామినేషన్ల		పరిశీలన	ఉపసంహరణ	పోలింగ్
	స్వీకరణ	ముగింపు			
మిజోరం (40)	అక్టోబర్ 13	అక్టోబర్ 20	అక్టోబర్ 21	అక్టోబర్ 23	నవంబర్ 7
చత్తీస్‌గఢ్ ఫేజ్ 1 (20)	అక్టోబర్ 13	అక్టోబర్ 20	అక్టోబర్ 21	అక్టోబర్ 23	నవంబర్ 7
మధ్యప్రదేశ్ (230)	అక్టోబర్ 21	అక్టోబర్ 30	అక్టోబర్ 31	నవంబర్ 2	నవంబర్ 17
ఛత్తీస్‌గఢ్ ఫేజ్ 2 (70)	అక్టోబర్ 21	అక్టోబర్ 30	అక్టోబర్ 31	నవంబర్ 2	నవంబర్ 17
రాజస్థాన్ (200)	అక్టోబర్ 30	నవంబర్ 6	నవంబర్ 7	నవంబర్ 9	నవంబర్ 23
తెలంగాణ (119)	నవంబర్ 3	నవంబర్ 10	నవంబర్ 13	నవంబర్ 15	నవంబర్ 30

నోట్ : బ్రాకెట్లలో ఇచ్చినవి ఆయా రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య, అన్ని రాష్ట్రాల ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3న జరుగుతుంది.

నిరంతరం ప్రజల్లోనే...

- మార్చి, ఏప్రిల్‌లో ఎన్నికలు
- 25 నుండి బస్సు యాత్రలు
- జనవరి నుండి పింఛను పెంపు
- ఫిబ్రవరిలో మ్యానిఫెస్టో
- వైసిపి శ్రేణులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం



వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న కాలం ఎంతో కీలకమైంది...మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎన్నికలు ఉండవచ్చు. నిరంతరం ప్రజల్లోనే వుండండి. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించండి.' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తమ పాలనలో చేపట్టిన పథకాలను సుదీర్ఘంగా వివరించారు. జనవరి ఒకటవ తేదీ నుండి 3 వేల రూపాయలకు పింఛను పెంచుతున్నట్లు చెప్పారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అక్టోబర్ 25వ తేది నుండి వైసిపి తరపున మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు నిర్వహించనున్నట్లు, ఫిబ్రవరిలో నూతన మ్యానిఫెస్టోను ప్రకటించి ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో మేనిఫెస్టో అమలు చేయకుండా చంద్రబాబు చేసిన మోసాన్ని, బాబు అవినీతిని కూడా ఇంటింటిలో చెప్పాలని అన్నారు. ఈ 52 నెలల కాలంలో సువర్ణాక్షరాలతో లిఖించేలా పాలన అందించామన్నారు. మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడు రాజధానులు, క్షేత్రస్థాయిలోకి పాలనను తీసుకెళ్లేందుకు గ్రామవార్డు సచివాలయాలు, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించేందుకు వలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చామన్నారు. ఇప్పటికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చురుకుగా సాగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 1.65 కోట్ల ఇళ్లను కవర్ చేశామన్నారు. ఆ తర్వాత నవంబర్ 1 నుండి వై ఎపి నీడ్స్ జగన్ పేరుతో ప్రజల మధ్యకు వెళ్లాలని అన్నారు. డిసెంబర్ 10వరకు కొనసాగే వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నేతలు అంతా సచివాలయాలను సందర్శించాలని, పార్టీ జెండాలను ఆవిష్కరించాలని అన్నారు. ఆ తర్వాత అక్టోబర్ 25నుండి డిసెంబర్ 31 దాకా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లోనూ బస్సు యాత్రలను నిర్వహించాలన్నారు. సామాజిక మిగతా 7లో

క్లాడియా గోల్డిన్‌కు ఆర్థిక నోబెల్



స్టాక్‌హోం : ఈ ఏడాది ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అమెరికా ఆర్థిక వేత్త క్లాడియా గోల్డిన్‌కు దక్కింది. 2023 నోబెల్ బహుమతుల్లో చిట్టచివరిది అయిన ఆర్థిక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ సోమవారం ప్రకటించింది. 'మహిళా లేబర్ మార్కెట్ ఫలితాలపై అధ్యయనం చేసినందుకు క్లాడియాకు ఈ బహుమతి లభించింది. హార్వర్డ్ యూనివర్శిటీలో ప్రొఫెసర్ అయిన క్లాడియా ఆర్థిక శాస్త్రంలో నోబెల్ అందుకున్న మూడవ మహిళ. 1969లో ఈ అవార్డును ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు ముగ్గురే అందుకున్నారు. పాత కాలపు, చారిత్రక డేటానంతటినీ వెలికితీసి, ఒక పద్ధతి ప్రకారం పొందుపరిచి, సరిదిద్దడం ద్వారా క్లాడియా గొల్డిన్ సరికొత్త, విస్మయపరిచే వాస్తవాలను మనకు అందజేశారు.



ప్రజా రక్షణ భేరి లోగో ఆవిష్కరిస్తున్న ఎం.ఎ.గఫూర్, డి.రమాదేవి, వి.శ్రీనివాసరావు

6

నవంబరు 7న ప్రజారక్షణ భేరి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సీతంపేట, ఆదోని, మందస నుండి మూడు జాతాలు ప్రారంభం

ఆదివాసుల భూములు లాగేసుకుంటున్న ప్రభుత్వాలు

దెబ్బతింటున్న కార్మికులు, రైతులు, రాయలసీమలో కరువు ప్రమాదం

కృష్ణాజలాల విషయంలో బిజెపికి దాసోహం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం

కులగణనకు కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కులగణనకు కాంగ్రెస్ నూటికి నూరు శాతం కట్టుబడి ఉందని ఆ సీనియర్ నేత, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన చత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో కులగణన చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో సోమవారం సిడబ్ల్యుసి సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో సోనియా, రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు మోకాలడ్డుతున్న మోడీ

దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టేందుకు మోడీ ప్రభుత్వం మొండిగా నిరాకరిస్తున్నదని రాహుల్ విమర్శించారు. 'కులగణనకు ఆయన (మోడీ) సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ఒబిసిలు ఉన్నారు. 10 మంది బిజెపి ముఖ్యమంత్రుల్లో ఒక్కరే ఒబిసి కేటగిరికి చెందిన వారున్నారు. కుల గణన రాజకీయ పరమైన అంశం కాదు. న్యాయ ఆధారిత నిర్ణయం' అని రాహుల్ స్పష్టం చేశారు. కులగణనకు తమ పార్టీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని సోనియా అన్నారు. అధికారంలోకి వస్తే వాయిదా పడుతూ వస్తున్న 2021 జనాభా లెక్కల సేకరణతోబాటే దేశవ్యాపితంగా కులగణనను చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి సిడబ్ల్యుసి ఒక తీర్మానం కూడా చేసిందని ఆమె తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసిలు) సహా మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఉండేలా, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను సత్వర అమలుకు కృషి చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 'మోడీ ప్రభుత్వం మహిళల రిజర్వేషన్ బిల్లును అమలుపై కాలయాపన చేసేలా జనాభా లెక్కలు, డీలిమిటేషన్ వంటి అడ్డంకులు సృష్టించిందని, తాము వీటన్నిటినీ తొలగిస్తామని పేర్కొంది. జనాభాలో వారి నిష్పత్తికి అనుగుణంగా ఒబిసిలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తూ చట్టం తేవాలని డిమాండ్ చేసింది.

ఐక్యతతో పని చేయాలి : ఖర్గే

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు సమన్వయం, క్రమశిక్షణ, ఐక్యతతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 'ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కట్టడి, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మణిపూర్‌కు ఒక్కసారి కూడా వెళ్లని ప్రధాన మంత్రి, ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పదేపదే వెళ్తున్నారని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలో నిర్ణయాత్మక విజయాల తర్వాత పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం వచ్చిందని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోను గెలిచేందుకు కలసికట్టుగా కృషి చేయాలని ఖర్గే కాంగ్రెస్ శ్రేణులను కోరారు.

గిరిజన చట్టాలకు తూట్లు

- బిజెపి విధానాలపై ఆదివాసీల్లో తీవ్ర వ్యతిరేకత
- జిఓ 3 పునరుద్ధరిస్తూ ఆర్డినెన్స్
- రాష్ట్ర సదస్సులో మిడియం బాబూరావు


కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు

- టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

లోపలి పేజీలో..

బాబు పిటిషన్లు డిస్మిస్

- హైకోర్టు, ఎసిబి కోర్టుల తీర్పులు
- సుప్రీంలో కొనసాగుతున్న వాదనలు



ప్రజాశక్తి,- అమరావతి

మూడు కేసులకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబానాయుడు ముందస్తు బెయిల్ కోరుతు దాఖలు చేసిన ఫిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు సోమవారం నాడు వేరువేరు తీర్పులు వెలువడ్డాయి. మరో వైపు ఎసిబి ప్రత్యేక కోర్టు కూడా చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది. క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. అంతకుముందు ఫైబర్ గ్రిడ్ కేసు, ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు అల్లర్ల కేసుల్లో వేర్వేరుగా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తీర్పులు వెలువరించారు. ఫైబర్ గ్రిడ్ కేసులో ఈ వాదనలు ఈ నెల 5న పూర్తి అయ్యాయి. తాజాగా వెలువరించిన తీర్పులో..చంద్రబాబును నిందితునిగా చేర్చడం వెనుక దురుద్దేశాలు ఉన్నాయనేందుకు ఆధారాలు చూపలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పు కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్లపై గతంలోనే వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌ను కూడా కొట్టేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అంగళ్లులో జరిగిన ఘర్షణల నేపథ్యంలో పోలీసులు నమోదు చేసిన కేసులో ముందు బెయిల్ ఇవ్వాలన్న చంద్రబాబు వినతిని హైకోర్టు తోసిపుచ్చింది.

ఎసిబి కోర్టులో...

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను, సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను రెండింటిని ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎసిబి కోర్టు న్యాయమూర్తి రెండు పిటీషన్‌లను కొట్టివేస్తూ తీర్పును వెలువరించారు. అలాగే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో దాఖలు చేసిన పిటి వారెంట్లపై విచారణను నేటికి వాయిదా వేసింది.

సుప్రీంలో సుదీర్ఘ వాదనలు

చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు నేటీ (మంగళవారం)కి వాయిదా వేసింది. జస్టిస్ అనిరుద్ బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది నేతత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ముందు సోమవారం వాదనలు సుదీర్ఘంగా సాగాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, సిద్దార్ధ లూత్రా, అభిషేక్ సింగ్ మను వాదనలు వినిపించారు. 2021 సెప్టెంబర్ 7లో ఎఫ్ఐఆర్ నమోదు అయిందని, అందువల్ల 17ఏ వర్తిస్తుందని, గవర్నర్ అనుమతి తీసుకోవాలని అన్నారు. సిఐడి తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, నిరంజన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ కేసు దర్యాప్తు 2018కి ముందే ప్రారంభం అయిందని, కనుక 17ఏ వర్తించదని అన్నారు. హరీష్ సాల్వే స్పందిస్తూ కేసు దర్యాప్తు 2018కి ముందే జరిగిందని ప్రభుత్వం ఎటువంటి డాక్యుమెంట్ సమర్పంచలేదన్నారు.

దాడులు.. దిగ్బంధనం

- రెచ్చిపోతున్న ఇజ్రాయిల్
- వత్తాసు పలికిన అమెరికా
- 1100 మందికి పైగా మృతి
- వేలాది మందికి గాయాలు
- రెండేళ్ల పసిపిల్లాడి కాల్చివేత



గాజా దక్షిణ ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడుల్లో గాయపడిన చిన్నారి

గాజాసిటీ: హమాస్‌పై ఇప్పటికే యుద్ధం ప్రకటించిన నెతన్యాహు ప్రభుత్వం గాజా సిటీపై ఒక వైపు వైమానిక దాడులను విస్తరించడమే గాక, ఆ ప్రాంతాన్ని పూర్తిగా దిగ్బంధించేందుకు ఆటవిక పద్ధతులను అనుసరిస్తోంది. మరో వైపు హమాస్, హిజ్బుల్లాలతో కలసి వీటిని ప్రతిఘటించే యత్నం చేస్తోంది. ఈ దాడులు, ప్రతి దాడుల్లో ఇరు వైపులా మొత్తం 1100 మందికిపైగా మరణించారు. వీరిలో 20 మంది దాకా చిన్నారులు ఉన్నారు ఇజ్రాయిల్ తాజా దాడుల్లో 413 మంది పాలస్తీనీయులు చనిపోయారని, 2,300 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేయగా, హమాస్ దాడుల్లో 700 మంది ఇజ్రాయిలీయులు చనిపోయారని ఆ దేశ రక్షణ శాఖ మంత్రి యెవ్ గలాంట్ తెలిపారు.మరో వైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ నౌకలను, విమానాలను, ఇతర యుద్ధ సామగ్రిని పంపుతున్నట్లు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. అమెరికా దన్ను చూసుకుని పేట్రేగిపోతున్న నెతన్యాహు ప్రభుత్వం ఇప్పుడు గాజాను పూర్తిగా దిగ్బంధిస్తానని ప్రకటించింది. గాజా ప్రజలకు కరెంట్, నీళ్లు, ఆహారం, ఇంధనం వంటివి అందకుండా పూర్తిగా దిగ్బంధిస్తామని గలాంట్ చెప్పారు. గాజా సరిహద్దు ప్రాంతాలపై ఇజ్రాయిల్ బలగాలు విచక్షణా రహితంగా వైమానిక దాడులు సాగిస్తున్నాయి. వెస్ట్‌బ్యాంక్‌లో మహ్మద్ హైతమ్ అల్ తమిమి అనే రెండేళ్ల పసి పిల్లవాడిని ఇజ్రాయిల్ బలగాలు కాల్పుల్లో చనిపోయాడు. ఇజ్రాయిల్ మర్డర్ మెషిన్‌కు ఇలా బలైన పసిపిల్లలెందరో ఉన్నారు. ఫాసిస్టు నెతన్యాహు ఈ ఘటనపై విచారం వ్యక్తం చేయకపోగా, యుద్ధంలో ఇటువంటివి సహజమన్నట్లుగా మాట్లాడారు. ఇజ్రాయిల్ మిలిటరీ చీఫ్ ప్రతినిధి డేనియల్ హగారి మాట్లాడుతూ గాజాలోని అన్ని పట్టణాలను తిరిగి తమ అధీనంలోకి తెచ్చుకుంటామని అన్నారు. యుఎస్ఎస్ గెరాల్డ్ 'ఆర్', ఫోర్డ్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ యుద్ధ నౌకలు, గైడెడ్ మిస్సైల్ క్రూయిజర్లు, గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు మధ్యధరా సముద్ర తీరానికి పంపాలని బైడెన్ ప్రభుత్వం ఆదేశంచినట్లు వార్తలొస్తున్నాయి.

ఈ దాడుల్లో అనేక మంది హమాస్ సభ్యులు చనిపోతున్నప్పటికీ , ఆ సాయుధ గ్రూపు దక్షిణ ఇజ్రాయెల్‌లోని కెబ్బట్జ్ మేగాన్‌తో సహా కొత్త ప్రాంతాల్లోకి ప్రవేశించినట్లు వాడా వార్తా సంస్థ తెలిపింది.కాఫర్ ఆసాతో సహా గాజా సరిహద్దులోని ఎనిమిది కేంద్రాల్లో హమాస్‌తో పోరు కొనసాగుతోందని ఇజ్రాయిల్ రక్షణ దళాల అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇదిలా వుండగా లెబనీస్ సరిహద్దు నుంచి హిజ్బుల్లా సాయుధ గ్రూపు జరిపిన దాడిలో మూడు ఇజ్రాయెల్ సైనిక పోస్టులు ధ్వంసమయ్యాయి. హమాస్‌కు హిజ్బుల్లా మద్దతు ఇజ్రాయెల్‌కు గట్టి దెబ్బ. బందీలను రక్షించడానికి మధ్యవర్తిత్వం వహించడానికి ఇజ్రాయెల్ ఈజిప్టుతో సంప్రదింపులు జరుపుతున్నట్లు రాయిటర్ వార్తా సంస్థ తెలిపింది. ఇంకో వైపు ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హమాస్ నేతలతో చర్చలు జరిపారు.

బాణాసంచా పరిశ్రమలో అగ్నిప్రమాదం

- పది మంది మృతి

చెన్నై : తమిళనాడులోని అరియలూర్ జిల్లా వి.విరగలూర్ గ్రామంలోని దీపం ఫైర్ వర్క్సలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదం లో ముగ్గురు మహిళలతోసహా పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో పరిశ్రమ ఆవరణలో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్, ఒక వ్యాన్ కూడా అగ్నికి ఆహుతయ్యాయి. సోమవారం ఉదయం పనిలోకి వచ్చిన కార్మికుల బృందం పరిశ్రమలో చిక్కుకుపోయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నా.. బాణాసంచా పేలుళ్ల కారణంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించలేకపోయారు. పేలుళ్ల కారణంగా పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న కొన్ని ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. పేలుళ్ల కారణంగా మృతదేహాలు ఛిద్రమయ్యాయి. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున, తీవ్ర గాయాలైన వారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు.

రాజీ పడొద్దు

- కృష్ణా జలాలపై సిఎం ఆదేశం
- అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడొద్దని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కృష్ణా జలాల కేటాయింపుల అంశంలో కేంద్ర కేబినెట్ తీసుకున్న తాజా నిర్ణయంపై ఆయన సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా ముందుకెళ్లాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి అంశాన్ని సీరియస్‌గా పరిగణించాలని చెప్పారు. అంతకుముందు అధికారులు మాట్లాడుతూ కృష్ణా ట్రిబ్యునల్ 2తో రాష్ట్రానికి జరిగిన కేటాయింపులు, నష్టంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం చేసిన ఈ నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరమని, రాష్ట్ర విభజన చట్టాన్ని మీరి ఈ మార్గదర్శకాలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం జారీచేసిన నోటిఫికేషన్ రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందని, ఇప్పటికే సుప్రీంకోర్టు ముందు పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా గెజిట్ విడుదలచేశారని అధికారులు తెలిపారు. పోలవరం ద్వారా కృష్ణాబేసిన్‌కు మళ్లించేనీటిని పరిగణలోకి తీసుకొని ఆమేరకు తెలంగాణాకు కేటాయింపులు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందన్నారు. 2002కు ముందు చేసిన ట్రిబ్యునల్ కేటాయింపులను, పంపకాలను పున్ణపరిశీలించరాదని చట్టం చెప్తున్నా అందుకు విరుద్ధంగా కేంద్రం విధివిధానాలు చేసిందని అధికారులు వివరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఇఎన్‌సి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల పునర్విభజన గెజిట్‌ను వెనక్కి తీసుకునే వరకు పోరాటం

- 12న మంత్రికి వినతిపత్రం
- 'సుప్రీం'లో న్యాయ పోరాటం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

3

22(ఎ) జాబితా నుంచి సర్వీస్ ఇనామ్స్ తొలగింపు

- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇనామ్ భూములకు సంబంధించి సర్వీస్ ఇనామ్స్ (దేవాదాయశాఖ ఇనామ్స్ కాకుండా)ను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం శాసనసభలో సవరణల బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో సర్వీస్ ఇనామ్‌లు ఇప్పటి వరకు 22(ఎ) నిషేధిత భూముల జాబితాలో ఉన్నవాటిని ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి విలేజ్ ఆర్టిజన్/ విలేజ్ సర్వీస్ ఇనామ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వారిని గుర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని సూచనలు చేసింది. 1908 రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22(ఎ)(1)ఎ, బి లేదా డి కింద నిషేధిత జాబితాలో చేర్చిన అర్హత ఉన్న భూములను గుర్తించి ఆ జాబితా నుంచి తొలగించి జిల్లా కలెక్టర్లకు అనంతరం జిల్లా రిజిస్ట్రార్లకు పంపాల్సి ఉంటుంది. దేవాదాయ, వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఈ మినహాయింపులు వర్తించవని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. నిషేధిత జాబితాలో ఉండే అర్హులకు సంబంధించిన భూముల వివరాలను కలెక్టర్లు ప్రభుత్వానికి పంపాలని సూచించారు.

సిఎంను దూషించిన కేసులో విచారణకు హాజరైన బండారు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి సోమవారం గుంటూరులోని అరండల్‌పేట పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సిఎం జగన్‌ను దూషిస్తూ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై అరండల్‌పేట ఎస్ఐ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. బండారుకు 41ఎ కింద పోలీసు అధికారులు నోటీసులు జారీ చేశారు. సిఐ రామానాయక్ ఆయనను విచారించారు. వాంగ్మూలం నమోదు చేశారు. గంటన్నరపాటు విచారణ సాగింది. బండారుతోపాటు ఇద్దరు న్యాయవాదులను కూడా విచారణకు అనుమతించారు. అంతకుముందు మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ఇటీవల బెయిల్ పొందిన బండారు సోమవారం కోర్టుకు హాజరై వ్యక్తిగత పూచికత్తును సమర్పించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఎప్పుడు యుద్ధమొచ్చినా సిద్ధం

- తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ రాజేష్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎప్పుడు యుద్ధమొచ్చినా.. నింగి, నేల, నీరు ఎక్కడైనా నౌకాదళం సిద్ధంగా ఉండేలా తయారైందని తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ తెలిపారు. విశాఖ సముద్రంలో తూర్పు నౌకాదళం (ఈస్టర్న్ ఫ్లీట్) శక్తి సామర్థ్యాలు, ఆయుధ సంపత్తి బలాబలాలను ఆయన సోమవారం సమీక్షించారు. ఆపరేషనల్ రెడీనెస్‌కు ఈస్టర్న్ కమాండ్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. నౌకాదళ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా సముద్ర ఉపరితలం, లోపల, గాలిలో యాంటీ ఎయిర్ ఆపరేషన్‌లను నౌకాదళంలో ఎలా నిర్వహిస్తారో ఈస్టర్న్ ఫ్లీట్ రియర్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్ నేతృత్వంలో నావికులు చేసి చూపించారు. వీటిలో పాల్గొన్న నౌకా సిబ్బందిని నేవీ చీఫ్ పెంధార్కర్ అభినందించారు. తీర భద్రత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



నిశబ్దంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ : దిగ్గజ ప్రయివేటు రంగ విత్త సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిశబ్దంగా వడ్డీ రేట్లను పెంచి.. రుణగ్రహీతలపై భారం మోపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి ఎంపిసి భేటీలో రెపోరేటును యధాతథంగా ప్రకటించినప్పటికీ.. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రుణాలపై బేస్ రేటును పెంచడం గమనార్హం. అక్టోబర్ 7నుంచి మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్స్ (ఎంసిఎల్‌ఆర్)ను పది బేసిస్ పాయింట్లు లేదా 0.10 శాతం పెంచేసింది. దీంతో గృహ, రిటైల్, వ్యక్తిగత, వాహన రుణాల ఇఎంఐలు భారం కానున్నాయి. ఈ క్రమంలో ఆ బ్యాంక్ జారీ చేసిన వివిధ రుణాలపై వడ్డీ రేట్లు 8.55 ఉంచి 9.25 మధ్య పెరుగుతాయి. ఇంతక్రితం జూన్ 16న బేస్ రేట్‌ను గరిష్టంగా 9.20 శాతానికి చేర్చింది.

దోపిడీ సాధనంగా పట్టణ సంస్కరణలు

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- బహుముఖ పోరాటాల ద్వారా భారాలకు, మతోన్మాదానికి అడ్డుకట్ట



వర్క్ షాపులో మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలను దోచుకునే సాధనంగా పట్టణ సంస్కరణలు ఉన్నాయని, సంక్షోభం నుండి బయటపడేందుకు పాలకులు వాటిని వినియోగించుకుంటున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. వడ్డేశ్వరంలో సుందరయ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో రెండు రోజుల పట్టణ ప్రాంత కార్యకర్తల వర్కుషాపును సోమవారం రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సిపిఎం నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సంస్కరణ ప్రభావంతో ఏర్పడుతున్న సంక్షోభం నుండి బయటపడేందుకు పట్టణీకరణను ఒక సాధనంగా వాడుతున్నారని అన్నారు. పట్టణాల అభివృద్ధికి ఇవే అవరోధంగా మారుతున్నాయని, ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని అన్నారు. పౌర సదుపాయాలనూ వ్యాపారంగా మార్చేస్తున్నారని తెలిపారు. అలాగే పేదలు నివసించే కాలనీలు, ధనికులు నివశించే కాలనీల మధ్య అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. ఒకవైపు ఉత్పత్తిలోనూ దోపిడీ చేస్తూ, నివాస ప్రాంతాల్లోనూ దోపిడీ చేస్తూ ప్రజలను పీక్కుతింటున్నారని ఆగ్రహించారు. ఒకవైపు భారాలతో ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు మతోన్మాద శక్తులు కూడా తమ కార్యకలాపాలకు పట్టణాలను కేంద్రంగా మార్చుకుని విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని పేర్కొన్నారు. సరళీకరణ, మతోన్మాదాలను ఎదుర్కోవడానికి పట్టణాలు కేంద్రంగా ఉద్యమాలు, పోరాటాలు పెంచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం సంస్కరణలను అమలు చేస్తూ గుడ్డిగా అదేబాటలో పయనిస్తూ ప్రజలను ఇబ్బందులు పాల్జేస్తోందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మురికివాడలను రూపుమాపుతామని చెబుతున్న ప్రభుత్వాలు ఆధునిక మురికివాడలను నెలకొల్పుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఉండే సిపిఎం కార్యకర్తలు సంస్కరణలు, ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని, బహుముఖ కృషి ద్వారా పాలకవర్గాలు, మతోన్మాదులను ఎదుర్కొనేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తొలుత వక్తలను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు వేదిక మీదకు ఆహ్వానించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్లు గంగారావు, సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

కృపమ్మ మృతికి కారకులపై చర్యలు తీసుకోండి

- ఆశ వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ కృపమ్మ మృతికి కారకులైన మెడికల్ ఆఫీసర్ మానస మంజరి, హెచ్‌విటి రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబుకు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె పోశమ్మ, కె ధనలక్ష్మి సోమవారం లేఖ రాశారు. సెప్టెంబరు 15 నుంచి జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విధులు నిర్వర్తిస్తున్న మానస, రమాదేవి ఆశావర్కర్లను, ఎఎన్ఎంలను కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం వచ్చిన తరువాత ఒత్తిడి మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. తీవ్ర వేధింపులు, మానసిక ఒత్తిడి తట్టుకోలేక కృపమ్మ మరణించిందని వివరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పనిచేస్తున్న ఆశా వర్కర్ల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆశా వర్కర్స్ తీవ్రమైన పని ఒత్తిడితో అల్లాడుతున్నారని తెలిపారు. ఈ నెల 4న చిత్తూరు జిల్లా పలమనేరులో జానకి గుండెపోటుతో మరణించారని, 8న ఏలూరులో ఎఎన్ఎం అనురాధ అధికారుల హింస తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేశారని వివరించారు. ఆశావర్కర్లు, ఎఎన్ఎంలకు పనిభారాన్ని తగ్గించాలని, అనవసరమైన యాప్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఏ కారణంతో చనిపోయినా రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, దహన సంస్కారాలకు రూ.25 వేలు అందించాలని డిమాండ్ చేశారు. సెలవులు, మెడికల్ లీవుల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు

- టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి


టిటిడి ధర్మ కర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భూమన, ఈవో ధర్మారెడ్డి

ప్రజాశక్తి- తిరుమల

కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేలు వేతనం పెంచనున్నట్లు టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తల మండలి సోమవారం సమావేశమైంది. సమావేశ తీర్మానాలను టిటిడి చైర్మన్ మీడియాకు వెల్లడించారు. టిటిడిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్న దాదాపు 5 వేల మంది పారిశుధ్య కార్మికులకు ప్రస్తుతం నెలకు ఇస్తున్న రూ.12 వేల వేతనాన్ని రూ.17 వేలకు పెంచుతూ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. టిటిడి పరిధిలోని కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల జీతాలను మూడు శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్‌లో పని చేసే ఉద్యోగులు అకాల మరణం పొందితే రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా వారి కుటుంబ సభ్యులకు అందించాలని తీర్మానించినట్లు చెప్పారు. ఇఎస్ఐ వర్తించని ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ వర్తింపజేస్తామన్నారు. టిటిడి ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. నారాయణగిరి ఉద్యానవనంలో కంపార్ట్‌మెంట్ల ఏర్పాటుకు రూ.18 కోట్లు కేటాయిస్తూ పాలక మండలి ఆమోదించిందని తెలిపారు. వరాహస్వామి అతిథి గృహం నుంచి అవుటర్ రింగు రోడ్డు వరకు రూ.10.80 కోట్లతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపామన్నారు. తిరుమలలోని చెర్లోపల్లి నుంచి మంగాపురం వరకు రూ.25 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. టిటిడి పరిధిలోని పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి మోకాలిమెట్టు వరకు రూ.2.81 కోట్లతో నడకదారి షెల్టర్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఇఒ ఎవి.ధర్మారెడ్డి, దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలకు తూట్లు

- బిజెపి ప్రభుత్వ విధానాలపై ఆదివాసీల్లో తీవ్ర వ్యతిరేకత
- జిఓ 3 పునరుద్ధరిస్తూ ఆర్డినెన్స్
- 'ఆదివాసీ ప్రాంత సమగ్రాభివృద్ధి-ప్రత్యామ్నాయ విధానాలు'పై రాష్ట్ర సదస్సు డిమాండ్




సదస్సులో మాట్లాడుతున్న మిడియం బాబూరావు, వేదికపై లోకనాథం, సీతారాం, సురేంద్ర తదితరులు

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గిరిజన చట్టాలకు కేంద్రంలోని మోడీ సర్కారు తూట్లు పొడుస్తోందని, ఆ ప్రభుత్వ విధానాలపై ఆదివాసీల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని సిపిఎం మాజీ ఎంపి మిడియం బాబూరావు అన్నారు. 'ఆదివాసీ ప్రాంత సమగ్రాభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు' అనే అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పాడేరులోని కాఫీ హౌస్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఒ నెంబర్ 3ని రద్దు చేయడంతో గిరిజన ప్రాంతంలోని టీచర్ పోస్టులు 50 శాతం మాత్రమే గిరిజనులకు దక్కుతున్నాయని, మిగిలినవి గిరిజనేతరులకు కేటాయిస్తున్నారని తెలిపారు. దీంతో, ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తక్షణం జిఒ నెంబర్ 3 పునరుద్ధరణకు ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 275 (1) కింద గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఇచ్చే నిధులను కేంద్ర ప్రభుత్వం జనరల్ స్కీములలో వేయడం శోచనీయమన్నారు. ప్రణాళిక సంఘం రద్దయిపోవడంతో ట్రైబల్ సబ్‌ప్లాన్‌ను బిజెపి ప్రభుత్వం రద్దుచేసి, ట్రైబల్ స్పెషల్ స్కీం పేరుతో కొనసాగిస్తున్నప్పటికీ నిధులు పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదని తెలిపారు. ఇటీవల తీసుకొచ్చిన అటవీ పరిరక్షణ సవరణ చట్టం వల్ల ఇప్పటివరకూ ఉన్న గిరిజన హక్కులు హరించబడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఎక్కడైనా ఏదైనా ప్రాజెక్ట్ అమలు చేయాలంటే గ్రామ సభ తీర్మానం ఉండాల్సి ఉన్నా, నేడు దానికి విలువ లేకుండా పోయిందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు అడవిని కట్టబెట్టేందుకే పాలకులు చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల భాష, సంస్కృతి, ఆహారపు అలవాట్లపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులను విదేశీయులుగా, క్రిస్టియన్లుగా చిత్రీకరించడం, ఎస్‌టి ధ్రువపత్రాల జారీని నిరాకరించడం వంటి చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని, వాటిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంత సమస్యలు, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం చేపడుతున్న ప్రజారక్షణ భేరి యాత్రకు సన్నద్ధంగా ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనుల పట్ల అవలంభిస్తోన్న విధానాలకు వ్యతిరేకంగా ఆదివాసీల పోరాటాలు తీవ్రమవుతున్నాయన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ వైద్య సదుపాయాలు మృగ్యమయ్యాయని తెలిపారు. అందరికీ మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. ఆదివాసీల ఆరోగ్య సమస్యలపై చేసిన పోరాటాల వల్లే పాడేరుకు మెడికల్ కళాశాల వచ్చిందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆదివాసీల సమగ్రాభివృద్ధి లక్ష్యంతో రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి సీతంపేట ఐటిడిఎ పరిధిలోని పాలకొండ నుంచి ప్రజా రక్షణభేరి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆ యాత్ర పార్వతీపురం మన్యం, విజయనగరంలోని పలు మండలాల మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలోకి ప్రవేశిస్తుందని తెలిపారు. ఆ తరువాత పాడేరు, రంపచోడవరం మీదుగా నవంబర్ ఒకటి నాటికి విజయవాడ చేరుకుంటుందని వెల్లడించారు. సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, అనంతగిరి జడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు, జిల్లా నాయకులు వి.ఉమామహేశ్వరరావు, బోనంగి చిన్నయ్యపడాల్, హైమావతి, చిన్నంనాయుడు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ ముంజల్‌పై ఫోర్జరీ కేసు

- దాదాపు రూ.6 కోట్ల తప్పుడు బిల్లుల సృష్టి
- అక్రమంగా రూ.55 లక్షల పన్ను రాయితీలు
- హీరో మోటో షేర్ల పతనం



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో కార్ప్ చైర్మన్ పవన్ ముంజల్ ఫోర్జరీకి పాల్పడ్డారని అరోపణలు వచ్చాయి. తప్పుడు బిల్లులతో ప్రభుత్వ రాయితీలు పొందడంతో ముంజల్‌పై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. సంస్థ ఖాతాల్లో రూ.5.96 కోట్ల లావాదేవీలపై తప్పుడు లెక్కలు రాయడం, మోసపూరితంగా వ్యవహరించినందుకు ఫోర్జరీ కింద ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. అబద్ధపు బిల్లులు సృష్టించి రూ.55.5 లక్షల పన్ను రాయితీలను పొందారని ప్రధాన అరోపణ. 2000-2010 మధ్య పవన్ ముంజాల్ నెలవారీగా రూ.5,94,52,525 విలువైన తప్పుడు బిల్లులు సృష్టించారు. ఈ బిల్లుల పేరుతో ఇంతే మొత్తం నగదు బ్యాంకు ఖాతాల నుంచి ఉపసంహరించుకున్నారు. దీంతో రూ.55,51,777 పన్ను రాయితీని పొందడం ద్వారా ఐటి శాఖను మోసగించారని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పవన్ ముంజల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో సోమవారం బిఎస్ఇలో హీరో మోటో కార్ప్ షేర్లు 2.50 శాతం పతనమై రూ.2,960 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.2,925కు పడిపోయింది. పవన్ ముంజల్ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో గత ఆగస్టులో ఆయన నివాసాలు, కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తనిఖీలు చేసింది. 2018లోనూ లండన్‌లో పవన్ ముంజాల్ వ్యాపార పర్యటన కోసం థర్డ్ పార్టీ సేవల సంస్థ అధికారిని నియమించుకుంది. ఆ థర్డ్ పార్టీ సంస్థ అధికారి లండన్ బయలుదేరి వెళుతుండగా, సదరు అధికారి బ్యాగ్‌లో రూ.81 లక్షలకు పైగా విదేశీ కరెన్సీ ఉందని కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో గుర్తించారు. దీంతో విదేశీ మారకపు నిర్వహణ చట్టం కింద ఈ కరెన్సీని కస్టమ్స్ అధికారులు జప్తు చేసి, కేసు నమోదు చేశారు. దీని ఆధారంగానే ఇడి తనిఖీలు నిర్వహించింది. ఇంతక్రితం కూడా పన్ను ఎగవేత కేసులో గతేడాది మార్చిలో పవన్ ముంజాల్ నివాసాలు, ఆఫీసుల్లో ఆదాయం పన్ను అధికారులు తనిఖీలు జరిపారు.



అంతర్జాతీయ మార్కెట్లోకి అథెర్ ఎనర్జీ

న్యూఢిల్లీ : విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీదారు అథెర్ ఎనర్జీ అంతర్జాతీయ మార్కెట్లోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. తాజాగా నేపాల్‌లో తమ ఫ్లాగ్‌షిప్ మోడల్ 450ఎక్స్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ వాహనాలను భారత్ నుంచి ఎగుమతి చేయనున్నట్లు తెలిపింది. కొత్త మార్కెట్లపై తమ సంస్థ దృష్టి పెడుతుందని అథెర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవనీత్ పోకెల తెలిపారు. నేపాల్‌కు విస్తరించడం ద్వారా తొలిసారి అంతర్జాతీయ మార్కెట్లోకి ప్రవేశించామని.. ఇక బహుళ మార్కెట్లపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.



దీక్షా శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు యు రామస్వామి, వరసాల శ్రీనివాసరావు, కె రాజబాబు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 970వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎఫ్ఎండి, ఇఎండి, ప్లాంట్ డిజైన్, ఇ అండ్ ఎండి విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్లాంట్‌ను రక్షించుకునేందుకు ఉక్కు సంకల్పంతో కార్మికులు ముందుకు సాగుతున్నారన్నారు. ఉక్కు కర్మాగారాన్ని మోడీ ప్రభుత్వం అమ్మేయాలని చూస్తుంటే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు మౌనం వహించడం దారుణమన్నారు. ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి ఇప్పటికైనా మోడీ సర్కారుతో అమీతుమీ తేల్చుకునేందుకు అన్ని పార్టీలూ సిద్ధపడాలని కోరారు. దీక్షలో ఉద్యోగులు శ్రీనివాస్, బిఎస్ చలపతిరావు, సిహెచ్ వెంకటరావు, పిజికె రాజు, వి బాలకృష్ణ, ఎవి ప్రకాష్, డి మధు, రాజేష్, జి ఆనంద్ పాల్గొన్నారు.



ప్రపంచంతో పోటీ పడాలి

- అమెరికా వెళ్లిన విద్యార్థులతో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రపంచంతో పోటీ పడి నిలబడితేనే బతుకులు మారుతాయని విద్యార్థులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విద్య అనే సాధనం ద్వారా పెద్ద కలలు కనాలని, వాటి నుంచే వాస్తవాలు సాకారమవుతాయని చెప్పారు. అమెరికాలో పర్యటించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సిఎం జగన్‌ను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిశారు. విద్యార్థుల కలలను నిజం చేయడానికి అధికారులు చేయిపట్టుకుని నడిపించేలా ఉండాలని సిఎం అన్నారు. గ్లోబల్ ఫ్లాట్‌ఫాం మీదకు వెళ్లడానికి అమెరికా అనుభవాలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన 350 కళాశాలల్లో సీటు సాధిస్తే ఉచితంగా ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. అలాంటి కళాశాలల్లో విద్యాభ్యాసం చేసేందుకు, సీటు సాధించేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. జిఆర్ఇ, జిమ్యాట్ వంటి పరీక్షలు కూడా ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టోఫెల్‌లానే వీటిని కూడా ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. విదేశీ విద్యాదీవెన ద్వారా సీటు సాధించడం ఈ పిల్లల లక్ష్యం కావాలని తెలిపారు. వీరికి మార్గనిర్దేశం చేసేందుకు ఒక ఐఎఎస్ అధికారిని నియమించాలని ఆదేశించారు. మన పాఠ్యప్రణాళికలో లేని 1,800 సబ్జెక్టులను తీసుకొస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్లు సురేష్‌కుమార్, కాటమనేని భాస్కర్, సమగ్ర శిక్ష డైరెక్టరు శ్రీనివాసరావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఛైర్మన్ నాగార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు వెంటనే చెల్లించాలి

- యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు సెప్టెంబరు వేతనాలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో కలిసి సచివాలయంలో సోమవారం పలు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని కలిసినట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతినెలా ఒకటిన వేతనాల కోసం పెన్షనర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. గడిచిన ఆరు నెలలుగా ఐదవ తేదీ తర్వాతే ఎక్కువ మందికి వేతనాల చెల్లింపులు చేస్తున్నారని, దీనివల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. బ్యాంకుల్లో తీసుకున్న లోన్లు, వాటి ఇఎంఐలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల బ్యాంకుల్లో వడ్డీలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పిఎఫ్, డిఎ ఇతర బకాయిలు సెప్టెంబరు నాటికి చెల్లిస్తామని గత ఉద్యోగ, ఉపాధ్యాయ సమావేశంలో ఇచ్చిన హామీని నెరవేర్చలేదని పేర్కొన్నారు. 2003 నాటికే నోటిఫికేషన్ ఇచ్చి 2004 సెప్టెంబరు తర్వాత ఉద్యోగం పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. సెప్టెంబరు జీతాలను మంగళవారం లోపు జమచేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారికి హామీ ఇచ్చారు. బకాయిలు చెల్లించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిఎస్‌సి-2003 వారికి పాత పెన్షన్ అమలుపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సకాలంలో వేతనాలివ్వాలని హమాలీల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్ఎల్ఎస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు సకాలంలో వేతనాలు, బిల్లుల చెల్లింపులు చేయాలని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ (సిఐటియు అనుబంధం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పౌరసరఫరాల సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎమ్‌డి వీరపాండియన్‌కు యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు ఆర్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్ ఉదయ భాస్కరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రంలో పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. కూలి రేట్లు, బిల్లులు ప్రతినెలా 7వ తేదీ లోపు చెల్లించాలని, దసరా బోనస్ రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచాలని కోరారు. కొత్తవారికి సిపిఎఫ్ నెంబరు కేటాయించాలని, పెన్షన్ వాటా నిధులను వెంటనే జమ చేసి పెన్షన్‌దారులకు న్యాయం చేయాలని, ప్రతి హమాలీ కార్మికునికి ఇఎస్ఐ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

దసరా బోనస్ ఇవ్వాలి

ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ గోడౌన్‌లలో పనిచేసే హమాలీలకు దసరా బోనస్ చెల్లించాలని ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎపిబిసిఎల్ ఎమ్‌డి డి వాసుదేవరెడ్డికి ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు ఎన్‌వి సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం మదన్‌మోహన్ వినతిపత్రం అందజేశారు. మద్యం గోడౌన్‌లలోని హమాలీలకు తక్షణం కూలీ రేట్లను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అమెజాన్‌లో మళ్లీ తొలగింపులు..

న్యూయార్క్ : ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోమారు ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ఈ దఫా కమ్యూనికేషన్ విభాగాల్లోని సిబ్బందిపై వేటు వేయాలని నిర్ణయించడంతో అమెజాన్ స్టూడియోస్, అమెజాన్ ప్రైమ్ వీడియో, అమెరికా మ్యూజిక్ డివిజన్స్ ఉద్యోగులను ఇంటికి పంపించనుంది. ఈ కమ్యూనికేషన్ విభాగాల్లో 5 శాతం ఉద్యోగులను ఇంటికి పంపించనుంది డెడ్‌లైన్ రిపోర్ట్ చేసింది. ఉద్యోగాలు కోల్పోయిన వారు 60 రోజుల పాటు రెగ్యులర్ పే, ఇతర బెనిఫిట్స్‌ను పొందుతారని కంపెనీ పేర్కొంది. జాబ్ ప్లేస్‌మెంట్ అసిస్టెన్స్‌తో పాటు లేఆఫ్స్ బాధితులు పరిహార ప్యాకేజీకు అర్హులని వెల్లడించింది. 2022 నవంబర్ నుంచి 2023 జనవరి వరకూ అమెజాన్ ఏకంగా 18వేల మంది ఉద్యోగులను తొలగించింది.

సామ్‌సంగ్ నుంచి 4టిబి ఎస్ఎస్‌డి టి9

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా ఎక్స్‌టర్నల్ స్టోరేజ్ డివైజ్ అయినా పోర్టబుల్ సాలిడ్ స్టేట్ డ్రైవ్ (ఎస్ఎస్‌డి) టి9ను విడుదల చేసింది. ఇది 4టిబి స్టోరేజ్ వరకు ఆప్షన్‌తో, వేగవంతమైన డేటా ట్రాన్స్‌ఫర్ వేగాన్ని కలిగి ఉంటుందని తెలిపింది. 1టిబి వేరియంట్ ధరను రూ.12,799కి, 4టిబి వేరియంట్‌ను రూ.33,599గా నిర్ణయించింది. 5ఏళ్ల పరిమిత వారంటీతో లభిస్తుందని పేర్కొంది.

కృష్ణా జలాల పునర్విభజన గెజిట్‌ను వెనక్కి తీసుకునే వరకు పోరాటం

- 12న మంత్రికి వినతిపత్రం
- 'సుప్రీం'లో న్యాయ పోరాటం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా జలాల పున:పంపిణీపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలకు దారి తీసేలా బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారాన్ని కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం - ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి ప్రభుత్వం రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్రంపై మరోసారి తమ అక్కసు వెళ్లగక్కుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సోమవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ పలు నిర్ణయాలు తీసుకుంది.

ఈ నెల 12న రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబును కలిసి వినతిపత్రం ఇవ్వాలని, న్యాయ పోరాటంలో భాగంగా సుప్రీంకోర్టులో రైతు, కౌలు రైతుసంఘాల తరపున ఇంప్లీడ్ కావడం, ప్రజలను చైతన్య పరచి ప్రత్యక్ష పోరాటంలో విద్యార్థులు, యువత, రైతాంగం, మేధావులు అందరినీ కలుపుకుని ఉద్యమించాలని నిర్ణయించింది. ఇరిగేషన్‌శాఖలో ఉద్యోగ విరమణ పొందిన ఇంజినీర్లు, నిష్ణాతుల సలహాలు, సూచనలు స్వీకరించి పోరాటం ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంతోపాటు, భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటించాలని సమావేశం తీర్మానించింది.

రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సందర్భంగా కృష్ణా నదీ జలాల పంపిణీకి సంబంధించి కేంద్రం సమక్షంలో ఇరు రాష్ట్రాలు అంగీకరించిన దానికి భిన్నంగా తెలంగాణ ఎన్నికల సమయంలో బిజెపి కేవలం తమ రాజకీయ స్వార్థంతో చేసిన చర్యగా ఆయన అభివర్ణించారు. కృష్ణా నదీ జలాల పునర్విభజనపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు రెఫర్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్‌కు వ్యతిరేకంగా అన్ని రైతు సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రాన్ని నిలదీయాలని, అఖిలపక్ష భేటీని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికలు ఎక్కడుంటే ఆ ప్రాంతంలో ప్రజలకు ఏదో ఒరగబెడుతున్నట్లు నాటకాలు ఆడటంలో బిజెపిని మించిన పార్టీ ఏదీ లేదన్నారు. గతంలో కర్ణాటకలో ఎన్నికల సమయంలో అప్పర్ భద్ర నిర్మాణానికి రూ.5,300 కోట్లు ప్రకటించిందని, త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతుండటంతో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అదనపు అధికారాలిస్తూ గెజిట్ ఇచ్చిందని అన్నారు. సాగునీటి ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా బిజెపి కుట్రలపై సుప్రీంకోర్టుకు వెళదామని సూచించారు. ఒకసారి పంపిణీ అయిన నీటిని మళ్లీ పంపిణీ చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.

రైతు సంఘాల సీనియర్ నాయకులు వై కేశవరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముసుగులో జల వివాదాలు సృష్టిస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వంత పాడటం మానేయాలన్నారు. శ్రీశైలం, సాగర్ ఆయకట్టు ప్రాంతాల రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని గ్రహించాలన్నారు.

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం నిలబడాలన్నారు. కృష్ణా జలాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కోరినట్లు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు టర్మ్ ఆఫ్ రెఫరెన్స్ ఇవ్వడమంటే రాష్ట్రానికి మరోసారి అన్యాయం చేయడమేనన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియం వెంకటేశ్వర్లు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు జె గురుమూర్తి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, సిఐటియు రాష్ట్ర నాయకులు డి దయామణి, సోషల్ జస్టిస్ ఫోరమ్ ఛైర్మన్ తులసీరామ్, ఎస్కాన్ ఛైర్మన్ ఎస్ఎ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేదు

- విశాఖకు తరలింపుపై అధికారులు

ప్రజాశక్తిప్రత్యేకప్రతినిధి-అమరావతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దసరా నాటికి విశాఖకు తరలివెడతారన్న ప్రచారం ఒకవైపు సాగుతుండగా మరోవైపు అధికార యంత్రాంగానికి ఆ దిశలో ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదు. వివిధ శాఖాధిపతులు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారు. అధికారికంగా కాదు కదా, మౌఖికంగా కూడా ఎటువంటి సమాచారం లేదని వారు స్పష్టం చేస్తున్నారు. దీంతో సిఎం క్యాంపు కార్యాలయాన్ని మాత్రం తరలించే అవకాశం ఉందని కొందరు అంటున్నారు. అదే జరిగితే సమీక్షలకు అధికారులు అక్కడకు వెళ్లవలసి ఉంటుంది. అది ఆర్థికంగా భారమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

సచివాలయ అడ్మిన్‌పై వలంటీర్ దాడి

- ఉద్యోగుల నిరసన ప్రదర్శన
- కమిషనర్, పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

వార్డు సచివాలయ అడ్మిన్‌పై దాడి చేసిన వలంటీర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో సచివాలయ ఉద్యోగులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని 1 వార్డు సచివాలయంలో అదే ప్రాంతానికి చెందిన వినోద్ వలంటీర్‌గా పనిచేస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి ఆరోగ్య సురక్ష పథకం యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని వినోద్‌కు సచివాలయ అడ్మిన్ భూదాటి శ్రీనివాస్ పలుమార్లు చెప్పారు. అయినా పనిలో పురోగతి లేకపోవడంతో క్రమశిక్షణ చర్యల కింద ఆయనకు సెప్టెంబర్ జీతాన్ని ఆపేశారు. దీనిపై శనివారం సచివాలయంలో ఇద్దరికీ వాగ్వాదం తలెత్తింది. వాటర్ పైపుతో అడ్మిన్‌పై వలంటీర్ దాడి చేశారు. మరుసటి రోజు ఆదివారం కావడంతో పట్టణంలోని సచివాలయ ఉద్యోగులంతా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు ప్రదర్శనగా వెళ్లరు. వలంటీర్ వినోద్‌ను విధుల నుండి తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎపిజిఇఎఫ్) జిల్లా కార్యదర్శి ఎ శ్రీధర్‌రెడ్డి, నాయకులు విజయలక్ష్మి, ప్రతాప్‌కుమార్, సాగర్, కృష్ణ, నాగేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు. వలంటరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మోహన్ తెలిపారు.

బిజెపిని వ్యతిరేకించే పార్టీలకే మద్దతు : ఆర్ఎస్‌పి

ప్రజాశక్తి-అమరామతి బ్యూరో

బిజెపిని వ్యతిరేకించే పార్టీలకే మద్దతు ఉంటుందని రెవెల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జానకి రాములు అన్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కానీ, కేందర్రంలో కానీ బిజెపిని వ్యతిరేకించే పార్టీలకు మద్దతు ఉంటుందన్నారు. ప్రజా ఉద్యమాలు చేస్తున్న వారిపై పోలీసు యంత్రాంగం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, వైసిపిని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుబ్బారాయుడు, కళ్యాన్ ఓబులేసు, నరసింహారావు, నాగేంద్ర, దాసరి ప్రసాద్, మహేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభద్రతలో ఆశాల బతుకులు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- కృపమ్మ కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్



బాధితులను పరామర్శించి మీడియాతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

వెట్టిచాకిరీ చేస్తున్న ఆశాల బతుకులు అభద్రతా వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారుల వేధింపులు, పని ఒత్తిడి వల్ల మృతి చెందిన తాడేపల్లి ముగ్గురోడ్డుకు చెందిన ఆశ కార్యకర్త కృపమ్మ కుటుంబాన్ని సిపిఎం, సిఐటియు నాయకులతో కలిసి సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కృపమ్మ మరణించిన వెంటనే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశాలు చూపిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండి విశ్రాంతి లేకుండా కష్టపడుతున్న ఆశాలకు ఇటువంటి ఘటన జరిగినప్పుడు ప్రభుత్వం రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులనే పేరుతో ఆశాలకు ప్రభుత్వ పథకాలు కోత పెట్టడం సరికాదన్నారు. కృపమ్మకు వృద్ధాప్యంలో ఉన్న తల్లి, పని చేయలేని భర్త, పిల్లలు ఉన్నారని తెలిపారు. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దఎత్తున పోరాటం తరువాత ప్రభుత్వం రూ.పది లక్షలు, ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిన సంగతిని గుర్తు చేశారు. పోరాడితేనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మిని ఉదయం ఆరు గంటలకే బలవంతంగా అరెస్టు చేసి మధ్యాహ్నం వరకు ఏ స్టేషన్‌లో ఉంచారో తెలియనీయకుండా గోప్యత పాటించడాన్ని ఖండించారు. ఆమెను అరెస్ట్ చేసిన మరో గంట వ్యవధిలోనే సిఐటియు జిల్లా, స్థానిక నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. బహుళ జాతి కంపెనీల్లో పని చేస్తున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.కోటితో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తన ప్రచారానికి వాడుకుంటున్న ఆశాల పట్ల వ్యవహరించాల్సిన తీరు ఇదేనా అని ప్రశ్నించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఆశాలకు ఇస్తున్న రూ.పది వేలు ఎలా సరిపోతుందో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. కనీస రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు జొన్నా శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, డివి భాస్కరరెడ్డి, ఆశాలు కె లక్ష్మి, వి రేణుక, సుగుణ, మేరి తదితరులు పాల్గొన్నారు.



డిమాండ్స్ పత్రాలను చూపుతున్న చేతి వృత్తిదారులు

వృత్తిదారులందరికీ 'కౌసల్య యోజన'

- చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-అమరామతి బ్యూరో

ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌసల్య యోజన పథకం కుల వృత్తిదారులందరికీ ఇవ్వాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. సోమవారం బాలోత్సవ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కౌసల్య యోజన పథకం ద్వారా రూ.13 వేలకోట్లను రుణం రూపంలో వృత్తిదారులకు ఐదుశాతం వడ్డీతో ఇవ్వడం వృత్తిదారులను మోసగించడమేనని అన్నారు. బిసిలు, వృత్తిదారులపై ప్రధానికి ఉన్న శ్రద్ధ దీంతో అర్థమవుతుందన్నారు. ఈ పథకం రాష్ట్రంలో కేవలం 2.50 లక్షల మందికి మాత్రమే అమలవుతోందన్నారు. చేనేత కార్మికులకు మహాత్మా గాంధీ బంకరా యోజన ఇన్సూరెన్స్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం తగదన్నారు. విదేశీ మారక ద్రవ్యంలో ఇప్పటి వరకు రావాల్సిన రూ.4,288 కోట్లు మత్స్య కార్మికుల అభివృద్ధికి కేటాయించాల్సి ఉండగా, మోడీ ప్రభుత్వం కేవలం రూ.2,144 కోట్లు మాత్రమే కేటాయించినట్లు పేర్కొన్నారు. చేతి వృత్తిదారుల మార్కెటింగ్ సౌలభ్యం కోసం 50 శాతం సబ్సిడీతో రుణం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విశ్వకర్మ కౌలస్య యోజన పథకం కింద 50 శాతం సబ్సిడీతో రుణాలివ్వాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, కల్లుగీత సంఘం నాయకులు వి రామచంద్రరావు, రజక సంఘం నేత కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దుబాయ్ వెళ్తున్న విమానాన్ని ఐఎస్ఐ ఏజెంట్ హైజాక్ చేయబోతున్నారని, విమానాశ్రయానికి కూడా ప్రమాదం ఉందని ఆదివారం రాత్రి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మెయిల్ హెచ్చరిక వచ్చింది. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ చీఫ్ బిఎస్ఎన్‌రెడ్డి ఆర్‌జిఐఎ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెక్యూరిటీ అధికారులు బిసిఎస్ నిబంధనల ప్రకారం.. బెదిరింపు సందేశాన్ని అంచనా వేయడానికి థ్రెట్ అసైస్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు.

బెదిరింపు మెయిల్‌కు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించారు. రన్‌వేపై దుబాయ్‌కి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న విమానాన్ని నిలిపివేసి అందులోని ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ సర్వీసు రద్దు చేసి మరో విమానంలో ప్రయాణికులను పంపించారు. పూర్తి విచారణ అనంతరం తిరుపతి బాదినేని, ఎల్.వినోద్‌కుమార్, రాకేష్‌కుమార్ అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆర్‌జిఐఎ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. వారంతా దుబాయ్ మీదుగా ఇరాక్ వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురిని పోలీసులు విచారిస్తున్నారు.

కడపలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు దుర్మరణం, ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల (కడప జిల్లా)

వైఎస్ఆర్ కడప జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని ప్రొద్దుటూరు సమీపంలో ఆర్‌టిసి బస్సు, ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కడప నగరం ఆజాద్ నగర్ కాలనీకి చెందిన పది మంది ప్రొద్దుటూరు నుంచి మల్లెల గ్రామంలోని దర్గా దర్శనానికి ఆటోలో బయలుదేరారు.

ఎర్రగుంట్ల సమీపంలో ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో మహిళా డ్రైవర్ అమీనా(20)తోపాటు షాకీర్ (10), మహమ్మద్(25), హసీనా(25) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతంలో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు పరామర్శించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలిస్తున్నామని తెలిపారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

క్షతగాత్రులను పరామర్శించిన ఆర్‌డిఒ

ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు క్షతగాత్రులను జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు పరామర్శించారు. ప్రమాద ఘటన గురించి ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

సంపాదకీయం


శెభాష్!

చైనా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో 107 పతకాలు సాధించిన భారత ఆటగాళ్లు దేశ క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించారు. హాంగ్ జౌ లో గత నెల 23న అద్భుతంగా ఆరంభమైన ఆసియా క్రీడలు ఆదివారం ముగియగా మన దేశం 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలను తన ఖాతాలో వేసుకొని అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడం హర్షణీయం. దేశానికి పతకాలు సాధించి పెట్టిన అథ్లెట్లు అభినందనీయులు. 2018లో 70 పతకాలు సాధించగా సెంచరీ దాటాలన్న లక్ష్యంతో మన 665 మంది అథ్లెట్ల బృందం అనుకున్న దానికన్నా ఏడు పతకాలు ఎక్కువే సాధించింది. ఈ విజయం వెనుక క్రీడాకారుల అకుంఠిత దీక్ష, పట్టుదల, కృషి ఎంతో ఉంది. గత ఆసియాడ్ కంటే 37 పతకాలు ఎక్కువ సాధించి నాల్గవ స్థానంలో నిలవడం గొప్ప విషయం. అథ్లెటిక్స్, ఆర్చరీ, రోయింగ్, షూటింగ్, కబడ్డీ, హాకీ, క్రికెట్, స్క్వాడ్, టేబుల్‌టెన్నిస్ తదితర క్రీడల్లో మన వాళ్లు అంచనాలకు మించి రాణించారు. క్రికెట్‌లో మనకు ఛాంపియన్‌సిప్ రావడం గర్వకారణం. పతకాల సాధనలో తెలుగు క్రీడాకారులు గణనీయమైన పాత్ర పోషించడం సంతోషించదగిన విషయం.

ఆసియా క్రీడలు ప్రపంచంలో ఒలింపిక్స్ తర్వాత అతిపెద్ద బహుళ క్రీడల ఈవెంట్. హాంగ్ జౌలో 45 దేశాల నుంచి 40 రకాల క్రీడల కోసం 12 వేల మందికిపైగా అథ్లెట్లు పాల్గొన్నారు. పతకాల జాబితాలో 383 పతకాలతో చైనా మొదటి స్థానంలో నిలవగా రెండవ స్థానాన్ని జపాన్, మూడవ స్థానాన్ని దక్షిణ కొరియా దక్కించుకున్నాయి. ఎప్పుడో 1951లో మన దేశం రెండవ స్థానాన్ని, 1962లో మూడవ స్థానాన్ని దక్కించుకుంది. తదుపరి ఇప్పుడు ఇన్నేళ్లకు నాల్గవ స్థానం వచ్చింది. మన ఆటగాళ్లు ప్రదర్శించిన ప్రతిభ మరో ఎనిమిది మాసాల్లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు ప్రేరణ అవుతుందని ఆశించవచ్చు. టోక్యో ఒలింపిక్స్‌లో మనకు ఒక పసిడి, రెండు రజతాలు, నాలుగు కాంస్యాలు లభించాయి. ఒక విధంగా చెప్పాలంటే ఒలింపిక్స్‌లో భారత్ ప్రదర్శన పేలవంగానే ఉంటోంది. ఆసియా క్రీడల్లో అథ్లెటిక్స్‌లో మన వాళ్లు ఆరు స్వర్ణాలు, 14 రజతాలు, 9 కాంస్యాలతో సత్తా చాటారు. భారత్ బలంగా ఉన్న మరో క్రీడ షూటింగ్. ఏడు స్వర్ణాలు, తొమ్మిది రజతాలు, ఆరు కాంస్యాలతో మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. రెజ్లింగ్, బాక్సింగ్, రోయింగ్, సెయిలింగ్, బ్యాడ్మింటన్‌లో సైతం ఆశలు చిగురిస్తున్నాయి. తగిన రీతిలో సన్నద్ధమయితే పతకాల సాధన పెద్ద కష్టమేం కాదని ఆసియన్ గేమ్స్ ద్వారా నిరూపితమైంది.

ఏ విషయాన్నైనా తన గొప్పతనంగా ప్రచారం చేసుకోవడం మోడీ ప్రభుత్వానికి అలవాటైన విద్య. ఆసియన్ గేమ్స్‌ను సైతం అదే విధంగా వాడుకుంటోంది. వాస్తవానికి ఆసియా క్రీడల్లో చైనా గత నాలుగు దశాబ్దాలుగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తోంది. 1982లో మొదటిసారి జపాన్‌ను వెనక్కినెట్టి మొదటి స్థానం ఆక్రమించినప్పటి నుంచి 11 పర్యాయాలుగా నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంటోంది. టోక్యో ఒలింపిక్స్‌లోనూ ఒక్క పసిడి పతకం తేడాతో అమెరికా తర్వాతి స్థానంలో నిలిచింది. అందుక్కారణం అక్కడి ప్రభుత్వం క్రీడలకిచ్చే ప్రోత్సాహమని ప్రపంచం యావత్తు వక్కాణిస్తోంది. కానీ మన దేశంలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నం. బడ్జెట్‌లో స్పోర్ట్స్ కేటాయింపు ఎక్కడో చివరన నామమాత్రంగా ఉంటుంది. పలు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. కె.జి. నుంచే కంప్యూటర్, ఎంసెట్, కోచింగ్‌లతో బాలల మెదళ్లను కలుషితం చేస్తున్న కార్పొరేట్-ప్రైవేటు విద్యా వ్యవస్థ తామరతంపరలా పుట్టుకొచ్చాక ఆట స్థలాలు, ఆటలకు స్థానం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులుండవు. కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఒలింపిక్స్‌లో రాణించాలన్న ఆశ అత్యాశే అవుతుంది. పతకాలు సాధించి దేశ ప్రతిష్టను ఇనుమడింప జేసిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల వ్యవహారం తెలిసిందే. రెజ్లర్లు రోడ్డెక్కినా, చివరికి పతకాలు తిరిగి ఇచ్చేస్తామన్నా నిందితుడైన తమ పార్టీ ఎం.పి.పై మోడీ ప్రభుత్వం ఈగ వాలకుండా రక్షిస్తోంది. బిసిసిఐ సహా వివిధ క్రీడల అసోసియేషన్లు, సంస్థల్లో రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, వేధింపులు, లలిత్ మోడీ వంటి వారి ఉదంతాలు, డోపింగ్‌లు, మ్యాచ్ ఫిక్సింగ్‌లు క్రీడాకారులు దూరం కావడానికి కారణమవుతున్నాయి. మన వాళ్లలో ప్రతిభకు కొదవ లేదని ఆసియా క్రీడలు తేటతెల్లం చేశాయి. ప్రభుత్వ ఇతోధిక ప్రోత్సాహం, మౌలిక వసతులు ఉంటే ఏదైనా సాధిస్తారు. ప్రభుత్వాలు ఈ తర్కాన్ని మర్చిపోవడం వారి ఉద్దేశపూరిత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.

మహనీయుల మాట



తెలివైన వారెప్పుడూ కాలాన్ని క్షణం కూడా వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటారు.


- జాన్ రస్కిన్,
బ్రిటిష్ రచయిత, తత్వవేత్త.

W Ruskin

అంతర్జాతీయ పెట్టుబడి - జాతీయ నాయకత్వం

ప్రజా ప్రత్యామ్నాయం





ప్రభాత్ పట్నాయక్

యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థల్ని దెబ్బ తీసే ప్రయత్నాలకు అమెరికా పూనుకుంటోంది. అయినప్పటికీ, యూరప్ లోని రాజకీయ నాయకత్వం ఇందుకు సహకరిస్తోంది. దీని వెనుక ఉన్న కుట్ర ఏమిటన్నది ప్రస్తుతం ఒక ప్రశ్నగా ఉంది.నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్‌ను (రష్యా నుండి యూరప్‌కు రవాణా చేసే) పేల్చివేసింది అమెరికాయేనని ప్రఖ్యాత పరిశోధనాత్మక జర్నలిస్టు సైమోర్ హెర్ష్ (అమెరికాకు చెందినవాడు) అందుకు అవసరమైన సాక్ష్యాధారాలను అందించాడు. ఈ పేల్చివేతకు ఉక్రెయిన్ యుద్ధంతో సంబంధం లేదని, అమెరికన్ గ్యాస్ సరఫరాలపై యూరప్ ఆధార పడవలసిన పరిస్థితిని కల్పించడమే బైడెన్ ప్రభుత్వ ఉద్దేశ్యమని హెర్ష్ తాజాగా వెల్లడించాడు. రష్యన్ గ్యాస్ కన్నా అమెరికన్ గ్యాస్ చాలా ఎక్కువ ఖరీదు. ఐనా, రష్యన్ గ్యాస్‌ను కాకుండా అమెరికన్ గ్యాస్ సరఫరాలపై మాత్రమే యూరప్ ఆధారపడాలన్నది అమెరికా ఆలోచన. ఈ చర్య కేవలం యూరోపియన్ యూనియన్ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద, ప్రత్యేకించి జర్మనీ ఆర్థిక వ్యవస్థ మీద దాడి. రష్యా నుండి గ్యాస్ కొనుగోలు చేసే విధానాన్ని రూపొందించింది జర్మనీయే. ఆ విధంగా చూస్తే అమెరికా నేరుగా జర్మనీ విధానాన్ని దెబ్బ తీసినట్టే ఔతుంది. అమెరికా తలపెట్టిన ఈ ఆర్థిక విద్రోహానికి జర్మనీలోని రాజకీయ నాయకత్వం వైపు నుండి రాజకీయ దౌత్య పరిభాషలోనైనా ఏ మాత్రమూ విమర్శ గాని, అభ్యంతరంగాని వ్యక్తం కాలేదు.

ఇప్పుడు జర్మనీలో అధికంగా ఉన్న గ్యాస్ ధరను అక్కడి పరిశ్రమలు భరించడం కష్టం గనుక జర్మన్ ప్రభుత్వం కొంత కాలం సబ్సిడీ ప్రకటించింది. త్వరలో ఆ సబ్సిడీకి గడువు తీరిపోనుంది. ఆ తర్వాత పెరగబోయే గ్యాస్ ధరల గురించి ముందస్తుగానే ఆంచనాకు వచ్చిన గ్యాస్ ఆధారిత ఉత్పత్తులు ఇప్పుడు జర్మనీ నుండి అమెరికాకు తరలిపోతున్నాయి. ఇంత అడ్డగోలుగా జర్మనీ ఆర్థిక వ్యవస్థను అమెరికా దెబ్బ తీస్తున్నా, జర్మన్ రాజకీయవేత్తల నుండి ఒక్క స్పందన కూడా లేదెందుకని ?

దీనికి సమాధానం పూర్తిగా రావాలంటే ఇంకా కొంత లోతుల్లోకి పోవలసి వుంటుంది. ప్రస్తుతానికి ఒక విషయం మాత్రం స్పష్టం. చాలామంది యూరోపియన్ రాజకీయవేత్తలకు అమెరికన్ బహుళజాతి దిగ్గజ కంపెనీల నుండి సొమ్ము ముడుతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి మీద ఆధిపత్యం చెలాయించే ఆ కంపెనీలకు జాతీయ ప్రయోజనాల పట్ల ఏ మాత్రమూ ఖాతరు లేదు. ద్రవ్య పెట్టుబడి అనే గ్రంథాన్ని రచించిన రుడాల్ఫ్ హిల్ఫర్‌డింగ్ బడా బ్యాంకుల అధిపతులకు, బడా పరిశ్రమల అధిపతులకు నడుమ ఏర్పడిన వ్యక్తిగత సంబంధాలే ద్రవ్య పెట్టుబడి మీద వారికి ఆధిపత్యాన్ని చెలాయించే శక్తినిస్తాయని వివరించాడు. ద్రవ్య పెట్టుబడి మీద పెత్తనం చేసే శక్తులకు, రాజకీయ అధికారాన్ని చెలాయించే వ్యక్తులకు నడుమ కూడా ఈ మాదిరిగానే వ్యక్తిగత సంబంధాలు ఉంటాయని తెలిపాడు. ఈ సంబంధాల కారణంగానే ఆ వ్యక్తులు రాజకీయాల నుండి పరిశ్రమల్లోకి, మళ్ళీ పరిశ్రమల నుండి రాజకీయాల్లోకి, లేదా బ్యాంకుల్లోకి చాలా సులువుగా మారుతూ వుంటారు. అందువలన ప్రభుత్వం అమలు చేసే విధానం ఎప్పుడూ ద్రవ్య పెట్టుబడిని అదుపు చేసే ముఠా ప్రయోజనాలను నెరవేర్చేదిగానే ఉంటుంది.

ద్రవ్య పెట్టుబడి ఇంకా జాతీయ స్వభావాన్ని కలిగివున్న కాలంలో హిల్ఫర్‌డింగ్ తన గ్రంథాన్ని రచించాడు. ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయతను సంతరించుకుంది. కాని రాజ్యం ఇంకా జాతీయ స్వభావాన్నే కొనసాగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో అధికారం చెలాయించే రాజకీయ నాయకులకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి నడుమ ఏర్పడిన వ్యక్తిగత సాన్నిహిత్యం ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలనే నెరవేర్చుతుంది తప్ప దేశపు ప్రయోజనాలు పట్టవు. దేశపు ప్రయోజనాలు అంటే ఆ దేశంలో ఉన్న శ్రామిక జనావళి ప్రయోజనాలే. ఆ శ్రామిక జనాన్ని, వాళ్ళ సమస్యల్ని రాజకీయ నాయకులు పట్టించుకోరు.

గ్లోబల్ కార్పొరేట్లకు, యూరోపియన్ రాజకీయవేత్తలకు మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యానికి సంబంధించి కొట్టొచ్చినట్టు కనిపించే ఉదాహరణలు చాలానే ఉన్నాయి. జర్మనీలో క్రిస్టియన్ డెమొక్రాట్ల నాయకుడు ఫ్రెడరిక్ మెర్జ్. ఆ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నాడు. ఇతగాడు ఒక శతకోటీశ్వరుడు. అమెరికాలో ఇతడికి చాలా వ్యాపార లావాదేవీలున్నాయి. అమెరికన్ బ్లాక్ రాక్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీతో సహా చాలా అమెరికన్ కంపెనీల బోర్డుల్లో డైరక్టర్‌గా ఉన్నాడు. ప్రస్తుతం ఫ్రాన్స్ దేశాధ్యక్షుడిగా ఉన్న ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ అంతకు మునుపు ఒక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్. రాథ్‌షైల్డ్ ఫైనాన్షియల్ గ్రూప్‌లో భాగస్వామి. నెస్లే, ఫైజర్ (ఈ రెండూ బహుళజాతి దిగ్గజాలు)ల మధ్య ఒక డీల్ కుదరడానికి మధ్యవర్తిగా వ్యవహరించి ఫైజర్‌కు చెందిన బేబీ ఫుడ్స్ విభాగాన్ని నెస్లే స్వాధీనం చేసుకోడానికి తోడ్పడ్డాడు మాక్రాన్.

ఇటీవల ఈ సాన్నిహిత్యం గ్రీస్‌లో బట్టబయలైంది. అక్కడ సిరిజా పార్టీ గతంలో అధికారంలోకి వచ్చింది. వామపక్ష పార్టీగా దానికి పేరు. ప్రస్తుతం అది గ్రీస్‌లో అతి పెద్ద ప్రతిపక్షం. గోల్డ్‌మాన్ సాక్స్ ఒక పెద్ద అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్. దానిలో అధికారిగా పని చేసిన స్టెఫానోస్ కాస్సెలెకిస్ ఇప్పుడు సిరిజా పార్టీ నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఈ కాస్సెలెకిస్‌కి గతంలో ఎటువంటి రాజకీయ అనుభవమూ లేదు. గ్రీస్ దేశపు సమస్యలేవీ అతగాడికి తెలియవు. వామపక్ష సిద్ధాంత భావజాలంతో అతడికేమాత్రమూ పరిచయం లేదు. ఎన్నిక సమయంలో అతడు ఏ సమస్యనూ ముట్టుకోలేదు. ఇతగాడిని ఎన్నుకోడానికి వీలుగా సిరిజా పార్టీ నిబంధనావళినే సవరించారు. స్వల్పకాల వ్యవధిలోనే ఎవరైనా సిరిజా పార్టీ సభ్యత్వం తీసుకోవచ్చునని, ఏ పదవికైనా పోటీ చేయవచ్చునన్నది ఆ సవరణ సారాంశం. ఇక కాస్సెలెకిస్ గ్రీస్ దేశానికి ఎప్పుడైనా ప్రధాని అయ్యే వీలుంది. అసలు ఆ పాయింటు మీదే సిరిజా పార్టీ నాయకత్వ ఎన్నికలు జరిగాయి.

యూరోపియన్ రాజకీయవేత్తలుగా ముందుకొస్తున్న కొత్త తరహా నాయకులు అమెరికన్ కంపెనీలలో కార్యనిర్వాహక బాధ్యతలను నిర్వహించినవారు కావడం, తమ మాతృసంస్థల ప్రయోజనాలను కాపాడడం కోసం వాళ్ళు తమ రాజకీయ పదవులను ఉపయోగించడం, ఆ క్రమంలో తమ దేశ ప్రయోజనాలను సైతం బలి చేయడం కనిపిస్తోంది. అంతకన్నా కీలకం ఏమంటే, వాళ్ళకి అసలు జాతీయ ప్రయోజనాలు అన్నవే పట్టకపోవడం. జాతీయ ప్రయోజనాల గురించి ఏ మాత్రమూ పట్టించుకోకుండా, కేవలం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలను నెరవేర్చడమే తమ పనిగా వాళ్ళు భావిస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్ని రాజకీయంగా సమర్ధించే పనిలో వాళ్ళున్నారు. ఆ పెత్తనం కొనసాగాలంటే సామ్రాజ్యవాద దేశాల నడుమ ఐక్యత కొనసాగడం ముఖ్యం అని వాళ్ళు భావిస్తున్నారు. అందుచేత తమ తమ దేశాల ప్రయోజనాల కన్నా అట్లాంటిక్ మహా సముద్రానికి రెండువైపులా ఉన్న దేశాల మధ్య (సామ్రాజ్యవాద దేశాల మధ్య) ఐక్యతకు వాళ్ళిస్తున్న ప్రాధాన్యత అంతకు ముందటి తరం యూరోపియన్ దేశాల నాయకులిచ్చిన ప్రాధాన్యతకన్నా చాలా ఎక్కువ.

ఇప్పుడు సామ్రాజ్యవాద దేశాలలో కొత్త రకం రాజకీయ నాయకులు ముందుకొస్తున్నారు. వీళ్ళు ఫాసిస్టు శక్తుల పరిధికి వెలుపలే ఉంటారు. ఈ తరహా నాయకులలో టోనీ బ్లెయిర్ తొలి తరం వాడు. ఇలాంటివాళ్ళు అటు కార్పొరేట్ ప్రపంచానికి, ఇటు రాజకీయ ప్రపంచానికి మధ్య అటు, ఇటు మారుతూంటారు. నయా ఉదారవాదానికి పూర్తిగా కట్టుబడి వుండడం, శ్రామికవర్గం పట్ల తీవ్ర శత్రుత్వం ప్రదర్శించడం-ఇదే వీళ్ళ సిద్ధాంతం. వాళ్ళు వామపక్ష పార్టీలో ఉన్నా, వామపక్ష-మధ్యేవాద పార్టీలో ఉన్నా, వాళ్ళ తీరు అదే. టోనీ బ్లెయిర్ "లేబర్ పార్టీ" ప్రధానమంత్రి. ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ఒక "సోషలిస్టు" ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా గతంలో పని చేశాడు. ఇప్పుడు కాస్సెలెక్కిస్ ఒక వామపక్ష పార్టీకి నాయకుడిగా ఎన్నికయ్యాడు. వీళ్ళెవరికీ, తమ తమ దేశాల ప్రయోజనాలు ఏ మాత్రమూ పట్టవు.

గతంలో దేశాధినేతలుగా వ్యవహరించిన డిగాల్, విల్లీ బ్రాండ్ట్ వంటి వారికి, వీళ్ళకి ఏ మాత్రమూ పోలిక లేదు. గతకాలపు నేతలు వారి వారి సైద్ధాంతిక భావజాలం ఏమైనప్పటికీ, అమెరికాకు అనుకూలంగా ఉన్నప్పటికీ, తమ దేశ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యతనిచ్చారు. వాళ్ళు పూర్తిగా రాజకీయ నేపథ్యం నుండి వచ్చినవాళ్ళు. వాళ్ళున్న కాలంలో ద్రవ్య పెట్టుబడి ఇంకా అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకోలేదు.

> **ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో ద్రవ్య పెట్టుబడి అంతర్జాతీయతను సంతరించుకుంది. కాని రాజ్యం ఇంకా జాతీయ స్వభావాన్నే కొనసాగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో అధికారం చెలాయించే రాజకీయ నాయకులకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి నడుమ ఏర్పడిన వ్యక్తిగత సాన్నిహిత్యం ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రయోజనాలనే నెరవేర్చుతుంది తప్ప దేశపు ప్రయోజనాలు పట్టవు. దేశపు ప్రయోజనాలు అంటే ఆ దేశంలో ఉన్న శ్రామిక జనావళి ప్రయోజనాలే. ఆ శ్రామిక జనాన్ని, వాళ్ళ సమస్యల్ని రాజకీయ నాయకులు పట్టించుకోరు.**

ప్రస్తుతం నయా ఉదారవాద విధానాలు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. అందుచేత సామ్రాజ్యవాద శక్తుల నడుమ ఐక్యత బలంగా ఉండడం కొత్త తరహా నాయకులకి అత్యవసరంగా మారింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యాన్ని సవాలు చేసే బహుళధ్రువ స్వభావం ఎక్కడ వ్యక్తం అయినా అది వీళ్ళకి పెను ముప్పుగానే కనిపిస్తుంది. దానినుండి తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తారు. తమ తమ దేశాల్లో కాని, మూడవ ప్రపంచ దేశాల్లో కాని కార్మికవర్గ ఉద్యమాల నుండి ఎదురయ్యే సవాలు వారి దృష్టిలో ఎంత ప్రమాదకరమో, ఈ సంక్షోభ కాలంలో సామ్రాజ్యవాద దేశాల నడుమ ఏ పొరపొచ్చాలూ లేకుండా చూసుకోవడం కూడా వాళ్ళకి అంతే ముఖ్యం.

ఈ తరహా నాయకులు ఆ యా దేశాల ప్రయోజనాలను పట్టించుకోకపోవడం వలన ఆ సంపన్న దేశాలలో ఫాసిస్టు శక్తులు బలపడడానికి అవకాశాలు పెరుగుతాయి. ఫాసిస్టు శక్తులు ఇప్పుడు కూడా "జాతీయ ప్రయోజనాలు" అంటూనే మాట్లాడతాయి. ఆ మాటల ముసుగులో కార్మిక వర్గాన్ని ఆకర్షిస్తాయి. ఒకసారి అధికారంలోకి వచ్చాక వాళ్ళు అనుసరించే ఆర్థిక విధానాలు, విదేశాంగ విధానాలు జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్లకు అనుగుణంగానే ఉంటాయి. ఇప్పుడు ఇటలీలో మెలోనీ చేస్తున్నదిదే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం పెద్దగా గోల చేస్తూ తామే దేశ రక్షకులమన్నట్టు పోజు పెడతారు.

ఈ పరిస్థితి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి ఎటునుంచి చూసినా, అనుకూలమే అయింది. అటు ఉదారవాద బూర్జువా పార్టీలు అధికారంలోకి వచ్చినా, ఇటు ఫాసిస్టు పార్టీలు అధికారంలోకి వచ్చినా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి ఢోకా ఏమీ ఉండదు. జాతీయ ప్రయోజనాలను పట్టించుకోకుండా వదిలేసే ఉదారవాద బూర్జువా పార్టీలనో, లేకపోతే, ఫాసిస్టు పార్టీలనో-ఈ రెండు కూటములలో ఏదో ఒకదానిని ఎంచుకోవడం వినా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. ఇప్పుడు యూరప్ లో ఫాసిస్టు పార్టీలు తమ తమ దేశాల్లోకి వలసలు వస్తున్న ఇతర దేశాల శరణార్థుల్ని లక్ష్యంగా చేసుకుని జాతీయ దురభిమానాన్ని రెచ్చగొడుతున్నారు. ఆ దేశాల్లోని శ్రామిక ప్రజలు తమ కష్టాలకు కారణం ఆ శరణార్థులే అని భావించేలా ప్రచారం సాగిస్తున్నారు.

అటు కార్పొరేట్-రాజకీయ నేతల నుండి, ఇటు ఫాసిస్టు పార్టీల నుండి తమ దేశ ప్రయోజనాలను, శ్రామిక వర్గ ప్రయోజనాలను కాపాడుకుంటూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యాన్ని సవాలు చేయడం ఇప్పుడు సిసలైన వామపక్ష పార్టీల ముందున్న కర్తవ్యం.

(స్వేచ్ఛానుసరణ)

సందర్భం



నిరాశ్రయులను ఆదుకోరే...

కటిక నేలనే పట్టు పరుపుగా చేసుకుని ఆకాశం నీడలో ప్లాట్ ఫారంల మీద, కట్టేసిన షాపుల ముందు, ఫ్లై ఓవర్ల కింద, దేవాలయాలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంగణాలలో పడుకుని ఉండే వారినే మనం నిరాశ్రయులుగా పరిగణిస్తాం. నిరాశ్రయులకు తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన గృహ వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని నిరాశ్రయుల జీవన స్థితిగతులపై ఐక్యరాజ్యసమితి వేసిన కమిటీ ప్రపంచ దేశాలకు సూచించింది. అక్టోబర్ 10వ తేదీని అంతర్జాతీయ నిరాశ్రయ దినోత్సవంగా జరపాలని యుఎన్‌ఓ ప్రపంచ దేశాలను కోరింది. ఈ సంస్థ అధ్యయనం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 177 కోట్ల మంది నిరాశ్రయులున్నారు.

భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం నిరాశ్రయులు 20 లక్షల మంది వున్నారు. కానీ కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో వివిధ కారణాలవల్ల కోట్ల మంది నిరాశ్రయులు ఉన్నట్టు అనధికార అంచనా. వీరిలో వలస కూలీలు, మానసిక వైకల్యం కలవారు, వికలాంగులు, వయోవృద్ధులు, కుటుంబ సభ్యుల నిర్లక్ష్యానికి గురైనవారు ఉన్నారు. వీధిబాలలు, భిక్షాటన చేసుకునేవారు, పట్టణీకరణ మోజులో గ్రామాల నుండి ఉపాధి, ఉద్యోగాల కోసం వచ్చిన వారు కూడా నిరాశ్రయులు గానే జీవిస్తున్నారు.

నిరాశ్రయుల కోసం వసతి గృహాలు నిర్మించాలని 2013లో సర్వోన్నత న్యాయస్థానం భారత ప్రభుత్వం ద్వారా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. నిరాశ్రయుల ప్రస్తుత పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదే సంవత్సరం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి కైలాస్ గంభీర్ నేతృత్వంలోని కమిటీ పలు రాష్ట్రాలలో పర్యటించి నిరాశ్రయుల స్థితిగతులపై సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సమర్పించింది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని అన్ని ప్రధాన నగరాలలోనూ నిరాశ్రయుల కోసం వసతి కేంద్రాలు ఏర్పాటు చేసి వారి వసతి, భోజనం, సంరక్షణ బాధ్యతలు చూడాలని సుప్రీంకోర్టు చెప్పింది. మన రాష్ట్రంలోని 42 మున్సిపాలిటీల పరిధిలో 89 నిరాశ్రయ కేంద్రాలు నడుస్తున్నాయి. మిగిలిన మున్సిపాలిటీలలో కూడా నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పరిష్కారాలు...జనాభా ప్రాతిపదికన ప్రతీ లక్ష మంది జనాభా ఉన్నచోట ఒక నైట్ షెల్టర్ ప్రారంభించాలి. నిరాశ్రయ కేంద్రం కోసం శాశ్వత భవనాలు నిర్మించాలి. వారి జీవనోపాధి కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ప్రారంభించాలి. మహిళలకు, వికలాంగులకు, మానసిక సమస్యలున్న వారికి, యాచకులకు వేర్వేరుగా నైట్ షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. వీరికి తప్పనిసరిగా కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలి. పట్టణ జీవనోపాధుల పథకం ద్వారా రుణాలు ఇచ్చి, వ్యాపారాలు ప్రారంభింపచేసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే ఏర్పాటు చేయాలి.




- డా. గుబ్బల రాంబాబు,
ఉభయ గోదావరి జిల్లాల జీవిత బీమా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు,
సెల్ : 9849847489

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

జీడి రైతును గాలికొదిలేస్తారా...!

బి. తులసీదాస్

సందర్భం



> **రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతుల నుండి బస్తా జీడి పిక్కలను రూ. 16,000కు ఆర్‌బికెల ద్వారా, ఏజన్సీ ప్రాంతాల్లో జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికీ ఎకరానికి రూ.30 వేల చొప్పన బ్యాంకు రుణాలను ఇవ్వాలి. డి పట్టా, అటవీ హక్కు పత్రాలు కలిగినవారికి కూడా రుణాలివ్వాలి. బ్యాంకులు అంతగా చొరవ చూపకపోతే రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోనే వున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రుణం ఇప్పించాలి.**

గత ఏడాది కాలంగా వ్యాపారులు జీడి పిక్కలకు ధర దిగ్గోసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాలు, జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దారుణం. కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ కాష్యు అండ్ కోకో డెవలప్‌మెంట్ (2021-22) వారి ప్రకారం దేశంలో 11.84 లక్షల హెక్టార్లలో 7.52 లక్షల టన్నుల జీడి పిక్కలు పండుతుండగా ఆంధ్రప్రదేశ్‌లో 1.98 లక్షల హెక్టార్లలో 1.28 లక్షల టన్నుల పిక్కలు ఉత్పత్తి అవుతున్నాయి. సాంప్రదాయకంగా సముద్ర తీర ప్రాంతాల్లో జీడి సాగు ఎక్కువగా ఉండేది. అయితే, ఆ తరువాత గిరిజన ప్రాంతాల్లోనూ జీడి సాగు పెరిగింది. తీర ప్రాంతాల్లోని వెనుకబడిన తరగతులవారు, ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులు, కొండవాలు, డి పట్టా భూముల్లో దళితులు ప్రధానంగా జీడి పంటపై ఆధారపడుతున్నారు. వారంతా పేద, మధ్యతరగతి రైతులే! జీడి పప్పు ప్రోసెసింగ్ పరిశ్రమలోనూ కేరళ తరువాతి స్థానం ఆంధ్రదే. కాబట్టి అటు రైతును, ఇటు కార్మికులను ఆదుకునేందుకు, అలాగే పరిశ్రమకు చేయూతనివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చెయ్యాలి. కాని ప్రభుత్వానికి ఆ ధ్యాసే లేకపోవడం శోచనీయం.

ధర లేక రైతు విలవిల

గతంలో 80 కిలోల బస్తా ధర రూ.15,000-18,000 ఉండగా రెండు మూడేళ్లుగా దిగజారుతూ ఇప్పుడు పాతాళానికి పోయి రూ.7,500 నుండి 8,000 మధ్య కొంటున్నారు. రైతుకు చేయూతనివ్వాల్సిన సర్కారు చోద్యం చూస్తోంది. 'విత్తు నుండి విక్రయం వరకూ అంతా ఆర్‌బికె ద్వారానే' అన్నది ప్రకటనలకే పరిమితంగా ఉంది. ఆర్‌బికెల ద్వారా బస్తా రూ. 16,000 చొప్పున కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం కదలడం లేదు. చాలా కాలం కిందట గిరిజన కార్పొరేషన్ కొనుగోలు చేసేది కానీ ఇప్పుడదీ ఏం చేయడం లేదు. జీడి రైతును వ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదిలేసి 'మాది రైతు ప్రభుత్వం' అని గొప్పలు చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికి తగదు. మరోవైపు ప్రోసెసింగ్ పరిశ్రమలను జులై నెలలో మూసివేసిన యజమానులు కార్మికులకు ఎలాంటి పరిహారం చెల్లించలేదు. అయినా ప్రభుత్వం పల్లెత్తు మాట్లాడకపోవడం అది ఎవరి పక్షాన ఉందో తేటతెల్లం చేస్తోంది.

మోడీ పాలనలో కార్పొరేట్లకే లబ్ధి

మోడీ అధికార పీఠాన్నెక్కాక జీడి పరిశ్రమకు గడ్డు రోజులొచ్చాయి. ఆ సర్కారు వచ్చేనాటికి జీడి పిక్కలపై 5 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 2018 ఫిబ్రవరి నుండి 2.5 శాతానికి తగ్గించారు. వివిధ సరుకులను దిగుమతి చేసుకునే సందర్భంలో అంతకన్నా తక్కువ ధరకు కొనరాదని నిబంధన ఉంది. కానీ 2023 ఫిబ్రవరిలో మోడీ సర్కారు దానిని కూడా సడలించి విచ్చలవిడి దిగుమతులకు తలుపులు బార్లా తెరిచింది. ఈ మినహాయింపు కూడా సెజ్‌లలోని పరిశ్రమలకు కల్పించడంతో వారు చౌకగా భారీ దిగుమతులకు పాల్పడుతున్నారు. ఆ విధంగా కార్పొరేట్ కంపెనీలు చౌకగా దిగుమతి చేసుకొని ధరల ఒడుదుడుకులు సృష్టిస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో ఎగుమతి ప్రోత్సాహకం 5 శాతం ఉన్నదాన్ని 2.5 శాతానికి దిగ్గోసింది. మోడీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల మూలంగా చిన్న మధ్యతరగతి జీడి పరిశ్రమలు దివాలా తీసే పరిస్థితులేర్పడ్డాయి.

కేరళ ప్రభుత్వ సానుకూల చర్యలు

కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పంట విస్తీర్ణం, దిగుబడి పెంచడానికి వివిధ చర్యలు, పథకాలు చేపట్టింది. జీడి పంట అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక రాష్ట్ర స్థాయి బోర్డు పని చేస్తోంది. అలాగే పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకు అంటే జీడి పిక్కలను రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లో అలాగే విదేశాల నుండి కొనుగోలు చేసేందుకు ఒక కార్పొరేషన్, పరిశ్రమలను నిర్వహించడం, జీడిపప్పు మార్కెటింగ్ కోసం మరో రెండు వేర్వేరు కార్పొరేషన్లున్నాయి. అన్ని విధాలుగా ఆ ప్రభుత్వం రైతులకు, కార్మికులకు చేదోడుగా నిలుస్తోంది. ప్రోసెసింగ్ పరిశ్రమల్లోని కార్మికులు చెల్లించాల్సిన ఇఎస్ఐ, పి.ఎఫ్ వాటాను కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది. కేరళ జీడి కార్మికుల సంక్షేమ సహాయ నిధి చట్టం ఆ రాష్ట్రంలో ఉంది. దాని ద్వారా పింఛను సైతం లభిస్తుంది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మూతబడిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను తెరిచి లాభాల్లో నడపడమేగాక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎం.ఎస్.ఎం.ఇ) ప్రోత్సహించడంలో దేశంలోనే ఆదర్శప్రాయంగా ఉంది. ఆ క్రమంలోనే సహేతుక కారణాలతో ఆరు నెలలు లేదా అంతకన్నా ఎక్కువ కాలం మూతబడిన జీడి ప్రోసెసింగ్‌లోని ఎం.ఎస్.ఎం.ఇ ల పునరుద్ధరణకు వివిధ రాయితీలిస్తోంది. కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం రైతులను, కార్మికులను ఆదుకోవడంతోపాటు పరిశ్రమను ప్రధానంగా చిన్న మధ్యతరగతి వారిని నిలబెట్టడానికి కృషి చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయాలి?

రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతుల నుండి బస్తా జీడి పిక్కలను రూ. 16,000కు ఆర్‌బికెల ద్వారా, ఏజన్సీ ప్రాంతాల్లో జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి. గత ఏడాది పండిన జీడి పిక్కలు ఇంకా అమ్ముడు పోలేదు. మళ్లీ కొత్త పంటకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయడానికి ఇతరత్రా పెట్టుబడులకూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు కుటుంబం గడవడమూ కష్టంగానే ఉంది. ఇటువంటి సమయంలో ప్రభుత్వం పంటను కొనుగోలు చేయడం లేదా బ్యాంకు రుణం ఇప్పించడమో జరగాలి. ఇందుకు ఇ-క్రాప్ బుకింగ్ నిబంధన ఉంది. ప్రస్తుతం గడువు దాటిపోయిందని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచి ఇ-క్రాప్ బుకింగ్ చేయించడంతోపాటు జీడికి పంటల బీమా వర్తింపజేయాలి. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికీ ఎకరానికి రూ.30 వేల చొప్పున బ్యాంకు రుణాలను ఇవ్వాలి. డి పట్టా, అటవీ హక్కు పత్రాలు కలిగినవారికి కూడా రుణాలివ్వాలి. బ్యాంకులు అంతగా చొరవ చూపకపోతే రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోనేవున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రుణం ఇప్పించాలి.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీడి కార్పొరేషన్ లేదా బోర్డును ఏర్పాటు చేసి కేరళ మాదిరిగా కృషి చేయాలి. దిగుమతి సుంకాన్ని తిరిగి 5 శాతం విధించేలా, ఎగుమతి రాయితీని గతంలో మాదిరి 5 శాతానికి పెంచేందుకు, ఎం.ఐ.పి అన్ని పరిశ్రమలకూ ఒకేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. అటు రైతులకు, ఇటు కార్మికులకు శ్రేయోదాయకంగానూ జీడి పరిశ్రమ, వాణిజ్యం నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అయితే ఈ ప్రభుత్వం తనకు తానుగా ఏమీ చేయదు. రైతులు, కార్మికులు ఆయా సమస్యలపై ఐక్య ఉద్యమాలు సాగించి పాలకుల మెడలు వంచడమే మార్గం. ★

వర్సిటీలలో పెరుగుతున్న 'హిందూ' కోర్సులు

న్యూఢిల్లీ : బిజెపి పాలనలో గత కొన్ని నెలలుగా భారతీయ విశ్వవిద్యాలయాలలో హిందూ మతం, హిందూ అధ్యయనాలకు సంబంధించిన కోర్సులు, వాటికి అనుబంధంగా రూపొందించిన సబ్జెక్టుల సంఖ్య పెరిగిపోతోంది. ఉదాహరణకు కాన్పూర్‌లోని ఛత్రపతి సాహూజీ మహరాజ్ యూనివర్సిటీ మూడు కోర్సులను ప్రవేశపెట్టింది. 'కర్మకాండ'పై సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులతో పాటు 'జ్యోతిష్య విజ్ఞానం'పై మాస్టర్ డిగ్రీ కోర్సులో ప్రవేశాలను ఆ యూనివర్సిటీ ప్రారంభించింది. కర్మకాండ ఆచారాలకు సంబంధించినది. ఇది వేదాలలో కన్పిస్తుంది. చనిపోయిన తల్లిదండ్రులు, ఇతర బంధువుల ఆత్మశాంతి కోసం కర్మకాండలు నిర్వహిస్తారు. ఇవి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జరుగుతాయి. కర్మకాండలు జరిపించినందుకు ప్రతిఫలంగా వారికి దక్షిణ రూపంలో నగదు, ఇతర రకాల దానాలు ఇస్తారు. ప్రారంభంలో ఈ కోర్సులో కేవలం 29 మంది విద్యార్థులు మాత్రమే చేరినప్పటికీ దానికి వచ్చిన ఆదరణ కారణంగా వారి సంఖ్య పెరిగిందని యూనివర్సిటీ మీడియా ఇన్‌ఛార్జ్, అధ్యాపకుడు విశాల్ శర్మ తెలిపారు. ఈ సబ్జెక్టును చదివేందుకు ఎంతో ఉత్సాహం చూపుతున్నామని విద్యార్థి పునీత్ తివారీ చెప్పారు. ఆయన కాన్పూర్‌లో సిసి టివి ఔట్‌సోర్సింగ్ వ్యాపారం చేస్తున్నారు. కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులలో ఓబీసీలు, రిటైర్డ్ ఉద్యోగులు సహా వివిధ నేపథ్యాలు కలిగిన వారు ఉన్నారు. అనేక మంది విద్యార్థులు ఉద్యోగం కోసం కాకుండా వ్యక్తిగత ఇష్టంతోనే ఈ కోర్సును చదువుతున్నారని తివారీ తెలిపారు. నూతన విద్యా విధానం-2020లో భాగంగా యూనివర్సిటీలలో హిందూ కోర్సులను ప్రవేశపెట్టారు. 'పురాతనమైన, శాశ్వతమైన భారతీయ విజ్ఞానాన్ని ముందుకు తీసికెళ్లే పేరుతో ఈ కోర్సులను ప్రవేశపెట్టామని వర్సిటీల అధికారులు చెబుతున్నారు. సంస్కృత విద్యా పండితుల సహకారంతో ఈ కోర్సులను రూపొందించారు. ప్రార్థనలు, పంచాంగ రచనా పద్ధతులు వంటి సబ్జెక్టులను సర్టిఫికెట్ కోర్సులో బోధిస్తారు. పురాతన వైదిక జ్యోతిష్యం, ఆధునిక శాస్త్రీయ కోణాలను మాస్టర్ డిగ్రీలో అభ్యసించ వచ్చు. గోరఖ్‌పూర్-లక్నో యూనివర్సిటీలో కూడా ఇలాంటి కర్మకాండ కోర్సులను ప్రవేశపెట్టారు. మరికొన్ని విశ్వవిద్యాలయాలు ఈ తరహా కోర్సులను ప్రారంభించే యోచనలో ఉన్నాయి. ఢిల్లీ యూనివర్సిటీ కొత్తగా 'హిందూ అధ్యయనాలు' పేరిట ఓ కోర్సును మొదలు పెట్టింది. నూతనంగా ఏర్పాటు చేసిన హిందూ అధ్యయనాల కేంద్రం పరిధిలో దీనిని ప్రారంభించింది. రాబోయే విద్యా సంవత్సరం నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరల్ స్థాయి కోర్సులు కూడా ప్రారంభం కాబోతున్నాయి. ఇలాంటి కోర్సులనే బనారస్ హిందూ యూనివర్సిటీ కూడా అందిస్తోంది.

కర్మకాండలు, జ్యోతిష్యంపై విద్యా బోధన



రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

కడప జిల్లా కేంద్రంగా ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో అండర్ 17 విభాగంలో ఉమ్మడి విజయనగరం జిల్లా జట్టుకు ప్రాధాన్యత వహించిన పార్వతీపురం మండలం డోకిశిలా గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రవీణ్ జట్టు బంగారు పతకం సాధించింది. జట్టులో విశేష ప్రతిభ కనబరిచిన ప్రవీణ్ కుమార్ ఆట తీరుకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు లభించాయి. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి ప్రవీణ్‌ను ప్రధాన ఉపాధ్యాయులు గోవిందరావు, పీడీ మంతెన వాసుదేవరావు, పిఇటి దుర్గాప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వయోజన దూరవిద్య కోర్సులు కొనసాగించండి

- ఎస్‌కెయు వద్ద విద్యార్థిసంఘాల ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, దానిని యథావిధిగా కొనసాగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వయోజన దూర విద్య కోర్సును కొనసాగించాలని, యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం ఎస్‌కెయు ఎడి బిల్డింగ్ ముందు ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, ఎఐఎస్‌ఎ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎఐఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య కుళ్లాయిస్వామి మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎంఎ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును మూసివేయడానికి రంగం సిద్ధం అయ్యిందన్నారు. గ్రామీణ పేద విద్యార్థులు ఉన్నత విద్యను అందించడంతోపాటు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత ఎస్‌కెయుకు ఉందన్నారు. ఇటీవల అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా యూనివర్సిటీ ప్రతిష్ట తగ్గుతోందన్నారు. ఒక్కొక్క విభాగాన్ని మూసి వేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఎంఎ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ మూసివేయాలని యూనివర్సిటీ అధికారులే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కోర్సులను పెంచాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేరనే సాకుతో కోర్సులు మూసివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి- విజయనగరం

గత ఏడాది జూన్ 24న నమోదైన పోక్సో కేసులో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం పెద్దసీది గ్రామానికి చెందిన ధర్మాన ప్రసాద్ అలియాస్ రుషికుమార్‌కు 20 ఏళ్ల జైలు, రూ. 20 వేలు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం మంగళవారం తీర్పు వెల్లడించిందని ఎస్‌పి ఎం.దీపిక తెలిపారు. నిందితుడు ప్రసాద్ బాలికపై లైంగిక నేరానికి పాల్పడడంతో విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో పోక్సో చట్టం యొక్క ప్రకారం కేసును దిశ మహిళా పిఎస్ ఎస్ఐ కెటిఆర్ లక్ష్మి కేసు నమోదు చేసారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్పీ తెలిపారు.

విజయనగర్ బయోటెక్‌లో ప్రమాదం

- ఇద్దరు కార్మికులకు గాయాలు
- పరామర్శించిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-పూసపాటిరేగ, విజయనగరం టౌన్

పూసపాటిరేగ మండలం కొప్పెర్ల గ్రామంలో గల విజయ నగరం బయోటెక్ పరిశ్రమలో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో చిన నడిపల్లి గ్రామానికి చెందిన బి.అప్పారావు (46), పెద నడిపల్లికి చెందిన ఇనకోటి హరి వెంకట కుమార్ (36) తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే యాజ మాన్యం నగరంలోని తిరుమల-మెడికవర్ ఆస్పత్రిలో చేర్పించింది. మొక్కజొన్న మెటీరియల్‌ను బయటకు తీస్తుండగా, వేడి పౌడర్ ఒక్కసారిగా చిమ్మడంతో కార్మికులపై పడి శరీరం కాలిపోయింది. ప్రస్తుతం వారు ఐసియులో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కార్మికులను పరామర్శించారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. యాజమాన్యం మెరుగైన వైద్యం అందించాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష

ప్రజాశక్తి- ఆనందపురం : ఒక హత్య కేసులో ఆనందపురం గ్రామానికి చెందిన బోద రామునాయుడుకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1500 జరిమానా విధిస్తూ నాలుగో అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.శ్రీహరి తీర్పునిచ్చారు. తీర్పు వివరాలను స్థానిక పోలీసులు మీడియాకు విడుదలచేశారు. 2012వ సంవత్సరంలో ఆనందపురంలో మీసాల సూర్యనారాయణ, మీసాల అప్పలనాయుడుకు బోద రామునాయుడుకు వివాదం తలెత్తింది. ఈ వివాదంలో మీసాల అప్పలనాయుడు, మీసాల సూర్యనారాయణపై బోద రామునాయుడు గొడ్డలితో దాడిచేశాడు. ఈ ఘటనలో మీసాల అప్పలనాయుడు మృతి చెందాడు. దీనిపై ఆనందపురం పోలీసులు విచారణ అనంతరం కేసు కట్టారు. కోర్టు విచారణలో సదరు వ్యక్తి పాత పగతో హత్య చేసినట్లు రుజువు కావడంతో బోద రామునాయుడుకు పై విధంగా శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.

స్వాధీనత ప్రకటన (రూల్-8(1) (స్థిరాస్తుల వివరములు)

ఇందుమూలంగా **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన)** యొక్క అధీకృత అధికారి వారి నమోదిత కార్యాలయము: "త్రిసూల్", సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల **యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు అందలి సెక్షన్ 13(12) తో కలిపి చదవబడే ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ తెలియజేసిన ఋణగ్రహీతలను బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

1) అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : **1) మెస్సర్స్ లక్ష్మీ వెంకట శ్రీనివాస కాటన్ ట్రేడింగ్ కంపెనీ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ ఈగ కోటేశ్వర రావు,** డి.నెం. 82-1బి1, 82-ఎబి-3, విజయ చైతన్య ఎంటర్‌ప్రైజెస్, ధూళిపాల్ల గ్రామం, సత్తెనపల్లి మండలం, గుంటూరు జిల్లా-522412. మరియు : **మెస్సర్స్ లక్ష్మీ వెంకట శ్రీనివాస కాటన్ ట్రేడింగ్ కంపెనీ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ ఈగ కోటేశ్వర రావు,** # 6-8, మాచవరం మండలం, మెయిన్ రోడ్డు, మోర్జంపాడు, గుంటూరు జిల్లా-522435. **2) శ్రీ ఈగ కోటేశ్వర రావు, తండ్రి. వెంకట సత్యనారాయణ,** # 6-8, మోర్జంపాడు, మాచవరం, గుంటూరు జిల్లా-522413. **3) శ్రీ ఈగ సుబ్బారావు, తండ్రి. ఈగ వెంకట సత్యనారాయణ,** # 3-23, మోర్జంపాడు, ఆకురాజుపల్లి, గుంటూరు జిల్లా-522315. **4) శ్రీ ఈగ నరసింహా రావు, తండ్రి. ఈగ సత్యనారాయణ,** # 9-451, మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413.
అకౌంట్ నెం. : **921030040961690,** డిమాండ్ నోటీసు తేదీ : **07.06.2023,** స్వాధీనం నోటీసు తేదీ : **04.10.2023**
బకాయి మొత్తం : **రూ.61,17,531/- (అక్షరాల అరవై ఒక్క లక్షల పదిహేడు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)** ఒప్పంద రేటుపై భవిష్యత్తు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైనవి. వాటిపై ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించాలని అన్నారు.
షెడ్యూల్ ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ గ్రామ పంచాయితీ, పిడుగురాళ్ళ గ్రామం, డి.నెం.196 వద్ద గల విస్తీర్ణం ఎకరా 5.84 సెంట్లులోని నివాసయోగ్యమైన ఆస్తి మరియు 157½ చ॥గ॥లు విస్తీర్ణంలోని ఆర్.సి.సి. రూఫ్ నివాసయోగ్యమైన భవనం నిర్మాణంతో గల **శ్రీ ఈగ సుబ్బారావు & శ్రీ ఈగ నరసింహారావు గారి పేరున ఉన్న అమ్మకం దస్తావేజు నెం. 2832/1992, తేది.21.10.1992, పిడుగురాళ్ళ యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం హద్దులు : తూర్పు** : మోటమర్రి పుల్లారావు గారికి చెందిన ఇల్లు - 140 లింకులు, **దక్షిణం** : 20 లింకుల వెడల్పు బజార్ - 23 లింకులు, **పడమర** : వల్లంబొట్ల సీతారామయ్య పంతులు గారికి చెందిన ఆస్తి - 142 1/3 లింకులు, **ఉత్తరం** : ఎస్. నాగేశ్వర రావు గారికి చెందిన ఆస్తి - 23 లింకులు.
ఈ హద్దుల యందు విస్తీర్ణం 152½ చ॥గ॥లులోని ఆర్.సి.సి. రూఫ్ నివాసయోగ్యమైన భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్ నందు బిల్టప్ ఏరియా 654 చ॥అ॥లుతో గల అన్ని ఇప్పటికే ఉన్న నిర్మాణాలుతో కలదు.

2) అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : **1) శ్రీ వీరాంజనేయ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ బి. సురేష్, C/o. బొడ్డు సురేష్,** డి.నెం.3/142/5, కెఆర్‌కె బిల్డింగ్ కాంప్లెక్స్, బ్రాహ్మణ వీధి, గురజాల, గుంటూరు జిల్లా-522415. **2) శ్రీ బొడ్డు సురేష్, తండ్రి. బి. నరసింహా రావు,** డి.నెం.4/171, SBI దగ్గర, గురజాల గ్రామం & మండలం, గుంటూరు జిల్లా-522415. **3) శ్రీమతి బొడ్డు కోటేశ్వరమ్మ, భర్త. బి. నరసింహా రావు,** డి.నెం.4/171, SBI దగ్గర, గురజాల గ్రామం & మండలం, గుంటూరు జిల్లా-522415.
అకౌంట్ నెంలు. : **918030106561154 & 920060050745385,** డిమాండ్ నోటీసు తేదీ : **15.06.2023,** స్వాధీనం నోటీసు తేదీ : **04.10.2023**
బకాయి మొత్తం : **రూ.16,64,210/- (అక్షరాల పదహారు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల పది రూపాయలు మాత్రమే)** ఒప్పంద రేటుపై భవిష్యత్తు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైనవి. వాటిపై ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించాలని అన్నారు.
షెడ్యూల్ ఆస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్-జిల్లా, గురజాల మండలం, గురజాల మండలం, గురజాల గ్రామ పంచాయితీ ఏరియా, గురజాల గ్రామం, బ్లాక్ నెం.14, డి.నెం.782/4-1, 782/4-2, 782/5 & 789/3 వద్ద గల ఆస్తి. హద్దులు : **తూర్పు** : గురజాల నుండి కారంపూడి ఆర్ & బి రోడ్డు, **దక్షిణం** : జె.ఎ వెంకటేశ్వర రావు ఇతరులకు చెందిన ఇల్లు, **పడమర** : జి. రవీంద్ర రెడ్డి గారికి చెందిన స్థలం, **ఉత్తరం** : ఎల్.ఎ.ఎల్. కామేశ్వరి గారికి చెందిన ఆస్తి.
ఈ హద్దుల యందు మొత్తం విస్తీర్ణం 1619.46 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటాతో ఉన్న 35 చ॥గ॥లులోని స్థలం. షెడ్యూల్-బి : ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లుతో గల **"సాయి నివాస్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక ఫ్లాట్ నెం.106 (కామన్ ఏరియా మరియు మధ్య స్థాయి కార్ పార్కింగ్ ఏరియాలతో కలదు) మరియు అన్ని ఉపయోగాలు మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్ ఉపయోగాలు మొ॥వితో ఉన్న **శ్రీమతి బి. కోటేశ్వరమ్మ గారి పేరున ఉన్న అమ్మకం దస్తావేజు నెం.1071/2013, తేది.22.03.2013, గురజాల యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై & లిఫ్ట్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.105 & 106 కు మధ్యన ఉన్న కామన్ కారిడార్, **పడమర** : ఫ్లాట్ నెం.106 & 108 కు మధ్యన ఉన్న ఓపెన్ టు స్కై **ఉత్తరం** : సాయి నివాస్ యొక్క ఓపెన్ ఏరియా.

పైన తెలియజేయబడిన నోటీసు నందు బకాయి మొత్తములను డిమాండ్ నోటీసులు స్వీకరించిన 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా కోరినారు. అయినప్పటికినీ సదరు నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లింపులో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు తమకు పై చట్టం యొక్క 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8తో కలిపి చదవబడే ప్రకారం తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ పైన చెప్పబడిన తేదీలలో సదరు ఆస్తులను స్వాధీనత చేసికొని ఉన్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలను హెచ్చరించడమైనది. సాధారణ ప్రజానీకము మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు ఈ నోటీసు ద్వారా చేయు హెచ్చరిక ఏమనగా పైన చెప్పబడిన ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదు, అట్లు జరపబడిన ఎడల అట్టి లావాదేవీలు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, వారి యొక్క పైన చెప్పబడిన నోటీసు నందు బకాయి మొత్తములు మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి ఛార్జ్‌కి లోబడి ఉండును.

సదరు పై సర్ఫేసి 2002 చట్టం యొక్క సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ 8 లో గల నిబంధనలకు లోబడి ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకొనుటకు శ్రమించు కాలపరిమితిని దయచేసి గమనించవలసినదిగా కోరడమైనది.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా వారి బకాయి మొత్తములు మరియు ఇతర అన్ని కాస్ట్స్, ఛార్జీలు మరియు వారిచే చేయబడిన ఖర్చులుతో కలిపి చెల్లించిన ఎడల లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు లేదా టెండర్లు బహిరంగ లేదా ప్రైవేటు వారి నుండి స్వీకరించిన, ట్రీటీ, లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు ముందుగానే పూర్తిగా చెల్లించవలెను.

1) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ హామీ ఆస్తులు లీజు ద్వారా, అసైన్‌మెంటు లేదా విక్రయం ద్వారా బదిలీ చేయబడదు; మరియు

2) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఈ ఆస్తుల విక్రయం వంటి ఏదేని చర్యలు తీసుకొనుటకు తగినంత ముందుగానే వారి బకాయి మొత్తములు ఈ సబ్-సెక్షన్ క్రింద పూర్తిగా చెల్లించినచో వారిచే బదిలీ లేదా లీజు లేదా ఆస్తుల విక్రయం వంటి తదుపరి తీసికొనబడవు.

తేది : 09.10.2023 ప్రదేశము : నెల్లూరు — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) CIN : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్క పేరు	సెక్షన్ 13(2) యొక్క నోటీసు తేది	సెక్షన్ 13(2) యొక్క నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి యొక్క చిరునామా
1	38089696	ఆస్తి పై రుణం	1. గంగిరెడ్డి హర్ష మణికంఠేశ్వర్, 2. సింగంశెట్టి పూజారాణి	16.09.2023	INR 29,69,592.31/-	ఆంధ్రప్రదేశ్-521225, కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం రిజిస్ట్రార్, గొల్లపూడి గ్రామం డిఓ పంచాయితీ యొక్క ఆర్.ఎస్.నం.558లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఫ్లాట్ నం.308ఎ, 2వ అంతస్తు, ఎ-బ్లాక్, "సాయి దుర్గా ఎన్‌క్లేవ్" డో.నం.4-134/7ఎ-308, ఫ్లాట్ ప్లింత్ ఏరియా 944 చ.అ.లు., కామన్ ఏరియా 236 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా 150 చ.అ.లు. విస్తీర్ణం 40 చ.గ.లు. (33.44 చ.మీ.లు.) అవిభక్త వాటా మొత్తం పరిధి 4699.04 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.
2	9971622 10459215 11766421 & 30532124	హోం ఫైనాన్స్ హెచ్ఎల్	1. ముత్యాల అజయ్‌కుమార్, 2. ముత్యాల కనకదుర్గా	28.12.2022	INR 31,77,675.35/-	ఆంధ్రప్రదేశ్-521137, విజయవాడ కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం డిఓ పంచాయితీ యొక్క ఆర్.ఎస్.నం.105/7 ప్లాట్ నం.9,10,11 లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఫ్లాట్ అందులో "శ్రీ సాయి మిత్ర టవర్స్" లో సైట్ అవిభక్త వాటా మొత్తం విస్తీర్ణం 791.41 చ.గ.లు. రెండవ అంతస్తులో బేరింగ్ ఫ్లాట్ నం.302 విస్తీర్ణం 47.52 చ.గ.లు. తో ప్లింత్ ఏరియా 932 చ.అ.లు., కామన్ ఏరియా 315 చ.అ.లు. పార్కింగ్ ఏరియా 120 చ.అ.లు. మరియు ఉన్న సైట్ హద్దులు : సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నం.12, దక్షిణం: కళ్యాణపు వెంకటేశ్వరరావు ఆస్తి, తూర్పు: 33 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర: కళ్యాణపు వెంకటేశ్వరరావు ఆస్తి. ఫ్లాట్ నం.302 సరిహద్దులు : ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లకేస్ మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై
3	44660590	ఆస్తి పై రుణం	1. నల్లూరి తులసి, 2. వెంకటేశ్వరరావు గోడి	20.09.2023	INR 37,62,916.44/-	ఆంధ్రప్రదేశ్-520015, కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ గ్రామం పోర్షన్ యొక్క ఆర్.ఎస్.నం.59/1బి, 59/1సి, 59/1డి, 59/1ఇ, 59/1ఎఫ్, ప్లాట్ నం.6, డో.నం.43-106/1-53/ఎ లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ "విజయ దుర్గా రెసిడెన్సీ" యొక్క మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.401 తో ప్లింత్ ఏరియా 931 చ.అ.లు. కామన్ ఏరియా 233 చ.అ.లు., కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు. విస్తీర్ణం 41.066 చ.గ.లు. (34.33 చ.మీ.లు.) సైట్ అవిభక్త వాటా మొత్తం విస్తీర్ణం 410.066 చ.గ.లు. (343.36 చ.మీ.లు.) తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. మరియు హద్దులు : ఫ్లాట్ సరిహద్దులు : విజయదుర్గా హైట్స్ మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.401 : తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లకేస్ లిఫ్ట్ మరియు కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై. ఫ్లాట్ మొత్తం సరిహద్దులు : తూర్పు: 33 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర: 20 అ.లు. వెడల్పు రోడ్డు, ఉత్తరం: యజమాని సైట్ మిగిలిన ఆస్తి, దక్షిణం: ప్లాట్ నం.5

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) కు బకాయిలను చెల్లించవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒక వేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైనచో దిగువ సంతకాదారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)

తేది: 10.10.2023
ప్రదేశం: విజయవాడ

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

Protium

(గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)

నిర్లోన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే కార్యాలయం, కామ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063.

పబ్లిక్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క నోటీసు 13(2) క్రింద ప్రత్యామ్నాయ సర్వీస్

దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ గా పేర్కొనబడినది మరియు అంతకు ముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ (ప్రైవేట్ లిమిటెడ్ .), వారి రుణ క్రెడిట్ సదుపాయం ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌బిఎఫ్‌సి పుస్తకాలలో నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడింది. ఆ తర్వాత, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న సంబంధిత రుణగ్రహీతల చివరి చిరునామాలపై ఎన్‌బిఎఫ్‌సి డిమాండ్ నోటీసులను జారీ చేసింది. వారి నుండి పేర్కొన్న నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత డిమాండ్ నోటీసు/లలో పేర్కొన్న మొత్తాలను క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం, దిగువ పేర్కొన్న మొత్తం మరియు యాదృచ్ఛిక ఖర్చులపై కాంట్రాక్టు రేటులో తదుపరి వడ్డీతో పాటుగా చెల్లించాలి. ఖర్చు, ఛార్జీలు మొదలైన వాటిని తిరిగి చెల్లించమని కోరడమైనది. అయితే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సర్ఫేసీ రూల్స్) యొక్క రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా కూడా సర్వీస్ చేయడం జరుగుతుందని తెలుపడమైనది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	లోన్ ఎకౌంట్ నం.	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	క్రింది తేది నాటికి మొత్తం బకాయిలు (ఐఎన్‌ఆర్)	సెక్యూర్డ్ అసెట్స్/తనఖా ఆస్తుల వివరణ
సరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), 2. వట్టికుటి సైదారావు, 3. సందీప వట్టికుటి, 4. సరవణ్ స్పైసెస్ (సహ రుణగ్రహీత), 26/8/87, శ్రీ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, మస్తాన్ దర్గా వెనుక వైపు, ఫ్లాట్ నం.2బి, నగరం పాలెం, గుంటూరు- 522 004. ఇక్కడ కూడా : ఓపెన్ స్థలం విస్తీర్ణం ఎసి. 0.40 సెంట్లు., ఆర్.ఎస్.నం.557.బి, సర్వే నం.557/బి1, ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947, పెదకురపాడు గ్రామం, గ్రామ పంచాయతీ పెద్దకురపాడు మండలం, ఎస్.ఆర్.ఓ.పెద్దకురపాడు, గుంటూరు	GS032 LAP 736127	08th Sept 2023	12th Sept 2023	08 సెప్టెంబర్, 2023 నాటికి రూ.2,09,75,075.74/- (రెండు కోట్ల తొమ్మిది లక్షల డెభై ఐదు వేల డెభై ఐదు రూపాయల డెభై నాలుగు పైసలు మాత్రమే)	గుంటూరు, పెద్దకురపాడు ఎస్ఆర్ఓ పరిధి మరియు పెద్దకురపాడు మండలం, పెద్దకురపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.557.బి లో కవర్‌చేయబడిన ఓపెన్ స్థలం విస్తీర్ణం ఎసి. 0.40 సెంట్లు. లేదా 1936 చ.గ.లు. ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ స్థలం రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రత్యామ్నాయ సర్వే నం.557/బి1, పాత పట్టా నం.4947, తేది 20.04.2018న వ్యవసాయ భూమి నుండి వ్యవసాయేతర భూమిగా మార్చబడిన వైడ్ అప్లికేషన్ నం.ఎన్ఎల్‌సిఆర్ 11800014769 మరియు హద్దులు : తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు, దక్షిణం: సర్కార్ కందవ డొంక రోడ్డు, పడమర: జవ్వాజి శ్రీహాతి రావు కు చెందిన స్థలం, ఉత్తరం: షా రమేష్ కుమార్ జైన్ కు చెందిన స్థలం.

ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మాకు చెల్లించవలసిందిగా ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతను మేము ఇందుమూలంగా పిలుస్తున్నాము, జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న బకాయి మొత్తం తో కలిపి దానిపై తదుపరి వడ్డీ, ప్లస్ ఖర్చు, ఛార్జీలు, దానిపై ఖర్చులు మొదలైనవి. మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైతే, వర్తించే రూల్స్ మరియు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద పైన పేర్కొన్న స్థిరాస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌కు వ్యతిరేకంగా విక్రయించడానికి స్వాధీనం చేసుకోడానికి మాకు స్వేచ్ఛ ఉంది మరియు మీ స్వంత ఖర్చు మరియు పర్యవసానాల వద్ద చెప్పబడిన రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధుల నష్టపరిహారంలో పూర్తిగా సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.
దయచేసి గమనించండి, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంకు యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సురక్షితమైన ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయడం మీ అందరికి నిషేధించబడింది. మీరు పేర్కొన్న సెక్షన్ యొక్క ఏదైనా ఉల్లంఘన సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 29 మరియు లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల క్రింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయాలి.
దయచేసి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) ప్రకారం, ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ అని పిలువబడింది) బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు గతంలో తెలిసిన ఖర్చులతో కలిపి ప్రోటియం (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ అని పిలువబడింది) ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ అని పిలువబడింది) కు టెండర్ చేయబడింది. అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా, ప్రోటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా సురక్షితమైన ఆస్తి విక్రయించబడదు లేదా బదిలీ చేయబడదు, మరియు ఆ సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి ప్రోటియం (గతంలో గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ అని పిలువబడింది) ద్వారా తదుపరి చర్యలు తీసుకోబడదు.

తేది: 10.10.2023 — సం/-
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్, తరఫున అధీకృత అధికారి

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK

శాఖ చిరునామా: నాలుగవ అంతస్తు, ఎమ్ఎస్ఆర్ బ్లాక్, కృష్ణా సఫైరే, హైటెక్ సిటి రోడ్డు, మాధాపూర్, హైదరాబాద్-500 081.
టెల్: 040-64807999, CIN: L65920MH1994PLC080618, వెబ్ సైట్: www.hdfcbank.com

స్వాధీనత ప్రకటన

ఏదైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తో సమ్మిళితమైంది తేది 17 మార్చి 2023 గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి-ముంబై వైడ్ ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన విలీనం పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా సమ్మిళితమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి/లు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను చెల్లింపు మరియు/లేదా రాబట్టుకునే తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేదీ నుండి 60రోజుల్లోగా సదరు నోటీసులలో తెలిపిన విధంగా వర్తింపబడే రేటు వంతున ఆపై వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుచున్నారు.

క్ర. సం	రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల) పేరు	బకాయిల చెల్లింపులు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ ఆస్తి(ల) యొక్క వివరణ
1	శ్రీ. శ్రీనివాస అబ్బరాజు (రుణగ్రహీత) శ్రీ. ఆదిత్య పవన్ కుమార్ వి వి ఎన్ (హామీదారుడు)	30-నవంబర్-2019 నాటికి బకాయి రూ. 7,19,452/- (ఏడు లక్షల పంతొమ్మిది వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	07-JAN-2020	07-అక్టోబర్-2023 (లాంఛనప్రాయ స్వాధీనత)	రంగా రెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎమ్‌సి ఉప్పల్ సర్కిల్ క్రింద రామాంతపూర్, శ్రీనివాసపురం కాలనీ, బ్లాక్ నం.14 వద్ద ఉన్న "సాయి కృపా అపార్ట్‌మెంట్స్" యొక్క బేరింగ్ మున్సిపల్ హౌస్ నం.3-14-8/బి/జి1 గ్రౌండ్ ఫ్లోర్ లో మొత్తం ఆ రెసిడెన్షియల్ పోర్షన్ నం.జి1 కలిగి ఉన్న ప్లింత్ ఏరియా 460 చ.మీ.లు తో పాటు కామన్ ఏరియా తో సహా సర్వే నం.203 లో ప్లాట్ నం.22 భాగాల మీద నిర్మించబడిన స్థలం అవిభక్త వాటా కొలిచే 21.62 చ.గ.లు లేదా 18.07 చ.మీ.లు, బయట స్థలం మొత్తం కొలిచే 444.44 చ.గ.లు, మరియు హద్దులు: ఉత్తరం: ఎంట్రెన్స్ మరియు పార్కింగ్, దక్షిణం: పోర్షన్ నం.జి3, తూర్పు: మెట్లకేస్, పడమర: సాధారణ రహదారి.

చెల్లింపు తేది మరియు/ లేదా రాబట్టుకునే తేదీవరకు వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి.
అయితే, బకాయి మొత్తాలు తిరిగి చెల్లించుటలో ఇందులో పైన రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తిని పైన తెలిపిన తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకించి రుణగ్రహీత/చట్టబద్ధ వారసుడు/లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.
పై సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించరాదనియూ, సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో జరిపే ఏవేని లావాదేవీలు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క తనఖాకు లోబడివుంటాయని ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు పొందుపరచబడినాయి.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 09-అక్టోబర్-2023
నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోవెర్ పరెల్ (పడమర), ముంబాయి-400013
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరుపున సం/- అధీకృత అధికారి

Home First Finance Company India Limited,

homefirst — We'll take you home

CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 18003008425 Email ID: loanfirst@homefirstindia.com

DEMAND NOTICE U/s 13(2)

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **03.10.2023**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **03-10-2023**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర సం.	ఖాతా, రుణగ్రహీత(లు)& హామీదారు(ల) పేరు మరియు చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయబడు సెక్యూరిటీ యొక్క వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1.	మోటూరి అదృష్టం, మోటూరి శ్రీకాంత్	హౌ.నం.824/57, డో.నం.11-371, మూల్యాంకనం నం.2148, బ్లాక్ నం.11, కొల్లిపర జిపి మరియు గ్రామం, కొల్లిపర మండలం, సబ్-డివ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522304	1,110,889
2.	దుంగ గంగమ్మ, దుంగ కిషోర్	ఫ్లాట్ నం.బి5-310, వసంత విహార్, పాత ఎస్.నం.197/1, కొత్త ఎస్.నం.197/2ఎ, వార్డ్ నం.1, బ్లాక్ నం.1, తూర్పు వైపు విశాఖ నుండి అరుకు రోడ్డు, జి.ఎస్.ఎన్.రాజు నగర్. కొత్తవలస గ్రామ పంచాయతీ మరియు మండలం, విజయనగరం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-535183	1,362,294

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోథికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: గుంటూరు మరియు వైజాగ్ — సం/- అధీకృత అధికారి,
తేది: 10-10-2023 — హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Bank — **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	సెక్యూర్డ్ అసెట్స్ ఆస్తి చిరునామా/అమలు చేయబడిన అసెట్	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	చింత రాంబాబు/చింత భవాని/ **LBGTR00005710674/** దక్షిణం వైపు కొత్త డో.నం.70-9-1349 వద్ద, డో.నం.1171, ఎల్‌పిడి కాలనీ, 6వ లైన్, పొన్నూరు రోడ్డు, ఎల్‌పిడి కాలనీ మెయిన్ రోడ్డు, పొన్నూరు రోడ్డు, గుంటూరు-522017	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కవర్‌చేయబడిన దక్షిణం వైపు కొత్త డో.నం.70-9-1349, డో.నం.1171, ఎల్‌పిడి కాలనీ, 6వ లైన్, పొన్నూరు రోడ్డు, ఎల్‌పిడి కాలనీ మెయిన్ రోడ్డు, పొన్నూరు రోడ్డు, గుంటూరు-522017, గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లో కలుపబడని ఆ ఐ.పి.డి. లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.1171 మింజుమలె నం.21 పట్టా 9-04 సెంట్లు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సిటీ ప్లానర్స్ రిసర్వే టిఎస్ఎ నం.6302/2020-21/జి1, ఎఫ్ఎల్ఆర్ నం.1061/2020 ఎండోర్స్‌మెంట్ డో.నం.1171/1 మరుఇయు క్రింది విధమైన హద్దులు : (కొలిచే ఏరియా తో కలిపి అన్నీ సౌలభ్య హక్కులు. స్వాధీనం చేసుకోబడిన మరియు విక్రయించినఈ సరిహద్దుల ఖాళీ స్టోరేజ్ స్పేస్ పరిధిలో 151 చ.గ.లు. లేదా 126.25 చ.మీ.లు. ఉత్తరం: పమిడి కృష్ణారావు స్థలం సరిహద్దు 50.9 అ.లు., దక్షిణం: పమిడి కృష్ణారావు స్థలం సరిహద్దు 50.3 అ.లు. తూర్పు: 25 అ.లు. వెడల్పు రోడ్డు 27 అ.లు., పడమర: కొల్లా సరస్వతి ఆస్తి సరిహద్దు 27 అ.లు.	17.08.2023 Rs. 33,10, 586.00/-	06-05-2023
2.	రాజశేఖర్ బందం/వాహిని దేవి బందం/**LBGTR00002047599/ LBGTR00005076952**/ఫ్లాట్ నం.103, గ్రౌండ్ ఫ్లోర్ డో.నం.214/ఎ, టి.ఎస్.9/1 డో.నం.8-6-1, 8-6-2, మూల్యాంకనం నం.16495, బొమ్మరిల్లు నెహ్రూ నగర్, పాత వార్డు నం.5, కొత్త వార్డు నం.7, బ్లాక్ నం.1 5వ లైన్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు-522001.	గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, 5వ లైన్, నెహ్రూ నగర్, గుంటూరు సిటీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ పట్టా నం.173, డో.నం.214/ఎ, ఎసి. 5-54 సెంట్లు. మరియు మున్సిపల్ పాత వార్డు నం.5, కొత్త వార్డు నం.7, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.9/1, ఎసి. 2-20473 చ.అ.లు. తో "బొమ్మరిల్లు నెహ్రూ నగర్" గా మున్సిపల్ డో.నం.లు. 8-6-1 మరియు 8-6-2 మరియు మూల్యాంకనం నం.16495 మరియు 16496 ఉన్న హద్దులు : తూర్పు: అలపర్తి రాఘవయ్య1 కు చెందిన ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: వై.శ్రీరాములు ఎజి. కి చెందిన ఆస్తి, పడమర: వై.శ్రీరాములు ఎజి. కి చెందిన ఆస్తి, తూర్పు: వై.శ్రీరాములు ఎజికి చెందిన ఆస్తి, ఉత్తరం: వై.శ్రీరాములుకు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల సైట్ పరిధిలో 1492.73 చ.గ.లు. లేదా 1248.12 చ.మీ.లు. తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు సౌలభ్య హక్కులు. ఉపకరణాల షెడ్యూల్-బి అవిభక్త మరియు పేర్కొనబడని కొలతలు 39 చ.గ.లు. లేదా 32.61 చ.మీ.లు. మరియు పైన పేర్కొన్న సైట్ వాటా కొరకు మొత్తం నిర్మాణంలో నిర్మించబడిన "బొమ్మరిల్లు నెహ్రూ నగర్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న సెమీ ఫినిష్డ్ రెండు బెడ్‌రూముల ఫ్లాట్ బేరింగ్ నం.103, తో ప్లింత్ ఏరియా 1200 చ.అ.లు. (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ఉన్న హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: కామన్ కారిడార్, పడమర: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.102 మధ్య ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, "బొమ్మరిల్లు నెహ్రూనగర్" పేర్కొన్న అంతస్తుల స్టిల్ట్ పైన అనగా.. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఈ సరిహద్దుల ఒక ఫ్లాట్ నం.103 మరియు అన్నీ సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలు మొదలైనవాటితో పాటు మరియు స్టిల్ట్ అంతస్తు పార్కింగ్ ఏరియాలో ఒక కార్ పార్కింగ్‌కు కేటాయించబడింది.	08/08/2023 Rs. 16,25, 621.00/-	06-04-2023

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 10 అక్టోబర్, 2023 — అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

నవంబరు 7న ప్రజారక్షణ భేరి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సీతంపేట, ఆదోని, మందస నుండి మూడు జాతాలు ప్రారంభం

ఆదివాసుల భూములు లాగేసుకుంటున్న ప్రభుత్వాలు

దెబ్బతింటున్న కార్మికులు, రైతులు, రాయలసీమలో కరువు ప్రమాదం

కృష్ణాజలాల విషయంలో బిజెపికి దాసోహం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యాన నవంబరు 7న విజయవాడలో ప్రజా రక్షణ భేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం విజయవాడలోని ఎంబివికెలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవితో కలిసి ఆయన రక్షణ భేరి లోగో ఆవిష్కరించారు. ఈ నెల 19వ తేదీన ప్రజాప్రణాళిక విడుదల చేయనున్నామని, ప్రజారక్షణ భేరికి ముందు రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుండి జాతాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మొదటి జాతా అక్టోబరు 21న పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట నుండి, మరో జాతా అక్టోబరు 22వ తేదీన కర్నూలు జిల్లా ఆదోని నుండి, అక్టోబరు 26న శ్రీకాకుళం జిల్లా మందస నుండి మూడవ జాతా ప్రారంభమవుతాయని తెలిపారు. సీతంపేటలో బయలుదేరే యాత్ర పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, అరకువ్యాలీ, రంపచోడవరం, పోలవరం, ఏలూరు మీదుగా నవంబరు 1వ తేదీన విజయవాడ చేరుకుంటుందని తెలిపారు. మందస నుండి బయలుదేరే జాతా శ్రీకాకుళం, విజయగనరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, నరసాపురం, భీమవరం, మచిలీపట్నం మీదుగా నవంబరు 3న విజయవాడ వస్తుందని తెలిపారు. ఆదోనిలో బయలుదేరే జాతా కర్నూలు, నంద్యాల, కడప, గుత్తి, అనంతపురం, హిందూపురం, మదనపల్లి, చిత్తూరు, తిరుపతి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, నరసరావుపేట, పర్చూరు, గుంటూరు మీదుగా నవంబరు 2వ తేదీన విజయవాడకు వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయం, ప్రజలపైరాష్ట్ర ప్రభుత్వం మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ డిమాండ్లపై జాతాల్లో దారిపొడవునా ప్రజల్లో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు లౌకిక ప్రజాస్వామ్యశక్తులను కూడగడుతుందని తెలిపారు. ముగింపుగా విజయవాడలో జరిగే సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే అన్ని జిల్లాల్లోనూ వివిధ అంశాలపై సిపిఎం ఆధ్వర్యాన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అదానీతో చర్చలు బహిర్గతం చేయండి

స్పెషల్ డిఎస్‌సి లేదని, విద్యావాలంటీర్ల పరిస్థితి గాల్లో దీపంలా ఉందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో భూములను మోడీ, అదానీ, జగన్‌త్రయం లాక్కునేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనిలో భాగంగానే ఇటీవల అదానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిశారని, కానీ ఒప్పందాలు ఏమిటో ఇంతవరకు ప్రజలకు బహిర్గతం చేయడం లేదని తెలిపారు. దేశాన్నీ లూటీ చేసి ప్రపంచ కుబేరుడుగా మారిన అదానీతో చర్చల వివరాలు వెల్లడించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. రహస్యం ఎందుకు ? దాపరికం ఏమిటని ప్రశ్నించారు. పంప్డ్ స్టోరేజ్ పేరుతో భూములు, ఖరీదైన మైనింగ్, బీచ్‌శాండ్ ఖనిజాలను కూడా అదానీకి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం సహించరాని విషయమని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులను పరిరక్షించడం ధ్యేయంగా సిపిఎం యాత్ర చేస్తోందని తెలిపారు. గోదావరి కింద సరిగా నీరు ఇవ్వడం లేదని, వర్షాలు లేవని, ఉత్పత్తి దెబ్బతింటోందని, పనులు లేవని, కార్మికులకు కనీస చట్టాలు అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వాల తీరుతో ఆయా ప్రాంతాల్లో కార్మికులు, రైతులు దెబ్బతినిపోతున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో కృపమ్మ అనే ఆశా వర్కర్ అధికారుల వేధింపులు, తీవ్ర పని ఒత్తిడితో చనిపోయిందని తెలిపారు. వారికి నెలకు రూ.10 వేల జీతం ఇస్తున్నారని, వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని తెలిపారు. అడిగితే యూనియన్ నాయకులను అరెస్టు చేసి వేధిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు ఉద్యోగులు చనిపోతే రూ.25 లక్షలు ఇస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా అచ్యుతాపురం, పరవాడలో గార్మెంట్ రంగంలో మహిళలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని తెలిపారు. వారికి సంక్షేమ చట్టాలు ఏమీ అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వాలకు మహిళల ఉసురు తగులుతుందని అన్నారు. కార్మికులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

సీమకు కరువు ప్రమాదం

రాయలసీమలో కరువు ప్రమాదం ఉందని తెలిపారు. కృష్ణాజలాలను పున: పంపిణీ సమీక్ష చేయాలనే కేంద్రం నిర్ణయంతో ఈ ప్రాంతానికి అసలు నీరే అందని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, జిఎన్‌ఎస్‌ఎస్, కెసి కెనాల్‌కు నీరు అందదని తెలిపారు. అప్పర్ భద్ర కడుతుంటే రాష్ట్రం కనీసం ప్రశ్నించడం లేదని, దీనివల్ల రాయలసీమ ప్రాంతం ప్రమాదంలో పడుతుందని తెలిపారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ కోల్పోయామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు లక్షకోట్లతో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. బిజెపి రాష్ట్రానికి పదేపదే ద్రోహం చేస్తోందని, అయినా ప్రభుత్వం ప్రశ్నించడం లేదని తెలిపారు. కృష్ణాజలాల విషయంలో రెండు రాష్ట్రాలు సమీక్షించాలని కోరితే చేయాలని కానీ తెలంగాణాలో ఎన్నికల లబ్ధికోసం పున:సమీక్ష చేయాలని నిర్ణయించడం రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని తెలిపారు. ఇప్పటికే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై కోర్టులో విచారణ జరుగుతోందని తెలిపారు. ఢిల్లీ వెళ్లి అక్కడ కూర్చుని రాష్ట్రానికి న్యాయాన్ని సాధించాల్సిన ముఖ్యమంత్రి ఆపని చేయడం లేదని అన్నారు. నదీ జలాలు పున:పంపిణీ జరిగితే పెండింగ్ ప్రాజెక్టులకు, రాయలసీమకు, కృష్ణాడెల్టాకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రాయకీయ ప్రయోజనాల కోసం ఆడుతున్న కపట నాటకాలవల్ల రాష్ట్రానికి, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ మాట్లాడుతూ బిజెపి అన్యాయం చేస్తున్నా వైసిపి ప్రభుత్వంగానీ, తెలుగుదేశం, జనసేన మాట్లాడటం లేదని అన్నారు. ప్రత్యేక హోదా, రైల్వే, రాజధాని, కడపస్టీలుప్లాంటు, వెనుకబడిన ప్రాంతాల విషయం బిజెపి స్పందించకపోయినా ప్రధాన పార్టీలు దానికాళ్ల చుట్టూ తిరుగుతున్నాయని తెలిపారు. కర్ణాటకలో ఎగువభద్ర నిధులు ఇచ్చారని, తెలంగాణాలో ఎన్నికలు ఉన్నాయని కృష్ణాజలాల అంశాన్ని ముందుకు తెచ్చారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో ప్రజలు వలసలు పోతున్నారని, రాయలసీమలోతాగునీటి కొరత కూడా ఏర్పడే ప్రమాదం ముంచుకు వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్య పరిచేందుకు సిపిఎం కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధంపై వెనక్కు వెళ్లడంతోపాటు ఆదాయాన్ని పెంచుకునేందుకు టార్గెట్లు పెంచుతున్నారని తెలిపారు. కేంద్రం ప్రకటించిన మహిళా రిజర్వేషన్ అమలు జరగడం ఇష్టంలేకే వెంటనే అమలు చేయకుండా 2029 ఎన్నికల తరువాత తీసుకొచ్చేలా నిర్ణయం చేశారని తెలిపారు. మహిళలపై దాడులు, దూషణలు, వ్యక్తిత్వ హననం జరుగుతున్నాయని తెలిపారు. అధికార పార్టీ నాయకుల విషయంలో ఒకవిధంగా, ఇతర పార్టీల నాయకుల విషయంలో మరో విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అక్క చెల్లెళ్లకు న్యాయం చేస్తున్నామని చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు ఇతర స్థితిగతులపై అధ్యయనానికి ఒక కమిటీ వేయాలని అన్నారు.

పని ఒత్తిడితో సర్వేయర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - గణపవరం (పశ్చిమగోదావరి జిల్లా)



పని ఒత్తిడి తట్టుకోలేక గ్రామ సర్వేయర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జల్లికాకినాడలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జల్లి కాకినాడకు చెందిన అద్దేపల్లి దుర్గా రామగుప్త(25) ఉండి మండలం కోలమూరులో సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. ఈ తరుణంలో ఆదివారం అర్ధరాత్రి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీసర్వే కారణంగా ఆదివారం కూడా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో ఒత్తిడి తట్టుకోలేకపోతున్నానని తమవద్ద ఆవేదన వ్యక్తం చేశాడని బంధువులు తెలిపారు.

17.5 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

మండలం పి.కోనవలస వద్ద సోమవారం ఎస్సై ఫక్రుద్దీన్ 17 కేజీల 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా ఒడిశా నుండి గుర్తు తెలియని వ్యక్తి అక్రమంగా 17 కేజీల 600 గ్రాముల గంజాయిని బ్యాగులో పెట్టుకొని వస్తున్నాడు. చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండడాన్ని గమనించి, అక్కడే గంజాయిని విడిచి పారిపోయాయి. ఆ వ్యక్తిని పట్టుకొనేందుకు పోలీసులు బృందాలు ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



జయశ్రీని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

జాతీయస్థాయిలో జయశ్రీ ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న ఆముదాలపల్లి జయశ్రీ హైదరాబాద్‌లో జాతీయ స్థాయిలో ఐదు రాష్ట్రాల పరిధిలో జరిగిన మాస్టర్ ఆరేటర్ ఛాంపియన్‌షిప్ ఇంగ్లీష్ స్పీకింగ్ కాంపిటీషన్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. ఈ నెల ఎనిమిదో తేదీన హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, చత్తీస్‌గఢ్, నాగ్‌పూర్ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల్లో 126 మంది పోటీల్లో నిలబడగా జయశ్రీ మొదటి స్థానంలో నిలిచి సుమారు రూ.1.50 లక్షల విలువైన ల్యాప్‌టాప్ బహుమతిగా అందుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాలలో సోమవారం ఉదయం వందలాదిమంది విద్యార్థులు జయశ్రీకి అరుదైన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందించి కళాశాల ప్రాంగణంలో ఆమెను ఊరేగించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజులు జయశ్రీని, ఆమె తల్లిదండ్రు లను ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్, ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బిహెచ్‌విఎన్. లక్ష్మి, డాక్టర్ ఎం.శంకర్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడారు. విద్యార్థి ప్రతినిధులు టోస్ట్ మాస్టర్ క్లబ్ అధ్యక్షులు ఎల్.కరుణాకర్ జయశ్రీని అభినందించారు.

వయోజన దూరవిద్య కోర్సులు కొనసాగించండి

ఎస్‌కెయు వద్ద విద్యార్థిసంఘాల ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, దానిని యథావిధిగా కొనసాగించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వయోజన దూర విద్య కోర్సును కొనసాగించాలని, యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం ఎస్‌కెయు ఎడి బిల్డింగ్ ముందు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్ఎ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య కుళ్లాయిస్వామి మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎంఎ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్సును మూసివేయడానికి రంగం సిద్ధం అయ్యిందన్నారు. గ్రామీణ పేద విద్యార్థులు ఉన్నత విద్యను అందించడంతోపాటు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత ఎస్‌కెయుకు ఉందన్నారు. ఇటీవల అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా యూనివర్సిటీ ప్రతిష్ట తగ్గుతోందన్నారు. ఒక్కొక్క విభాగాన్ని మూసి వేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఎంఎ అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్ మూసివేయాలని యూనివర్సిటీ అధికారులే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఉమా మహేష్, వంశీ, రజిని పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ తారక ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం

మత్తు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా తారక ప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మత్తు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవాడ ఇఎస్ఐ (కార్మిక బీమా) ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన మత్తు వైద్యుల సంఘం 32వ వార్షిక సదస్సులో సుమారు వెయ్యి మందికిపైగా మత్తు వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఉప్పులేటి తారక ప్రసాద్ (విజయవాడ), రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ అచ్యుతరామయ్య (కాకినాడ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ రామారావు (విజయనగరం), ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ (తిరుపతి), ట్రెజరర్‌గా డాక్టర్ వి.శ్రీనివాస్ (అమలాపురం) ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీని మత్తు వైద్యుల సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ వంకినేని కుచేలబాబు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్‌తోపాటు నూతన కార్యవర్గాన్ని ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియా జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ కె.ఆర్.ఎన్.ఠాగూర్, డాక్టర్ ఎ.కామేశ్వరరావు, ఐఆర్‌సిఎఫ్ ఛైర్మన్ డాక్టర్ ఎస్ఎస్‌సి చక్రరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆళ్ల ప్రశాంతి, విశాఖపట్నం బ్రాంచి అధ్యక్షులు డాక్టర్ అల్లు పద్మజ, నేషనల్ పెస్ట్ జిసి సభ్యులు డాక్టర్ జి.కిరణ్‌కుమార్, సిద్ధార్థ వైద్య కళాశాల ఎనస్తీషియా ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వినయకుమార్ తదితరులు అభినందించారు.

రాజస్థాన్‌లో బిజెపి తొలి జాబితా

- ఏడుగురు ఎంపిలతో సహా 41 మంది అభ్యర్థులు

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల కోసం 41 మంది అభ్యర్థులతో బిజెపి తొలి జాబితాను విడుదల చేసింది. వీరిలో ఒక రాజ్యసభ సభ్యుడితో సహా ఏడుగురు ఎంపిలు ఉన్నారు. సోమవారం ఐదు రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ వెల్లడైన కొన్ని గంటల్లోనే బిజెపి ఈ జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, ఆమె మద్దతుదారులెవరికీ స్థానం లేకపోవడం విశేషం. జాబితా ప్రకారం విద్యాధర్ నగర్ నుంచి ఎంపి దియా కుమారి, జోత్వారా నుంచి ఎంపి రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ పోటీ చేస్తున్నారు. వీరితోపాటు ఎంపిలు బాలాకాంత్, భగీరథ్ చౌదరి, నరేంద్ర కుమార్, జలోరేసిరోహి, దేవ్‌జి పటేల్, రాజ్యసభ ఎంపి కిరోదిలాల్ మీనాను బిజెపి బరిలోకి దింపింది. మాజీ ఐఎఎస్ అధికారి చంద్రమోహన్ మీనా జైపూర్ జిల్లా బస్సి నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు. రాజస్థాన్‌లో మొత్తం 200 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

రాజస్థాన్, ఎంపి, చత్తీస్‌గఢ్‌ల్లో పోటీ : ఆప్

న్యూఢిల్లీ : రాబోయే ఎన్నికల్లో రాజస్థాన్ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో పోటీ చేసేందుకు సిద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తామని పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యామన్నారు.

'ఇండియా' విజయం తథ్యం : ఆదిత్య థాకరే

రాబోయే ఎన్నికల్లో ఇండియా ఫోరం గెలుపొందుతుందని శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే అన్నారు. శాంతి, సంక్షేమం, ప్రగతి నెలకొల్పుతామని 'ఇండియా' హామీ ఇచ్చిందని, ప్రజలు వాటికే ఓటు వేస్తారని అన్నారు. మన ప్రజాస్వామ్యానికి నష్టం, విధ్వంసం కలిగించాలని భావించే పార్టీలను ప్రజలు దూరం పెడతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈసారి ఐదు రాష్ట్రాల్లోనూ ఇండియా అలయన్స్ పార్టీలే విజయం సాధిస్తాయని శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. తెలంగాణాలో కాంగ్రెస్ గెలుస్తుందని, బిజెపికి పది సీట్లు కూడా రావని అన్నారు.

ఐదు రాష్ట్రాల్లో మావే ప్రభుత్వాలు : జె.పి.నడ్డా

ప్రధాని మోడీ నేతృత్వంలో ఐదు రాష్ట్రాల్లోనూ బిజెపినే గెలుస్తుందని, ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని బిజెపి అధ్యక్షుడు జె.పి.నడ్డా వ్యాఖ్యానించారు.

మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించండి

- మణిపూర్ సర్కారును కోరిన నాగా విద్యార్థి సంఘాలు

ఇంఫాల్ : మణిపూర్‌లోని ఉఖ్రుల్, ఛందేల్ జిల్లాలలో వెంటనే మొబైల్ ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థి సంఘాలు కోరాయి. రఫేల్ కాటమ్నావ్ లాంగ్, నాగా విద్యార్థి సంఘాలు ఈ అభ్యర్థనను చేశాయి. ఉఖ్రుల్‌లో నాగాలు అధికంగా ఉంటారు. ఛందేల్‌లోనూ నాగాలు గణనీయమైన సంఖ్యలో వీరి జనాభాను కలిగి ఉంటారు. మణిపూర్‌లో జాతి హింస చెలరేగిన తర్వాత గతనెల 23న రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ ఇంటర్నెట్‌పై నిషేధాన్ని ఎత్తేసింది. అయితే, మూడ్రోజుల తర్వాత ఇద్దరు మెయిటీ విద్యార్థుల హత్యపై ఇంఫాల్‌లో వేలాది మంది ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేయటంతో అధికార యంత్రాంగం మొబైల్ ఇంటర్నెట్‌పై మళ్లీ నిషేధాన్ని విధించింది. ఈ నిషేధాని ఈనెల 11 వరకు పొడిగించారు. ఉఖ్రుల్, ఛందేల్‌లలో మొబైల్ ఇంటర్నెట్ బ్యాన్ కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు విద్యార్థి సంఘాలు ఆందోళనను వ్యక్తం చేశాయి. శాంతియుతమైన ఈ ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ బ్యాన్‌ను తప్పుబట్టాయి.

నయా ఉదారవాద విధానాలు దేశానికి ప్రమాదం

- విదేశీ పెట్టుబడులపై ఆధారపడడం మంచిది కాదు
- కీలక రంగాలకు ప్రభుత్వ మద్దతు అవసరం
- ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్



కోల్‌కతా : నయా ఉదారవాద విధానాల వ్యూహం కొనసాగితే దేశం ప్రమాదంలో పడుతుందని, ఆహారోత్పత్తి, విద్య, ఆరోగ్య రంగాలు దెబ్బతింటాయని ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ హెచ్చరించారు. 'ప్రస్తుత పరిస్థితులలో దేశ స్వావలంబన' అనే అంశంపై కలకత్తా యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ హాలులో జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కంటే దేశ పౌరుల అవసరాలను పరిశీలించాలని సూచించారు. సంపన్నులపై భారీగా పన్నులు విధించకపోతే దేశంలోని పేద ప్రజల పరిస్థితులు మారబోవని చెప్పారు. ఇదే సందేశాన్ని దేశంలోని వామపక్షవాదులు పదే పదే ఇస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. పశ్చిమబెంగాల్ సైన్స్ ఫోరమ్, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కూడిన వేదిక (ఎఫ్ఒఎస్ఇటి) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి.

'ఉత్పత్తి, దేశీయ వనరులను దేశ ప్రజల కోసమే పూర్తిగా వినియోగించాలి. విదేశాల నుండి డబ్బు వస్తే దేశంలో ఆదాయం ఉండదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దేశం మరింత వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తిని సాధించాల్సిన అవసరం ఉంది. దేశాన్ని నడిపేందుకు మనం విదేశీ పెట్టుబడులపై ఆధారపడితే, ఆ సొమ్ము దేశాన్ని విడిచి వెళితే అప్పుడు ప్రజలు రోడ్ల మీద కూర్చోవాల్సి వస్తుంది. ప్రస్తుత పరిస్థితి దీనినే సూచిస్తోంది' అని ప్రభాత్ పట్నాయక్ తెలిపారు.

దేశ ఆర్థిక వ్యవస్థపై ఆయన మాట్లాడుతూ ఎగుమతులు తగ్గిపోయాయని, రూపాయి విలువ పడిపోతోందని చెప్పారు. 'ప్రపంచంలోనే ఆర్థిక పురోగతికి అవరోధాలు ఎదురవుతున్నాయి. దేశానికి ఆహార స్వయంసమృద్ధి అవసరం. అయితే ఆహారోత్పత్తిలో దేశం వెనుకబడుతోంది. దేశంలోని చాలా భూమి, వనరులు వృథాగా పడి ఉన్నాయి. అవి ఉపయోగంలో లేవు. మరోవైపు ప్రభుత్వమేమో సబ్సిడీలను ఉపసంహరిస్తోంది. దీంతో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి' అని వివరించారు. విదేశీ మారక లావాదేవీల ద్వారా ప్రభుత్వం ఖరీదైన ఉత్పత్తులపై దృష్టి పెడితే ప్రజల ముందు పెను ప్రమాదం కన్పిస్తుందని ప్రభాత్ అన్నారు. 'ఎందుకంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. రైతులకు కొనుగోలు శక్తి ఉండదు. దీనివల్ల దేశం స్వావలంబన సాధించడం సాధ్యం కాదు. పరిశ్రమ, వ్యవసాయం వంటి కీలక రంగాలకు ప్రభుత్వ మద్దతు అవసరం' అని చెప్పారు.

విద్యను ప్రైవేటీకరించడం ప్రమాదకరమని ప్రభాత్ హెచ్చరించారు. విద్యాసంస్థలు, యూనివర్సిటీలలో దేశ చరిత్ర, సంస్కృతికి ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉన్నదని, ఇందుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. 'విదేశాలను అనుసరించకూడదు. అలా చేస్తే ఉన్నత విద్యలో మనం వెనుకబడిపోతాము. నయా సరళీకరణ విధానాలతో సమస్య ఉంటే అది దేశ ప్రజలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఆహార స్వావలంబన, ఉపాధి, ప్రభుత్వ సాయంతో నడుస్తున్న విద్య, ఆరోగ్య రంగం మెరుగుదల, వృద్ధాప్య పెన్షన్లు వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాలి' అని ప్రభాత్ సూచించారు.

'బ్యాంక్ బచావో - దేశ్ బచావో' కన్వీనర్ సౌమ్య దత్తా మాట్లాడుతూ విలీనాలు లేదా ప్రైవేటీకరణ ద్వారా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సామాన్యులు దోపిడీకి గురవుతారని చెప్పారు. దేశంలో శాస్త్ర, సాంకేతిక పరిశోధనలను సరిగా వినియోగించుకోవడం లేదని జాదవ్‌పూర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ సిద్ధార్థ దత్తా అభిప్రాయపడ్డారు. చర్చా వేదికలో బెఫీ, బిఎస్ఎన్ఎల్‌యు, డబ్ల్యుబిఎంఎస్ఆర్‌యు వంటి సంస్థలతో పాటు యూనివర్సిటీ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

బిజెపికి కాశ్మీరీల తిరస్కరణ

- ఎల్ఎహెచ్‌డిసి ఫలితాలపై ఒమర్ అబ్దుల్లా
- జమ్ముకాశ్మీర్ ఎన్నికలు ఆలస్యంపై ఇసికి ప్రశ్నలు



శ్రీనగర్ : బిజెపి, దాని అనుబంధ పార్టీల విధానాలను జమ్ముకాశ్మీర్ ప్రజలు తిరస్కరిస్తున్నారని చెప్పడానికి లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎల్ఎహెచ్‌డిసి) ఫలితాలే నిదర్శమని మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఎల్ఎహెచ్‌డిసి ఎన్నికల్లో మొత్తం 26 స్థానాలకు గాను ఎన్‌సి-కాంగ్రెస్ కూటమి 22 స్థానాలో విజయం సాధించింది. బిజెపి రెండుచోట్ల, స్వతంత్ర అభ్యర్థులు మరో రెండు చోట్లు గెలుపొందారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా సోమవారం శ్రీనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి జమ్ముకాశ్మీర్‌ను విభజించడం, ఆర్టికల్ 370ను రద్దు చేయడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. సోమవారం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఇసిఐ, జమ్ముకాశ్మీర్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించలేదు. 'సరైన సమయం'లో ఎన్నికలు జరుగుతాయని మాత్రమే చెప్పింది. 'ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించగలిగితే.. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు ఎందుకు జరగవు? జమ్ముకాశ్మీర్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నందుకు ఇసిఐ వారికి సమాధానం చెప్పాలి' అని ఒమర్ అబ్దుల్లా డిమాండ్ చేశారు.

ఎన్నికలు కూడా నిర్వహించలేని దారుణ పరిస్థితి జమ్ముకాశ్మీర్‌లో ఉందా అని ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ ప్రశాంతంగా ఉందని, వేలాది మంది పర్యాటకులు వస్తున్నారని ప్రపంచవ్యాప్తంగా భారత ప్రభుత్వం కథలు చెబుతుందని విమర్శించారు. ఎల్ఎహెచ్‌డిసి ఫలితాలతో జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉందని అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఎహెచ్‌డిసి ఫలితాలపై పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి), కాంగ్రెస్ తదితర పార్టీలు హర్షం వ్యక్తం చేశాయి.

ఉపాధి దినాలను 150 రోజులకు పెంచండి

- కేంద్రానికి కర్ణాటక విజ్ఞప్తి

బెంగళూరు : రాష్ట్రంలో నెలకున్న తీవ్ర కరువు నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద ఉపాధి దినాలను 100 నుంచి 150కి పెంచాలని కేంద్రానికి కర్ణాటక ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ సోమవారం వెల్లడించారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కరువు పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందం ఇటీవల రాష్ట్రానికి వచ్చిందని చెప్పారు. ఉపాధి హామీ కింద కూలీలకు చెల్లించాల్సిన రూ.475 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కూడా కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. కరువు సమయాల్లో ఉపాధి దినాలను 100 నుంచి 150కు పెంచాలనే నిబంధన చట్టంలోనే ఉందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 195 తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించామని తెలిపారు.

ఇజ్రాయిల్ యుద్ధంపై చీలిన పశ్చిమ, అరబ్ దేశాలు

జెరూసలెం : హమాస్ రాకెట్ల దాడి తరువాత ఇజ్రాయిల్ గాజాపై యుద్ధం ప్రకటించడంపై పశ్చిమ,అరబ్ దేశాలు చీలిపోయాయి. అమెరికా జర్మనీ, ఫ్రాన్స్ తదితర పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు వత్తాసు పలకగా, అరబ్ దేశాలు పాలస్తీనా పోరాటానికి మద్దతు ప్రకటించాయి.

హమాస్ దాడి తరువాత గాజాను దిగ్బంధించి, బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయిల్ చర్యలపై ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా అల్ సిసి, పాలస్తానా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఇరువురు నేతలు ఫోన్లో మాట్లాడుకుంటూ భద్రతా, మానవతా పరిస్థితులు క్షీణిస్తుండడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలు, ఈ ప్రాంత భద్రత, సుస్థిరత ప్రమాదంలో పడే అవకాశముందని వారు హెచ్చరించారు. మరోవైపు జోర్డాన్ రాజు అబ్దుల్లా-2, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ జావేద్ అల్ నహయాన్‌లు తాజా పరిణామాలపై చర్చించారు..



పాలస్తీనియన్లు, ఇజ్రాయిలీలు ఇరు పక్షాలు సంయమనం పాటించాలని వారు కోరారు. పాలస్తానా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాల్సిన అవసరం వుందని జోర్డాన్ రాజు అభిప్రాయపడ్డారు. పాలస్తీనియన్ల చట్టబద్ధమైన హక్కులకు రక్షణ కల్పించాలన్నారు. సిరియా పాలక పార్టీ అల్ బాత్ కూడా ఇజ్రాయిల్ చర్యలను ఖండించింది. పాలస్తీనా పోరాటానికి తన పూర్తి మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించింది. అయితే ఈ ఘర్షణలపై పశ్చిమ దేశాల వైఖరి మరోలా వుంది. గాజా నుండి జరుగుతున్న దాడులను అమెరికా తీవ్రంగా ఖండిస్తోందని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ తరుణంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు బాసటగా తాము నిలబడతామని, అవసరమైన సాయం అందచేస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రకటించారు. జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ ఆదివారం నెతన్యాహుతో మాట్లాడుతూ, ఇజ్రాయిల్ భద్రతకు హామీ కల్పించడం తన విధానమన్నారు. త్వరలోనే ఈజిప్ట్ అధ్యక్షుడితో మాట్లాడి ఈ విషయం మధ్యవర్తిత్వం వహించాల్సిందిగా కోరతానని చెప్పారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమానియెల్ మాక్రాన్ ఇజ్రాయిల్‌పై దాడిని ఖండించారు. ఇరు పక్షాల నేతలతోనూ మాట్లాడిన మాక్రాన్, ఇజ్రాయిల్‌కే తమ మద్దతు వుంటుందని తెలిపారు.



50 ఏళ్లలో తొలిసారి ఆఫ్రికా గడ్డపై ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ భేటీ

మరకేష్, మొరాకో : యాభై ఏళ్లలో తొలిసారి ఆఫ్రికా గడ్డపై ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాలు నిర్వహించనున్నాయి. రుణ భారం, వాతావరణ మార్పులతో నలిగిపోతున్న పేద దేశాల రుణాలను మాఫీ చేయాలని, సాయంపేరుతో దుర్మార్గమైన షరతులు విధించడం మానుకోవాలని తృతీయ ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో బ్రెటన్‌వుడ్స్ సంస్థలు తమ వార్షిక సమావేశాలకు ఆఫ్రికాను వేదికగా చేసుకోవడం గమనార్హం. ప్రతి మూడేళ్లకోసారి వాషింగ్టన్ ప్రధాన కార్యాలయానికి వెలుపల ఈ రెండు సంస్థలు తమ వార్షిక సమావేశాలను నిర్వహిస్తాయి. 2021లో మరకేష్‌లో ఈ సమావేశాలు జరగాల్సి వుంది. కానీ కోవిడ్ కారణంగా రెండుసార్లు వాయిదా పడ్డాయి. గత నెలలో దక్షిణ మరకేష్ ప్రాంతంలో శక్తివంతమైన భూకంపం సంభవించి దాదాపు 3వేల మంది మరణించారు. ఈ పరిస్థితుల్లో మొరాకో ప్రభుత్వం ఈ సమావేశాల నిర్వహణకు ముందుకొచ్చింది. 1973లో చివరిసారిగా ఆఫ్రికా గడ్డపై ఈ సమావేశాలు జరిగాయి. అప్పుడు కెన్యా ఆతిథ్యమిచ్చింది. అర్ధశతాబ్దం గడిచిన తర్వాత కూడా ఆఫ్రికా ఖండం ఇంకా అనేక సవాళ్ల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. 21వ శతాబ్దంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సుసంపన్నంగా వుండాలంటే సంపద్వంతమైన ఆఫ్రికా వుండాల్సిన అవసరం వుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టిలినా జార్జివా వ్యాఖ్యానించారు.

పాత డిమాండ్లు నెరవేర్చాలి

- లేకపోతే మండి వ్యవస్థను పునరుద్ధరించడానికి పెద్ద ఎత్తున ఆందోళనలు
- బీహార్ సర్కారును హెచ్చరించిన రాకేశ్ తికాయత్

పాట్నా: నితీష్ కుమార్ నేతృత్వంలోని మహా కూటమి ప్రభుత్వాన్ని భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) నాయకుడు రాకేశ్ తికాయత్ హెచ్చరించారు. పాత డిమాండ్లను నెరవేర్చడంలో విఫలమైతే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు మండి వ్యవస్థను పునరుద్ధరించాలని బీహార్‌లో కష్టాల్లో ఉన్న రైతులు పెద్ద ఆందోళనకు దిగుతారని వెల్లడించారు. 2006లో నితీశ్ కుమార్ నేతత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవసాయ సంస్కరణల పేరుతో అగ్రికల్చర్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కమిటీ (ఎపిఎంసి) చట్టాన్ని రద్దు చేసింది. దీని ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తుల కోసం నియంత్రిత హోల్‌సేల్ మార్కెట్ మూసివేయబడింది. సాధారణంగా వీటిని మండిలు అని పిలుస్తారు. ప్రభుత్వం మండీలను నియంత్రిస్తుంది. ఇది ప్రయివేటు సంస్థలు రైతుల నుంచి నేరుగా వ్యవసాయ వస్తువులను కొనుగోలు చేసేలా చేసింది. కైమూర్ జిల్లాలోని భబువాలోని కిసాన్ మహాపంచాయత్‌లో రైతులను ఉద్దేశించి తికాయత్ మాట్లాడుతూ.. రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చేందుకు మండి వ్యవస్థ పునరుద్ధరణ కోసం రైతులు ఆందోళనలు చేపడతారని బీహార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. "ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తూ, మండీలను పునరుద్ధరించాలనే వారి డిమాండ్‌ను విస్మరిస్తే, రైతులు ఆందోళనకు దిగవలసి వస్తుంది. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న రైతు నాయకులు పాల్గొంటారు" అని రాకేశ్ తికాయత్ అన్నారు. నితీశ్ ప్రతిపక్ష కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి కావాలనుకుంటే, అతను మండిలు, బజార్ సమితుల పునరుద్ధరణకు వెళ్లాలని తెలిపారు.

జగన్‌ది కపట ప్రేమ

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలు సమీపించడంతో వైసిపి అధినేత జగన్‌కు ఆ పార్టీ ప్రజా ప్రతినిధులపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా వైసిపి ప్రతినిధులు జగన్ కంటికి కనిపించలేదని, తాడేపల్లి ప్యాలెస్‌లోకి వారికి అనుమతి లేదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీల నిధులు రూ.8,600 కోట్లు దారి మళ్లింపును ప్రశ్నించిన వైసిపి సర్పంచులపై లాఠీఛార్జ్ చేయించి అక్రమ కేసులతో జైల్లో పెట్టారని అన్నారు. పేదలపై కొంగజపం చేస్తూ కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. జగన్‌ను మించిన పెత్తందారు మరెవరూ లేరని, పేదల ద్రోహి జగన్ మాత్రమేనని ఆరోపించారు. లక్ష బ్యాగ్‌లాగ్ పోస్టుల భర్తీ చేయకుండా బడుగు, బలహీన వర్గాలను దగా చేశారని విమర్శించారు. వై నాట్ పులివెందుల అని ప్రజలు అంటున్నారని తెలిపారు.

అదానీ, నత్వానీ వెంటే జగన్ : సోమిరెడ్డి

వేలకోట్ల కాంట్రాక్టులు చేసుకునే అదానీ, పరిమల్ నత్వానీ వంటి వారివైపే జగన్ ఉంటారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. లిక్కర్, ఇసుకతో వేల కోట్ల వ్యాపారం చేసేవారు జగన్ పక్కన ఉన్నారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర ధరలు పెంచారని, కర్ణాటక కంటే రాష్ట్రంలో రూ.12 డీజిల్, రూ.10 పెట్రోల ధరలు పెంచారని వివరించారు. ప్రభుత్వం కోసం పనిచేయాల్సిన ఎపి డిజిటల్ కార్పొరేషన్‌ను వైసిపి రాజకీయ అవసరాలు, ప్రచార పిచ్చికి దుర్వినియోగం చేస్తుందని టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌కుమార్ విమర్శించారు. వైసిపి సోషల్ మీడియా సిబ్బందే ఎపి డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులు అని విలేకరుల సమావేశంలో ఆరోపించారు. దాదాపు 125 మంది వైసిపికి చెందిన వారిని నిబంధనలు, రాతపరీక్షలు నిర్వహించకుండా నియమించారని విమర్శించారు.

తొమ్మిదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు?

- బీహార్ సర్వే వాస్తవాలను బిజెపి జీర్ణించుకోలేకపోతోంది
- సీతారాం ఏచూరి విమర్శ



పాట్నా : బీహార్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో వెల్లడైన వాస్తవిక వివరాలను బిజెపి జీర్ణించుకోలేకపోతోందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అన్నారు. "తొమ్మిదేళ్ల నుండి దేశంలో బిజెపి అధికారంలో వుంది. వెనుకబడిన తరగతుల పట్ల అంతలా ఆందోళన చెందుతుంటే, ఇంతవరకు కులాలవారీగా గణన ఎందుకు నిర్వహించలేదు?" అని ఏచూరి ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొనేందుకు సమస్తిపూర్, దర్భాంగాలకు వెళుతూ ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. కుల సర్వే సరిగా నిర్వహించలేదని, రాష్ట్రంలోని పాలక మహా కూటమి ప్రభుత్వానికి తగినట్టుగా నిర్వహించారంటూ కుల సర్వేపై బిజెపి నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో వ్యాఖ్యానించాలని విలేకర్లు ప్రశ్నించగా ఏచూరి పై రీతిన స్పందించారు. "రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతతో కుల సర్వే నిర్వహించిందని మేం విశ్వసిస్తున్నాం. కుల సర్వేకు మేం ఎల్లప్పుడూ అనుకూలమే" అని ఆయన ఉద్ఘాటించారు.

ఆప్ నేత, రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్‌ను ఇటీవల అరెస్టు చేయడంపై స్పందిస్తూ, ఇది, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలను దారుణంగా దుర్వినియోగం చేయడమేనని విమర్శించారు. పైగా, ఇడికి నేరారోపణ రేటు చాలా తక్కువగా 0.1శాతం కన్నా తక్కువగా వుందని, ఇప్పటివరకు 5వేలకు పైగా కేసులు నమోదయ్యాయని, కానీ అందులో కేవలం 23మంది మాత్రమే దోషులుగా నిర్ధారించబడ్డారని అన్నారు.

న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి ఏమీ రాలేదు

- ఢిల్లీ హైకోర్టులో సీనియర్ న్యాయవాది
- తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి ఒక్క పైసా కూడా రాలేదని, అరెస్టుకు బలమైన ఆధారాలు లేవని ఢిల్లీ హైకోర్టుకు న్యూస్‌క్లిక్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు. యుఎపిఎ కేసులో రిమాండ్ విచారణకు వ్యతిరేకంగా న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్ఆర్ చీఫ్ అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్‌లను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది. సోమవారం ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. పిటిషనర్లు, ఢిల్లీ పోలీసుల వాదనలు పూర్తయిన తర్వాత జస్టిస్ తుషార్ రావు గేదెల పిటిషన్లను వాయిదా వేశారు. ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తి తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దయాన్‌కృష్ణన్ వాదిస్తూ.. 'అరెస్టు సమయంలో కారణాలను పేర్కొనలేదని, ట్రయల్ కోర్టు రిమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. న్యూస్‌క్లిక్, పుర్కాయస్థ చైనా నుంచి ఒక్క రూపాయి కూడా పొందలేదు' అని అన్నారు. 'అడవిలో కాల్పుల ఘటనపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైనా ఫోన్ తయారీదారులు, సమ్మెలో ఉన్న రైతులపై ఎఫ్ఐఆర్‌లో ఆరోపణలు వచ్చాయి. అరెస్టుకు ముందు సరైన కారణాలను స్పష్టం చేయలేదు. ట్రయల్ కోర్టు న్యాయమూర్తి ఈ ఆదేశాలను పరిగణనలోకి తీసుకోలేదు' అని కపిల్ సిబల్ ఎత్తి చూపారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. యుఎపిఎ ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలన్న ప్రబీర్ పుర్కాయస్థ డిమాండ్‌పై ఢిల్లీ పోలీసులతో సహా ప్రతివాదులందరికీ నోటీసు జారీ చేయాలా వద్దా? అనే విషయాన్ని హైకోర్టు తర్వాత నిర్ణయిస్తుంది. మంగళవారంతో కస్టడీ గడువు ముగియడంతో వారిద్దరినీ మళ్లీ కోర్టులో హాజరుపరచనున్నారు.

2031 నాటికి ప్రజలందరికీ చేరువలో ప్రకృతి వ్యవసాయం

- సిఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రకృతి వ్యవసాయాన్ని 2031 నాటికి ప్రజలందరికీ చేరువచేయాలనే సంకల్పంతో గత నాలుగేళ్లలో 17 రెట్లకు విస్తరింపజేసినట్లు సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. భారత ఉపఖండంలో పర్యావరణ, ఆర్థిక, పోషకాహార, సామాజిక సవాళ్లను సమీకృత పద్ధతిలో పరిష్కరించే కొత్త ఆహార వ్యవస్థల స్థాపనకు రాష్ట్రం నాయకత్వం వహిస్తుందన్నారు. పారిశ్రామిక వ్యవసాయ, ఆగ్రో ఎకాలజీ విధానాల్లో కలిగే వ్యత్యాసాలను పరిశీలించేందుకు దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన ప్రతినిధి బృందం సోమవారం సచివాలయాన్ని సందర్శించింది. అనంతరం సిఎస్‌తో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా నాలుగేళ్లపాటు రాష్ట్రంలో అంతర్జాతీయ స్టడీ నిర్వహించిన, బృందం సభ్యులు తయారుచేసిన అధ్యయన నివేదికను సిఎస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. 2016 నుంచి రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఎపి కమ్యూనిటీ - మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఎపిసిఎన్ఎఫ్) ద్వారా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అమలు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం పాక్షికంగా లేదా పూర్తిగా అభ్యసించే రైతుల సంఖ్య 2016లో సుమారు 40 వేలు కాగా, 2020-21 నాటికి 7 లక్షలకు చేరిందన్నారు. సిఎస్‌ను కలవకముందు రువాండ, సెనెగల్, మలావి, బెన్నిన్, టునీషియా, మడగాస్కర్, జాంబియా దేశాలకు చెందిన ప్రతినిధి బృందం అనంతపురం జిల్లాలోని యగ్నిశెట్టిపల్లి, గంటాపురం గ్రామాల్లో పర్యటించి ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ద్వారా అమలవుతున్న ఎటిఎం మోడల్, ఎగ్రేడ్ మోడల్, డ్రాట్ ప్రూఫింగ్ మోడల్, కూరగాయల మోడల్ వ్యవసాయ మోడళ్లను సందర్శించారు. వీరితోపాటు యుఎన్ఎఫ్ఒ ప్రతినిధులు అన్నెసోఫి, జీమేన గోమెజ్, అగ్రికల్చరల్ రీసెర్చ్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ప్రతినిధి బ్రూనోడారిన్, జిఐజెడ్ ప్రతినిధులు లీసానియస్కేమ్స్, ఊటే రిక్మన్ ఉన్నారు.

నేడు, రేపు కలెక్టరేట్ల వద్ద 36 గంటల ధర్నా

- విఒఎ సర్క్యులర్ రద్దు చేయాలని వంటావార్పు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విఒఎల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి, ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10, 11న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద 36 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విఒఎల ఉపాధిని దెబ్బతీసేలా మూడేళ్ల కాలవ్యవధి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, గ్రామ సమాఖ్యల మెర్జ్ ఆపాలని డిమాండ్ చేశారు. 15 సంఘాల లోపు ఉన్న విఒఎలకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ఐద్వా మద్దతు

విఒఎలు చేపట్టనున్న ధర్నాకు ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి మద్దతు తెలిపారు. కోటి మంది సభ్యులున్న పొదుపు గ్రూప్‌ల నిర్వహణలో విఒఎలు ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నారన్నారు. సర్క్యులర్‌కు వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నిరంతరం ప్రజల్లోనే...

(మొదటి పేజీ తరువాయి)

న్యాయ యాత్రగా వీటిని నిర్వహించాలన్నారు. యాత్రలో భాగంగా ప్రతి రోజు మూడు ప్రాంతాల్లో బహిరంగ సభ నిర్వహించాలన్నారు. అలాగే డిసెంబర్ 11 నుండి జనవరి 15 దాకా ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా సంబరాలను నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గుర్తింపునకు నోచుకోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించాలని తెలిపారు. జనవరి 1నుండి పెన్షన్‌ను రూ.3 వేలు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి 20వ తేదీ దాకా వైఎస్సార్ చేయూత, జనవరి 20 నుండి 30వ తేదీదాకా ఆసరాను అందిస్తామన్నారు. పొదుపు మహిళలకు అందించే చేయూత, వైఎస్సార్ ఆసరాలను వివరించాలని కోరారు. ఫిబ్రవరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున కొత్త మ్యానిఫెస్టోను ప్రకటిస్తామని తెలిపారు. ఆ మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వెళ్లాలని అన్నారు. ఎన్నికలకు ఇప్పటినుండే సన్నద్ధం కావాలన్నారు. రాబోయేది కురుక్షేత్ర యుద్ధమన్నారు. ఈ నాలుగేళ్లలో 2.7లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన అంశాన్ని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించాలన్నారు. ఇన్ని పనులు చేశాక మనకు ఎందుకు 175 స్థానాలకు 175 రావన్నారు. చంద్రబాబునాయుడును కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మాట్లాడటం తగదని అన్నారు. తాను విదేశాల్లో వున్నప్పుడు అరెస్ట్ జరిగిందని చెప్పారు. ఆధారాలు వున్నందునే కోర్టు జైలుకు పంపిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బడి ఆవరణం పచ్చ తోరణం



తరగతి గదిలో పిల్లలందరూ బాగా గోల చేస్తున్నారు. అప్పుడే లెక్కల మాస్టారు క్లాసుకు వచ్చారు. ఆయన వస్తూనే 'పిల్లలూ ఈ రోజు మనం సరదాగా ఒక ఆట ఆడుకుందాం. ఒక రోజు ఈ బడిని మీకు అధికారంగా అప్పజెప్తే మీరేం చేస్తారు? అని అన్నారు. 'పిల్లలందరూ రకరకాలుగా సమాధానాలు ఇస్తున్నారు. పిల్లలను క్రమ శిక్షణలో పెడతాను. తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల మాటలు వినాలని చెబుతాను. ఆడపిల్లలను అక్కగా చెల్లిగా భావించాలి అని చెబుతాను. పర్యావరణం కాపాడాలి అని, దేశ నాయకులను గౌరవించాలి అని చెబుతాను. టీవీలు సెల్ ఫోన్‌లు ఎక్కువ చూడకూడదు అని చెబుతాను, బాగా చదువుకోవాలని అంటాను' అని అందరూ తలో రకంగా చెబుతున్నారు. అప్పుడు వరుణ్ అనే విద్యార్థి లేచి 'నాకే బడి అధికారం ఇస్తే పాఠశాల ఆవరణ ఖాళీ స్థలంలో మొక్కలు పెంచుతాను' అని చెప్పేసరికి పిల్లలందరు నవ్వారు.

వరుణ్ మాత్రం తడబాటు పడకుండా 'మన బడిలో ఖాళీ స్థలం చాలా ఉంది. ఇప్పుడు అదంతా చెత్తతో నిండి పోయి ఉంది. అలా ఉండటం వలన చాలా మంది అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారు. రాత్రి పూట చుట్టుపక్కల వాళ్లు చెత్త వేస్తున్నారు. దీంతో కుక్కలు, పందులు బడిలోకి వస్తున్నాయి. దోమలు కూడా ఎక్కువయ్యాయి. అవి కుట్టడం వల్ల విద్యార్థులు అనారోగ్యం గురవుతున్నారు. అలా కాకుండా ఆ స్థలం శుభ్రం చేసి, మొక్కలు పెంచితే పర్యావరణాన్ని కాపాడిన వాళ్లమవుతాం' అని చెప్పాడు. వరుణ్ మాటలను శ్రద్ధగా విన్న పిల్లలంతా చప్పట్లు కొట్టారు. చిన్న వయసులోనే పర్యావరణాన్ని కాపాడాలన్న స్పృహ ఉన్న వరుణ్‌ని మాస్టారు అభినందించారు. ఆ రోజే ఆ స్థలం శుభ్రం చేయించారు. పిల్లలంతా కూరగాయలు, పూల మొక్కలు నాటారు. మొక్కల సాగులో పిల్లలు అల్లరి చేయడం మానేశారు. పాఠాలు శ్రద్ధగా వింటున్నారు. క్రమక్రమంగా బడి ఆవరణం మొత్తం పచ్చ తోరణంగా మారిపోయింది.

నల్లపాటి సురేంద్ర,
94907 92553.

తుది అక్షరమే తొలి అక్షరం

పిల్లలూ ఇక్కడ కొన్ని తెలుగు పదాలు ఇచ్చాం. వాటికి ఎదురుగా ఉన్న గళ్లల్లో వాటి ఇంగ్లీషు అర్థాలు రాయండి. ఆ పదం చివరి అక్షరంతో పక్కనే ఉన్న తెలుగు పదం మొదలవుతుంది. ఉదాహరణకు ఒకటి ఇచ్చాం. మిగతావి మీరు ట్రై చేయండి.

చేరుకొను	R e a ch i n	గడ్డం
వెదకుట	______ ch ______	చల్లని
సముద్ర తీరం	______ ch ______	కుర్చీ
అంగుళం	______ ch ______	బిడ్డ
పట్టుకొను	______ ch ______	సుద్ద

నేను గీసిన బొమ్మ



ఆమినా హిదాయత్,
5వ తరగతి,
కిశోర విద్యాభవన స్కూలు,
చిన్న సంద్ర,రి
చింతామణి,
కర్నాటక.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

---

ఆరోగ్యమే మహాభాగ్యం అని అప్పట్లో పెద్దలు అనేవారు..కానీ ప్రస్తుత రోజుల్లో మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు కొందరు మానసిక వైద్య నిపుణులు. అప్పటి కాలాన్ని అన్వయించుకొని పెద్దలు చెప్పిన మాట వాస్తమే కానీ. ఇప్పటి పరిస్థితులు అర్థం చేసుకుని మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యంపై ఆహారం, నిద్ర, హార్మోన్లు, సమాజం, శరీరం, కుటుంబం, వంశానుగతం, వ్యాయామం తదితర అంశాలు ప్రభావితం చేస్తాయంటున్నారు విజయవాడలోని డాక్టర్ వైఎస్సార్ సార్వత్రిక ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్, మానసిక వైద్య నిపుణులు వి.రాధికారెడ్డి. ఒత్తిడులను జయిస్తేనే ఆరోగ్యంగా ఉండొచ్చునని ఆమె సూచిస్తున్నారు. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తికి ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

ఒత్తిడులకు దూరంగా ఉంటేనే ఆరోగ్యం

నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



ఏటేటా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకూ ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్ఒ) ఈ ఏడాది (2023)ని 'మానసిక ఆరోగ్యం ప్రజలందరి హక్కు'గా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే ప్రతిఒక్కరిలోనూ ఏదో ఒక విభిన్నమైన శైలి వుంటుంది. ఏ ఒక్కరి ప్రవర్తన, పనులు ఇంకొకరిమాదిరిగా ఉండవు. ఎవరి ప్రత్యేకత వారిదే. విదేశాల్లో పోలిస్తే మనదేశంలో ఇంకా మానసిక ఆరోగ్యంపై ఇంకా శ్రద్ధ పెరగటం లేదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాదాపు 75 నుంచి 95 శాతం మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేవు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పరిస్థితి ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. మానసిక ఆరోగ్య చికిత్సల్లో అంతరానికి కారణం సాధారణంగా ప్రజల్లో కూడా అవగాహన లేకపోవటమే. మానసిక సమస్యలు ఉండటం ఏదో ఒక లోపంగా భావించటం వల్ల బయటపడటానికి, చెప్పుకోవటానికి ఎవరైనా సమస్యలు ఉన్నా ముందుకు రావటంలేదు.


అపోహలు..మూఢనమ్మకాలు

గ్రామీణ ప్రాంతాలతోపాటుగా నేటికీ పట్టణ ప్రాంతాల్లో కూడా మూఢనమ్మకాల ప్రభావం ఇంకా అధికంగానే ఉంటోంది. మానసిక సమస్యలపై అనేక అపోహలు ఉంటున్నాయి. సాధారణంగా జ్వరం, జలుబు, గుండె జబ్బులు, ఇతరత్రా సమస్యలు వస్తే వాటిని గుర్తించి నియంత్రించొచ్చు. కానీ మెదడు (బ్రెయిన్)లో వచ్చే మానసిక సమస్యలను తెలుసుకోవటం, గుర్తించటం కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో ఇబ్బందులు పడేవారు మానసికంగా ఇబ్బందులకు గురౌతారు. సాధారణస్థాయి (నార్మల్) నుంచి అసాధారణ (అబ్‌నార్మల్)స్థాయికు ప్రవర్తనలో తేడాలు వస్తాయి. లావుగా ఉన్నామని, పెళ్లికాకపోవటం, పిల్లలు పుట్టకపోవటం, ఉద్యోగం రాకపోవటం, ఆశించిన మార్కులు రాలేదనీ, ర్యాంకు సాధించలేకపోయాననే బాధతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటుందన్నారు. బయట ప్రపంచం తెలియనీయకుండా పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయటం, ఆటపాటల్లో కూడా పాల్గొనే అవకాశం కూడా లేకుండా చేయటం కూడా ఒత్తిడిని పెంచటమే అవుతుంది. ఏ వయస్సు వారైనా ఇలా ఒత్తిడి తీవ్రతలు పెరిగిపోతే డిప్రెషన్‌కు గురౌతారు. మరికొందరు ఉన్మాదులుగా మారిపోయి ఎదుటివారిని చంపేస్తుండటం, గాయపరుస్తుండటం, పిచ్చిగా ప్రవర్తించటం, దాడులు చేయటం, దుర్మార్గపు పూరితంగా వ్యవహరించటం వంటివి కూడా చేస్తుంటారు. ఈజీమనీ, క్రెడిట్‌కార్డులు (ఇఎంఐలు), సామాజిక మాధ్యమాలకు పూర్తిగా అలవాటుపడిపోవటం (ఎడిక్ట్) వంటివి కూడా కారణాలుగా ఉంటున్నాయి.

ఆధునిక జీవనశైలితోనే ఒత్తిళ్లు

ప్రస్తుతం ప్రతిఒక్కరూ ఉరుకుల పరుగుల జీవితాలను గడుపుతున్నారు. ప్రశాంత జీవనానికి దూరమవుతున్నారు. ఏదో ఒక గంట సమయం ఖాళీ దొరికితే ఇతర విషయాలపై వ్యాపకం పెడుతుండటంతో నిద్ర లేమి పెరిగిపోతోంది. ప్రని ప్రదేశంలోనూ, ఉద్యోగంలోనూ, వృత్తి పరమైన అంశాల్లోనూ ఎవరుగొప్ప అనే దానికి బదులుగా సమభావంతోనూ, పరసర్ప సహకారంతోనూ పనిచేస్తే ఒత్తిడులకు చాలావరకూ దూరంగా ఉండొచ్చు. అభద్రతాభావంతో కాకుండా సహృద్భావంతో పనిచేస్తుండటం వల్ల కూడా ప్రశాంతంగా విధి నిర్వహణలను పూర్తిచేయొచ్చు. మానసిక రోగం పేరు చెప్పే చాలు మనందరికీ భయం. మానసిక ఉద్రేకాలను నిగ్రహించుకోలేకపోడం ద్వారానే రుగ్మతలు వస్తాయి. కష్ట సమయంలో కృంగిపోకుండా ఉండగలిగితే మెదడు సక్రమంగా పనిచేస్తుంది. కెమికల్స్, హార్మోన్ల ప్రయాణాలు సరిగా జరగాలన్నా, ఆరోగ్య సమస్యలు సమసిపోవాలన్నా మెదడుకు తగినంత విశ్రాంతి అవసరం. మెదడులో రసాయన మార్పులు కలగటం, బాధాకరమైన బాల్య అనుభవాలు, కుటుంబ వాతావరణం, లైంగిక పరమైన కారణాలు, నిరుద్యోగం, అసమానతలు, ఆర్థికంగా నష్టపోయి కొంతమంది, కుటుంబ కలహాలవల్ల కొందరు, అనారోగ్య సమస్యల వల్ల కొందరు మానసిక సమస్యలకు గురవుతున్నారు. ఇవన్నీ మానసిక వ్యాధులకు దారి తీస్తున్నాయి.





మానసిక వ్యాధులివే...

డిప్రెషన్
యాంగ్జయిటీ
యాంగ్జయిటీ
న్యూరోసిస్
బైపోలార్ డిజార్డర్
పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్
కాండక్ట్ డిజార్డర్
ఫోబియా
మానియా
స్కిజోఫ్రీనియా
డిల్యూషనల్ డిజార్డర్
స్లీప్ డిజార్డర్ (ఇన్‌సోమ్నియా)
ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్
సుపీరియారిటీకాంప్లెక్స్
ఇల్యూషన్
ఆడిక్షన్
ఆటిజం
ఎడిహెచ్‌డి (పిల్లల్లో)

వ్యాధి లక్షణాలివే..

- రోగుల ప్రవర్తనలో భారీగా మార్పులు సంభవిస్తాయి
- సాధారణ ప్రవృత్తిని దాటి మరీ ఎక్కువగా మాట్లాడటం లేదా మౌనం పాటించటం
- ఎల్లప్పుడూ అనుమానాలు వ్యక్తపర్చటం గొప్పలు చెప్పుకోవడం
- భ్రాంతులకు గురికావటం
- కన్పించని వాటిని కన్పిస్తున్నాయని, వినిపించని మాటాలను వినిపిస్తున్నాయని భ్రాంతికి గురవ్వటం నిద్రలో మార్పులు రావచ్చు
- నిద్ర సక్రమంగా లేకపోవటం లేదా ఎక్కువగా నిద్రించటం
- రోగికి ఆకలి ఉండకపోవచ్చు
- అతిగా భోజనం చేయొచ్చు
- జ్ఞాపకశక్తిలో కూడా మార్పులు తదితర లక్షణాలు వీరిలో ప్రధానంగా కన్పిస్తాయి.

పాటించాల్సిన జాగ్రత్తలివే...

- సరిపడినంత నిద్రపోవటం
- క్రమం తప్పకుండా ప్రతిరోజూ వ్యాయామం చేయటం
- మానసిక ప్రశాంతతకు యోగా చేయటం
- కుటుంబం, స్నేహితులతో మంచి సంబంధాలతో ఉండటం
- ఒత్తిడికి దూరంగా ఉండటం
- కృంగుబాటు నుంచి బయటపడేందుకు ప్రయత్నించడం
- ప్రతి చిన్న విషయానికీ భయపడకుండా ఉండటం

చికిత్సా విధానాలు

మానసిక సమస్యకు సకాలంలో పరిష్కారం పొందాలి. అవసరమైతే చికిత్స చేయించుకోవాలి. లేదంటే నిద్రలేక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఒత్తిడికి దూరం కావాలి. ప్రశాంత జీవనాన్ని అలవర్చుకోవాలి. వ్యాయామం, యోగా చేయటం అలవాటు చేసుకోవాలి. మందులు, కరెంట్ చికిత్స (షాక్‌ట్రీట్‌మెంట్), సైకో థెరపీ, రిహాబిలేషన్ విధానాల ద్వారా నయం చేయొచ్చు.

ఇంటర్వ్యూ : యడవల్లి శ్రీనివాసరావు

కొత్త విడుదల తేదీతో నితిన్



నితిన్, శ్రీలీల జంటగా, వక్కంతం వంశీ దర్శకత్వంలో వస్తున్న 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్' సినిమా కొత్త విడుదల తేదీతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ముందుగా అనుకున్న ప్రకారం, డిసెంబర్ 22న విడుదల కావాల్సి వుంది. అయితే అదే తేదీకి ప్రభాస్ నటిస్తున్న 'సలార్' సినిమా వస్తుండటంతో నితిన్ సినిమా విడుదల తేదీ మారింది. డిసెంబర్ 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ని చిత్రబృందం విడుదలచేసింది. ఇప్పటికే సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హారిస్ జైరాజ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి నిర్మాతలు.

'టైగర్..' 'మణి' కొత్త లుక్



రవితేజ కొత్త చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' నుండి తాజాగా గాయత్రీ భరద్వాజ్ లుక్ విడుదలైంది. వంశీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 20న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో భాగంగా సినిమాలో 'మణి' పాత్రలో నటిస్తున్న గాయత్రి భరద్వాజ్ కొత్త లుక్‌ను చిత్రబృందం విడుదలచేసింది. దీనితో పాటు ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్‌ను త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారి రాఘవేంద్ర రాజ్‌పుత్‌గా, అనుకీర్తి వ్యాస్ జయవాణి పాత్రలో, మురళీ శర్మ విశ్వనాథ శాస్త్రిగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.



కట్ చెప్పినా అదే ఎమోషన్‌లో ఉండేదాన్ని

'నా జీవితంలో లేని అనుభవాల్ని 'భగవంత్ కేసరి' ఇచ్చింది. ఇందులో నేను వరంగల్ అమ్మాయిగా కనిపిస్తాను. ఈ చిత్రం బ్యూటీఫుల్ స్టోరీ. అందుకే ఇక్కడకు శ్రీలీలలా రాలేదు.. ఇందులో పాత్ర అయిన విజ్జి పాపలా వచ్చాను. విజ్జి పాప అనే పేరు పెట్టిన అనిల్ రావిపూడి గారికి థాంక్స్. ఈ పాత్ర చేయడం నా అదృష్టం. బాలకృష్ణ గారితో పని చేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఇందులో చాలా అందమైన సీన్స్ వున్నాయి. కట్ చెప్పిన తర్వాత కూడా అదే ఎమోషన్‌లో కంటిన్యూ అయిపోయేదాన్ని. అప్పుడు బాలకృష్ణగారు సరదాగా జోకులు వేసి నవ్వించేవారు. నా జీవితంలో లేని అనుభవాల్ని ఈ సినిమా ద్వారా నాకు ఇచ్చారు. నాకు అవకాశం ఇచ్చిన మా నిర్మాతలకు థాంక్స్. అక్టోబర్ 19న సినిమా వస్తుంది. తప్పకుండా అందరూ థియేటర్లలో చూడండి' అని ఇటీవల వరంగల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడుకలో 'భగవంత్ కేసరి' చిత్ర విశేషాలను శ్రీలీల అభిమానులతో పంచుకున్నారు. బాలకృష్ణ హీరోగా.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించారు. శ్రీలీల కీలక పాత్రలో కనిపిస్తున్నారు.



'చారీ 111' ముగించేశారు

కమెడియన్ వెన్నెల కిషోర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111'. టీజీ కీర్తికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. కాస్ట్ అండ్ క్రూతో ఉన్న వీడియోను షేర్ చేశారు. ఈ సినిమాలో రహస్య గూఢచారి పాత్రలో వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. సీనియర్ నటుడు మురళి శర్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటించారు. సిమన్ కే కింగ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తోంది.

అజిత్ సినిమాలో రెజినా!



అజిత్ హీరోగా 'విడాముయర్చి' చిత్రంలో రెజినా నటిస్తున్నాట్లు సమాచారం. అజిత్ కెరియర్‌లో 62వ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి ముందుగా విగ్నేష్ శివన్ దర్శకత్వం వహించడానికి సిద్ధమయ్యారు. కొన్ని కారణాల వల్ల ఆయన ఈ చిత్రం నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఇప్పుడు మరో డైరెక్టర్ ఆ సినిమాను తెరకెక్కించనున్నారు. మొదట్లో ఈ సినిమాలో త్రిష, హ్యూమా ఖురేషీ హీరోయిన్లుగా, విలన్‌గా అర్జున్ దాస్ నటించనున్నట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత చిత్ర షూటింగ్ ఆలస్యం కావడంతో అర్జున్ దాస్ చిత్రం నుంచి వైదొలగారు. ఇప్పుడు ఆ పాత్రను ఆరవ్ పోషిస్తున్నారు. ఇక చిత్ర షూటింగ్ ప్రారంభం అవుతున్న సమయంలో హ్యూమా ఖురేషీ కూడా చిత్రం నుంచి తప్పుకున్నారు. ఆమెకు బదులుగానే రెజీనాను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇన్ని మార్పులు చేర్పులు తర్వాత ఈ చిత్ర షూటింగ్ ఇటీవలె అజర్‌బైజాన్ దేశంలో ప్రారంభమైంది. ఆ తర్వాత షెడ్యూల్ దుబాయ్‌లో జరగనుంది. ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తున్నారు.



పవన్ @ రూ.2.62కోట్లు

దక్కించుకున్న తెలుగు టైటాన్స్.. ప్రొ కబడ్డీ

ముంబయి: ప్రొ కబడ్డీ సీజన్-10 తొలిరోజు వేలంలో భారత జట్టు కెప్టెన్ పవన్ కుమార్ షెరావత్ రికార్డు ధర పలికాడు. సోమవారం జియో వరల్డ్ కన్వెషన్ సెంటర్‌లో జరిగిన వేలంలో ఏకంగా రూ.2.61కోట్లకు తెలుగు టైటాన్స్ చేజిక్కించుకుంది. షెరావత్‌ను కొనుగోలు చేసేందుకు 10 ఫ్రాంచైజీలు చివరి వరకు పోటీపడ్డాయి. ఆ తర్వాత మహ్మద్‌రేజా షడ్లోయ్‌ను రూ.2.35కోట్లకుపుణేరి పల్టన్ దక్కించుకుంది. దీంతో తొలిరోజు అత్యధిక ధర పలికన విదేశీ ఆటగాడుగా షడ్లోయ్(ఇరాన్) నిలిచాడు. ఏ కేటగిరీలో హర్యానాకు చెందిన రోహిత్ గులియా, విజయ్ మాలిక్‌తోపాటు, మణిందర్ సింగ్(పంజాబ్), మంజీత్ ఛిల్లర్(ఢిల్లీ) నిలిచినా.. మణిందర్ సింగ్ రూ.2.12కోట్ల మూడో అత్యధిక ధరకు బెంగాల్ వారియర్స్ కొనుగోలు చేసింది. సి కేటగిరీ ఆటగాళ్ల వేలం రేసులో రికార్డు ధరకు పలికారు.

తొలిరోజు వేలంలో అత్యధిక ధర పలికిన టాప్-5 ఆటగాళ్లు...

1. పవన్‌కుమార్ షెరావత్ రూ.2.61కోట్లు (తెలుగు టైటాన్స్)
2. మహ్మద్‌రేజా షడ్లోయ్ రూ.2.35కోట్లు (పుణేరి పల్టన్స్)
3. పవన్ షెహ్రావత్ రూ.2.20కోట్లు (తమిళ్ తలైవాస్)
4. మణిందర్ సింగ్ రూ.2.12కోట్లు (బెంగాల్ వారియర్స్)
5. ఫజల్ అత్రాచలి రూ.1.60కోట్లు (గుజరాత్ జెయింట్స్)

న్యూజిలాండ్ సునాయాసంగా..

నెదర్లాండ్స్‌పై 99పరుగులు తేడాతో గెలుపు

ఐసిసి వన్డే ప్రపంచకప్

హైదరాబాద్: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో 2019 రన్నరప్ న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో సునాయాసంగా నెగ్గింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 322పరుగులు చేసింది. ఓపెనర్ యంగ్(70), రవీంద్ర(51), కెప్టెన్ లాథమ్(53) అర్ధసెంచరీలతో మెరిసారు. చివర్లో సాంట్నర్ (36నాటౌట్; 17బంతుల్లో 3ఫోర్లు, 2సిక్సర్లు) రాణించాడు. దీంతో న్యూజిలాండ్ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. దత్, మీక్రెన్, మెర్వ్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో నెదర్లాండ్స్ జట్టు 46.3ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. అకెర్మన్(69) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించాడు. సాంట్నర్‌కు ఐదు, హెన్రీకి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సాంట్నర్‌కు లభించింది.

ప్రపంచకప్‌లో నేడు..
ఇంగ్లండ్ × బంగ్లాదేశ్ (వేదిక: ధర్మశాల; ఉ.10.30లకు)
పాకిస్తాన్ × శ్రీలంక (వేదిక: హైదరాబాద్; మ.2.00గం॥లకు)

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	న్యూజిలాండ్	2	2	0	4	+1.95
2.	దక్షిణాఫ్రికా	1	1	0	2	+2.04
3.	పాకిస్తాన్	1	1	0	2	+1.62
4.	బంగ్లాదేశ్	1	1	0	2	+1.43
5.	భారత్	1	1	0	2	+0.88
6.	ఆస్ట్రేలియా	1	0	1	0	-0.88
7.	ఆఫ్ఘనిస్తాన్	1	0	1	0	-1.43
8.	నెదర్లాండ్స్	2	0	2	0	-1.80
9.	శ్రీలంక	1	0	1	0	-2.04
10.	ఇంగ్లండ్	1	0	1	0	-2.14

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రేట్

ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి అత్యధిక పతకాలు



72ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో భారత బృందం తొలిసారి అత్యధిక పతకాలను సాధించింది. చైనాలోని హాంగ్జౌ వేదికగా జరిగిన 19వ ఆసియా క్రీడల్లో భారత్ 107 పతకాలతో సత్తా చాటింది. ఇందులో 28స్వర్ణ, 38రజత, 41 కాంస్య పతకాలతో 4వ స్థానానికి ఎగబాకింది. తొలి మూడు స్థానాల్లో చైనా, జపాన్, కొరియా ఉన్నాయి. ఈసారి 100 పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగినా.. 107పతకాలు సాధించడం విశేషం. 2018, 2014 ఆసియా క్రీడల్లో 70పతకాలతో 8వ స్థానానికే పరిమితమైన భారత్.. ఈసారి నాలుగు స్థానాలు మెరుగుపరుచుకోవడంతోపాటు 37 పతకాలను అధికంగానూ సాధించింది. అలాగే 655మందితో భారీ బృందం చైనాకు పయనం కాగా.. అథ్లెటిక్ విభాగంలోని 22కేటగిరీల్లో ఈసారి అత్యధికంగా 29 పతకాలు దక్కాయి. షూటింగ్(22), ఆర్చరీ(9) విభాగాల్లో భారత్‌కు టాప్-3లో పతకాలు దక్కాయి. షూటింగ్‌లో దక్కిన పతకాల్లో ఏకంగా 7 స్వర్ణాలు ఉండగా.. అథ్లెటిక్స్ విభాగంలో ఆ తర్వాత 6 స్వర్ణాలు వచ్చాయి. ఆర్చరీలోనూ వచ్చిన 9 పతకాల్లో 6 స్వర్ణాలున్నాయి. క్రికెట్, కబడ్డీలో రెండు విభాగాల (పురుషుల, మహిళల) జట్లు బంగారు పతకాలను సాధించగా.. హాకీలో పురుషుల జట్టు పసిడిని ముద్దాడితే.. మహిళల జట్టు తొలిసారి కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. స్క్వాష్‌లోనూ ఈసారి ఎన్నడూ రాణి విధంగా అత్యధిక పతకాలు దక్కాయి. ఇందులో రెండు స్వర్ణాలు ఉన్నాయి. బ్యాడ్మింటన్, టెన్నిస్, ఈక్వెస్ట్రియన్‌లో తొలిసారి బంగారు పతకాలు భారత్‌కు దక్కాయి.

ఇదే ప్రదర్శనను 2024 పారిస్ ఒలింపిక్స్‌లోనూ మన అథ్లెట్లు చూపితే భారత్‌కు మరిన్ని పతకాలు దక్కడం ఖాయం. ఇక అథ్లెట్లను క్రీడలకు సన్నద్ధతకు కల్పించే సౌకర్యాల్లోనూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. 19వ ఆసియా క్రీడల నిర్వహణను చైనా ఛాలెంజ్‌గా తీసుకొంని సమర్థవంతం నిర్వహించింది. ఆసియా క్రీడలు జరిగిన హాంగ్జౌ నగరంలో ఆ 15రోజులు ఎలాంటి అంవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. క్రీడల్లో పాల్గొని తిరిగి వెళ్లే క్రమంలో అధికారులు, అథ్లెట్లు, పర్యాటకులు.. వసతి, భోజన, ప్రయాణ సౌకర్యాలన్నీ 'పర్ఫెక్ట్‌లీ ఓకే' అని పేర్కొనడం విశేషం.

భారత్ సాధించిన పతకాలు

1. అథ్లెటిక్స్ : 29(6స్వ, 14ర, 9కా)
2. షూటింగ్ : 22 (7, 9, 6)
3. ఆర్చరీ : 9 (5, 2, 2)
4. రెజ్లింగ్ : 6 (0, 1, 5)
5. స్క్వాష్ : 5 (2, 1, 2)
6. రోయింగ్ : 5 (0, 2, 3)
7. బాక్సింగ్ : 5 (0, 1, 4)
8. క్రికెట్ : 2(స్వర్ణాలు)
9. కబడ్డీ : 2(స్వర్ణాలు)
10. బ్యాడ్మింటన్ : 3 (1, 1, 1)
11. టెన్నిస్ : 2 (1, 1, 0)
12. ఈక్వెస్ట్రియన్ : 2 (1,0, 1)
13. హాకీ : 2 (1, 0, 1)
14. చెస్ : 2(రజతం)
15. పాడ్లె : 3 (0, 1, 2)
16. స్కేటింగ్ : 2(కాంస్యం)
17. బ్రిడ్జ్ : 1(రజతం)
18. గోల్ఫ్ : 1(రజతం)
19. వుషూ : 1(రజతం)
20. కనోయింగ్ : 1(కాంస్యం)
21. సెపక్‌తక్రా : 1(కాంస్యం),
22. టేబుల్ టెన్నిస్ : 1(కాంస్యం)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68